| | (b) A P I. I. C. .. .. | 110.00 | 110.00 | 110.00 |
| | (c) A. P. Indstrial Development Corporation. | 300.00 | 300.00 | 320.00 |
| | (d) A. P. State Financial Corpn. .. | 20.00 | 20.00 | 20.00 |
| | (e) State Bureau of Public Enterprises (Ind. & Com. Dept.) | 3.00 | 3.00 | 3.00 |
| | (f) State Contribution to other Govt. Companies (I. & C. Dept ) | 123.00 | 23.00 | 3.00 |
| | (g) State Contribution to Sick Mills (Dir. of Handlooms & Text.) | 4.00 | 4.00 | 4.00 |
| | (h) Nagarjuna Fertilisers .. .. | 300.00 | 300.00 | .. |
| | (i) Steel Plant at Visakhapatnam .. | .. | .. | .. |
| | (j) Director of Sugar .. .. | 335.00 | 30.00 | 30.00 |
| | (k) Non-Resident Indian Investment Corpn. | | | |

(Rs in lakhs.)

| Sl. No. | HEAD OF DEVELOPMENT / HEAD OF DEPARTMENT. | Revised Outlay in 1978-79 | Outlay provided in B. E. for 1979-80 | Revised outlay in 1979-70 |
|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. |
| 2 | VILLAGE AND SMALL INDUSTRIES : | 334.75 | 180.55 | 245.05 |
| | (a) Director of Industries & D.I.C.S. .. | 138.95 | 18.00 | 57.50 |
| | (b) Industrial Cooperatives & other S S Is. Khadi & Rebate. | .. | 1.20 | 1.20 |
| | (c) Handicrafts .. .. | .. | 5.85 | 5.85 |
| | (d) A.P.S.S.I.D.C. .. .. | 25.50 | 25.50 | 25.50 |
| | (e) A.P.I.I.C. .. .. | 3.30 | 3.30 | 3.30 |
| | (f) L.I.D.C.A.P. .. .. | 17.00 | 17.00 | 17.00 |
| | (g) Director of Handlooms & Textiles . | 150.00 | 93.67 | 118.67 |
| | (h) Sericulture.. .. . | .. | 15.00 | 15.00 |
| | (i) Coir .. .. .. | .. | 1.03 | 1.03 |
| 3. | *Mining and Metallurgical Industries*. | 324.00 | 317.00 | 317.00 |
| | (a) Director of Mines & Geology .. | 10.00 | 3.00 | 3.00 |
| | (b) A. P. Mining Corporation .. | 14.00 | 14.00 | 14.00 |
| | (c) Contribution to Singareni Collieries. | 300.00 | 300.00 | 300.00 |
| V. | INDUSTRIES & MINERALS | 1,963.75 | 1,397.55 | 1,162.05 |
| 1. | *Minor Ports.* | | | |
| | Director of State Ports .. | 75.00 | 75.00 | 75.00 |
| 2 | Rods and Brdiges .. .. | 1,100.00 | 910.00 | 910.00 |
| | (a). Chief Engineer (R & B.) .. | 92.00 | 827.50 | 827.50 |
| | (i) P. W. D. Roads .. .. | 808.00 | 738.00 | 738.00 |
| | (ii) Sugarcane Roads .. .. | 42.00 | 17.50 | 17.50 |
| | (iii) Toll Tax in respect of indentified Bridges | 32.00 | 32.00 | 32.00 |
| | (iv) Imposition of Tax on Royalty under Mining. | 40.00 | 40.00 | 40.00 |

(Rs. in lakhs).

| Sl. No. | HEAD OF DEVELOPMENT / HEAD OF DEPARTMENT | Revised outlay in 1978-79 | Outlay provided in B. E. for 1979-80 | Revised outlay in 1979-80 |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| | (b) Sugarcane Roads | | | |
| | Director of Municipal Administration. | 18.00 | 5.00 | 5.00 |
| | (c) Chief Engineer (P. R.) .. | 166.00 | 77.50 | 77.50 |
| | (i) P. R. Roads .. .. | 100.00 | 50.00 | 50.00 |
| | (ii) Sugarcane Roads .. | 66.00 | 27.50 | 27.50 |
| 3. | *Road Transport :* | | | |
| | (a) A.P.S.R.T.C. .. .. | 1,636.00 | 1,651.00 | 1,903.00 |
| | (b) Traffic Control in Twin cities. .. | .. | .. | .. |
| 4. | *Tourism :* | | | |
| | (a) Director of Tourism .. .. | 15.43 | 10.00 | 10.00 |
| | (b) Inland Water Transport .. | .. | .. | .. |
| V. | TRANSPORT & COMMUNICATIONS. | 2,826.43 | 2,646.00 | 2,898.00 |
| 1. | *General Education :* | 775.00 | 451.79 | 499.54 |
| | (a) Director of School Education. .. | 539.00 | 304.79 | 305.04 |
| | (b) Director of Adult Education . .. | .. | 30.00 | 30.00 |
| | (c) Director of Higher Education. .. | 203.70 | 100.00 | 137.50 |
| | (d) Director of Youth Services. .. | 32.00 | 17.00 | 27.00 |
| 2. | *Art and Culture :* | 14.00 | 6.74 | 8.74 |
| | (a) Director of State Archives. .. | 2.00 | 1.00 | 1.00 |
| | (b) Director of Public Libraries. .. | 2.00 | 0.94 | 2.94 |
| | (c) Director of Archaeology. .. | 8.00 | 4.80 | 4.80 |
| | (d) Director of Oriental Manuscripts Library and Research Institute. | 2.00 | .. | .. |
| | (e) Bal Bhavan | | | |
| 3. | *Technical Education :* | | | |
| | Director of Technical Education. .. | 49.45 | 10.00 | 24.00 |

(Rs. in lakhs).

| Sl. No. | HEAD OF DEVELOPMENT / HEAD OF DEPARTMENT | Revised Outlay in 1978-79 1978-79 | Outlay provided in B.E. for 1979-80 | Revised outlayin 1979-80 |
|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. |
| 4 | *Medical :* | 510 50 | 91.29 | 186.30 |
| | (a) Director of Medical Education .. | 449.50 | 85.29 | 180.20 |
| | (b) Director of Insurance & Medical Services (ESI). | 8.00 | 4.00 | 4.00 |
| | (c) Director of Indian Medicine & & Homoeopathy. | 47.00 | 2.00 | 2.00 |
| | (d) Controller of Drugs. .. .. | 6.00 | .. | .. |
| 5 | *Public Health :* | 249.00 | 184 91 | 623.81 |
| | (a) Director of Medical Services .. | | | |
| | (i) Normal P. H. Schemes .. | 100.00 | 22.33 | 461.23 |
| | (ii) Minimum Needs Programme .. | 136 00 | 149.58 | 149.58 |
| | (b) A. P. State Board for Prevention and Control of Water Pollution. | 13.00 | 13.00 | 13.00 |
| 6 | *Urban Water Supply and Drainage :* | | | |
| | *Chief Engineer (P. H.)* .. .. | 1,225.00 | 1,225 00 | 1,023.00 |
| | (a) Schemes in Municipalities : | | | |
| | (b) State's share. .. .. | 180 00 | 158.00 | 158.00 |
| | (i) L I. C. Funds. .. .. | 165.00 | 187.00 | 187.00 |
| | (b) Manjira and Hyderabad Water Works. | 750.00 | 750.00 | 548.00 |
| | (c) Warangal Water Supply Scheme .. | 50.00 | 50.00 | 50.00 |
| | (d) Singoor Water Supply Scheme Manjeera Phase III .., | 80.00 | 80.00 | 80.00 |
| 7. | *Rural Water Supply & Sanitation :* | 725.00 | 1,071.94 | 1,071.9 |
| | Chief Engineer (PR) .. .. | | | |
| | (i) State's Share .. .. | 670.00 | 1,016.94 | 1,016.94 |
| | (ii) L. I. C. Funds. .. .. | 55.00 | 55.00 | 55.00 |

(Rs. in lakhs)

| Sl No | Head of Development / Head of Department | Revised outlay in 1978-79 | Outlay Provided in B. E. for 1979-80 | Revised outlay in 1979-80 |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 8. | *Housing :* | 917.00 | 1,386.00 | 1,386.00 |
| | (a) A. P. Housing Board .. | 166.32 | 240.32 | 240.32 |
| | (b) A P. Police Housing Corpl. .. | 75.00 | .. | .. |
| | (c) Director of Town Planning .. | 2.00 | 2.00 | 2.00 |
| | (d) A P. S. Cs. and S. Ts. Coop. Housing Socieities Federation. | 10.00 | 10.00 | 10.00 |
| | (e) Commissioner of Labour .. | 10.00 | 10.00 | 10.00 |
| | (f) Chief Engineer (R&B) .. | 45.44 | 15.44 | 15.44 |
| | (g) Chief Engineer (P.H.) .. | 1.13 | 1.13 | 1.13 |
| | (h) Registrar of Co-operative Societies. | 2.11 | 2.11 | 2.11 |
| | (i) Town Planning Trust, Visakhapatnam. | 5.00 | 5.00 | 5.00 |
| | (j) A. P. Housing Corporation .. .. | .. | .. | .. |
| | (k) Vijayawada Urban Development Authority. .. .. .. | .. | .. | .. |
| | (l) Visakhapatnam Urban Development Authority. .. .. .. | .. | .. | .. |
| | (m) Hyderabad Urban Development Authority. .. .. .. | .. | .. | .. |
| | (n) Director of Harijan Welfare (L A) .. | 600.00 | | |
| | (o) Director of Weaker Sections .. | | 1,100.00 | 1,100.00 |
| 9 | *Urban Development.* | 446.00 | 446.00 | 446.00 |
| | (a) Director of Town Planning .. | 47.50 | 47.00 | I 12.50 |
| | (b) Director of Municipal Administration : | | | |
| | (i) Remmunerative Schemes.. .. | 8.20 | 8.20 | 8.20 |
| | (ii) Environmental Improvement of Slums .. .. | 202.00 | 202.00 | 202.00 |
| | (c) Special Officer, M. C. H. | | | |
| | (i) Twin Cites Improvement Schemes | 150.00 | 150.00 | 122.50 |

(Rs. in lakhs)

| Sl. No. | Head of Development / Head of Department | Revised Outlay in 1978-79 | Outlay Provided in in B.E. for 1979-80 | Revised Outlay in in 1979-80 |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | (ii) Urban C.D Project .. .. | 1.30 | 1.30 | 1.30 |
| | (iii) Environmental Improvement of Slums .. .. .. | 37.00 | 37.00 | 37.00 |
| | (iv) Assistance to U. D. As : Hyderabad .. .. .. | .. | .. | 27.50 |
| | Vijayawada .. .. | .. | .. | 15.00 |
| | Visakhapatnam .. .. | .. | .. | 20.00 |
| 10. | *Information and Publicity :* .. | 62 00 | 45.15 | 45.15 |
| | (1) Director of Information and Public Relations | | | |
| | (i) Publicity .. .. .. | 14.25 | | |
| | (ii) Broadcasting .. .. | 2.75 | 20.15 | 20.15 |
| | (2) Film Development Corporation. .. | 45 00 | 25.00 | 25.00 |
| 11. | *Labour and Labour Welfare :* | 63.30 | 5.00 | 5.00 |
| | (a) Commissioner of Labour .. .. | 1.00 | .. | .. |
| | (b) Chief Inspector of Factories and Boilers .. .. .. | 0.82 | .. | .. |
| | (c) Director of Employment and Training .. | 61.52 | 5.00 | 5.00 |
| | (i) Employment Schemes .. | 3.90 | .. | .. |
| | (ii) Craftsman Training Schemes. .. | 57.62 | 5.00 | 5.00 |
| 12. | *Welfare of Backward Classes:* | 1342.00 | 769.85 | 787.25 |
| | (a) Director of Harijan Welfare .. | 690.00 | 370.00 | 387.34 |
| | (b) Director of Backward Classes .. | 355.00 | 234.23 | 234.23 |
| | (c) Director of Tribal Wefare .. | 297.00 | 165.62 | 165.62 |
| 13. | *Social Welfare:* | 336.81 | 285.89 | 285.89 |
| | (a) Director of Harijan Welfare .. | 1.50 | 1.50 | 1.50 |
| | (b) Director of Woman and Child Welfare. .. .. .. | 130.15 | 84.39 | 84.39 |

(Rs. in lakhs)

| Sl. No | Head of Development / Head of Department | Revised Cutlay in 1978-79 | Outlay Provide n B,E-for 1979-80 | Revise Outlay in 1979-80 |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | (c) Inspector General of Prisons .. | 5.16 | .. | .. |
| | (d) Special Employment Schemes including Setwin .. .. .. | 200.00 | 200.00 | 200.00 |
| 14 | *Nutrition :* .. | 150.00 | 150 00 | 150.00 |
| | (a) Director of Municipal Administration | 34.00 | 34.00 | 34.00 |
| | (b) Director of Tribal Welfare .. .. | 82.00 | 82.00 | 82.00 |
| | (c) Director of School Education .. | 34.00 | 34.00 | 34.00 |
| | (d) L. E. N. & T. E. Department .. | .. | .. | .. |
| 15 | *Other Social and Community Services :* | | | |
| | Zoological Parks, C .C F .. | 7.00 | 4.77 | 4.77 |
| VI | *Social and Community Services :* | 6,872.10 | 6,134.33 | 6,547.40 |
| | *Secretariat Economic Services :* | | | |
| | (a) Finance and Planning (Plg Wing) Department .. .. .. | 14.56 | 6.23 | 6.23 |
| | Block level planing for -Employment. | | | |
| | *Regulation of Weights and Measures :* | | | |
| | Controller of Weights and Measures .. | 15.00 | 2.00 | 2.00 |
| | *Statistices :* | | | |
| | Director, Bureau of Economics and Statistics .. .. .. | 16.50 | 6.28 | 6.28 |
| | *Ecoomic Services* | 46.06 | 14.51 | 14.51 |
| VIII | *General Services :* | | | |
| | Public Works—Buildings C E (R & B (R & B) .. .. | 162.00 | 152.00 | 152.00 |
| VIII | General Services Total: | 162.00 | 152.00 | 152.00 |
| | Grand Total: | 47,527.34 | 45,002.48 | 45,083.38 |

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—సేలియంట్ ఫీచర్స్ యిచ్చారు. అసలు ఆరవ ప్రణాళిక ఎందుకు హౌస్ ముందు ప్లేస్ చేయలేదు ? అది ఎప్పుడు ప్లేస్ చేస్తారు ? ప్రణాళికలో చూసినట్లయితే – 5 వ ప్రణాళికలో 5 వ సంవత్సరం రూ. 479 కోట్లు ఖర్చుపెట్టాము. గతసంవత్సరం రు. 450 కోట్లకుపడి పోయింది. 5 వ ప్రణాళిక కంటె ఆరవ ప్రణాళిక ఎందుకు పడిపోతున్నది ? ఇంతకు మించి చేయడానికి అవకాశం లేదా ? చేయలేదా ? 8-40 a.m.

శ్రీ జి. రాజారామ్ :—తమకు తెలుసు. గౌరవసభ్యులకు తెలుసు. ఆరవ ప్రణాళిక తుది స్వరూపం రాలేదు. ఇంకా చర్చనీయాంశంగా వున్నది. చర్చలు జరుగుతున్నాయి, కాబట్టి ఇంత అని చెప్పడం కష్ట సాధ్యం.

శ్రీ ఎమ్. ఓంకార్ :—మంత్రిగారు దయతో టేబుల్ పైన పెట్టారు గాని ఈ కొద్ది క్షణాలలో యింత పెద్ద పుస్తకం చదువుకొని సప్లిమెంటరీ వేయడానికి అవకాశం లేదు. టైమ్ యిస్తారా ?

శ్రీ జి. రాజారామ్ :—అందులో అన్ని వివరాలు యిచ్చారు. మళ్లీ సప్లిమెంటరి ఉత్పన్నం కాకుండా సరఫరా చేశాను.

మిస్టర్ స్పీకర్ :—ప్లాను చూడండి, కావలసిఉంటే ప్రశ్న వేయండి అడ్మిట్ చేస్తాను.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—సేలియంట్ ఫీచర్స్ మాత్రం యిచ్చారు. మొత్తం ప్రణాళిక కాదు.

మిస్టర్ స్పీకర్ :—పుస్తకం కూడ యిచ్చారు.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—సారీ. చూడలేదు. ఇంకొక ప్రశ్న. 78-79 సంవత్సరమునకు రూ. 479 కోట్ల ప్రణాళిక వున్నది. మరసటి సంవత్సరం 79-80 లో రు. 450 కోట్లకు దిగింది. కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ యింకేదో అని రూ. 29 కోట్లు వున్నది. అది కూడ కలిపినట్లయితే దాదాపు అంతవరకు వెడుతుంది అంటారు. ఆ రకంగా చూసినా 5 వ ప్రణాళిక రూ. 1500 కోట్లు అన్నారు. 6 పాయింట్ ఫార్ములా క్రింద చూసినట్లయితే యింకో వంద కోట్లు. దాదాపు 1600 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. 5 వ ప్రణాళికలో ఎంత పెట్టామో దానికన్న యిప్పుడు తక్కువ ఖర్చు పెడుతున్నాము. మూడు వేల కోట్ల రూపాయల ప్రణాళిక ఉంటుందని చెప్పారు. రూ. 2500 కోట్లు అయింది అన్నారు. తరువాత రూ. 2,100 కోట్లు అయింది అన్నారు. 5 వ ప్రణాళికలో 475 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే సంవత్సరానికి యిప్పుడు రూ. 400 కోట్లు ఖర్చు పెట్టే పరిస్థితి కనిపిస్తున్నది. ఇలా తగ్గుతూ పోతే ఎలా పూర్తి చేస్తారు ?

మిస్టర్ స్పీకర్ :—ప్లానింగ్ డిమాండ్ కాలేదు. ఈ పుస్తకం చదవండి. ప్లానింగ్ చర్చ సందర్భంలో ఈ విషయాలన్నీ ప్రస్ఫుటంగా మాట్లాడండి. తరువాత ఏదైనా ఉంటే ప్రశ్న వేయండి ఎడ్మిట్ చేస్తాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—క్వశ్చన్ రూపంలో కాదు. దీ మీద డిటెయిల్డ్ డిస్కషన్ కావాలి. ఒక మాట చెప్పండి. రూ. 4,850 కోట్లు అన్నారు. అది రాలేదు. మనం అడిగింది ఎక్కువ, యిచ్చినది తక్కువ. మూడు వేల కోట్లు ముందు అన్నది రూ. 2,500 కోట్లు, తరువాత 2,100 కోట్లు అయింది. ఏదైతే మాకు యిండికేట్ చేశారో రూ. 450 కోట్లు అది పెరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వానికి అనిపిస్తున్నదా ? 5 ప్రణాళికలో ఉన్న దానికి అయినా చేరుకుంటామని అనిపిస్తున్నదా ? అటువంటి సూచన ఉంటే యిండికేట్ చేస్తారా ?

శ్రీ జి. రాజారాం :— రెండు విషయాలు మనవి చేస్తాను. 5 వ పంచ వర్ష ప్రణాళికలో రాష్ట్రానికి కేంద్రం ఒప్పుకున్నది, ప్రణాళికా సంఘం ఒప్పు కొన్నది రూ. 1800 కోట్లు మాత్రమే. ఆరవ ప్రణాళికలో మూడు వేల కోట్లకు రాష్ట్ర ప్రణాళిక పెంచాలి అనుకున్నాము. ఎందుకంటే-ప్రతి ప్లాన్ క్రిందటి ప్లాన్ కంటే డబుల్ వస్తున్నది. మొదటి ప్రణాళిక, రెండవ ప్రణాళిక, మూడవ ప్రణాళిక చూసినట్లయితే మొదటి ప్రణాళిక కంటే రెండవ ప్రణాళిక, రెండవ ప్రణాళికకంటే మూడవ ప్రణాళిక రెట్టింపు వస్తున్నది. ఇలా పెరుగుతూ వచ్చినది. ఆ ప్రాతిపదిక పైన మూడువేల చిల్లర కోట్ల రూపాయల ప్రణాళిక తయారు చేసి కేంద్రానికి సమర్పించాము. అనేక యిబ్బందులు, తమకు తెలుసు. కేంద్రంలో క్రొత్తప్రభుత్వం రావడం, వారు ప్రణాళికే లేదు. రోలింగ్ ప్లాన్ లేదు. సంవత్సరం సంవత్సరానికి అని చేశారు. ఇప్పుడు డిస్కషన్స్‌లో వారు రూ.3,000 కోట్లు కాదుఅన్నారు.మేము రూ. 2 500 కోట్లు అయినా ఒప్పుకోవా అని చేశాము. వారు కాదన్నారు. చివరకు రూ. 2,100 కోట్లకు మాత్రం అంగీకారం తెలిపారు. దానిపైన ప్రొసీడ్ అవుతున్నాము. వెల్లడి జరగకుండా ఆరవప్లాన్ పునరాలోచనలో వున్నది, మళ్లీ వాదిస్తాము. ఉదాహరణకు 80-81 వార్షిక ప్రణాళికను మేము రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 543 కోట్లకు ప్రతిపా దించాము. కాని ఫైనల్ డిస్కషన్స్‌లో రూ. 473 కోట్లకు వారు ఒప్పుకున్నారు. కాని ప్రణాళికా సంఘం లేకపోవడంవల్ల, ప్రణాళికా సంఘంతో చర్చలు కాక పోవడంవల్ల నేను బడ్జెట్ ప్రతిపాదనలో మనవిచేశాను, గత సంవత్సరం దానిపైన ప్రొసీడ్ అవుతున్నాము. ప్లానింగ్ కమిషన్‌తో డిస్కషన్స్ అయిన తరువాత అవసరం అయితే, పెరిగినట్లయితే సప్లిమెంటరిలో ఆ ప్లాన్ పునరుద్ధరిస్తామని చెప్పాను. ఆ దశలో ఈ రోజు వున్నది.

## Deletion of Thagarapuvalasa and Chittivalasa from the Limits of Bhimunipatnam Municipality

267—

*3509 Q.—Sri K. Govinda Rao:—Will the Minister for Municipal Administration and Information and Public Relations be pleased to state:

(a) whether repeated representations from the public of Thagarapuvalasa and Chittivalasa, Bhimunipatnam taluk, Visakhapatnam district have been received by the Government stating that Chittivalasa and Thagarapuvalasa villages are to be excluded from the limits of Bhimunipatnam Municipality, Visakhapatnam district; and

(b) if so, the action taken by the Government on the representations?

మునిసిపలు పరిపాలన, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీమతి బి. పుల్లారెడ్డి) :—(ఎ) అవునండీ.

(బి) ఆ అభ్యర్థనలను ప్రభుత్వం పరిశీలించింది. లోగడ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఎందుకు పునఃపరిశీలించాలో కారణం కనిపించడం లేదు.

శ్రీ కె. గోవిందరావు :—కారణం ఎందుకు కనిపించడం లేదో తెలువిస్తారా? పంచాయితీలు వాటంతట అవి బ్రతుకుతున్నాయి. ఆదాయం వచ్చే పంచాయతీని తీసుకువెళ్ళి భీమునిపట్టణం మునిసిపాలిటీకి కలిపారు. ఏ కారణం చేత దానిని పునః పరిశీలన చేయడానికి లేదో తెలవిస్తారా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—హైదరాబాద్‌లో చూస్తున్నాము. బెటర్ ఎమినిటీస్ కావాలంటే మునిసిపాలిటిలో కలపాలని కోరుతున్నారు. వేరే మునిసిపాలిటిలు చూస్తున్నాము. 1971 లో కలిపినారని కంప్లైయింట్ చేస్తున్నారు. సరైన ఎమినిటీస్ మునిసిపాలిటీలో దొరకకపోతే పంచాయితీలో ఎట్లా దొరుకుతాయి ? ఎమర్జన్సిలో కలిపారు. 1971 లో ఎమర్జన్సి ఎక్కడ వున్నది కేవలం రిపార్సెన్ కోసం కాదు. ఎమినిటీస్ కావాలనే ఉద్దేశంతో మునిసిపాలిటిలో పెట్టినారు.

శ్రీ కె. గోవిందరావు :—మంచి ఎమినిటీస్ కావాలనే ఉద్దేశ్యంతో పెట్టినాము అన్నారు. వారు యిచ్చే రిప్రజంటేషన్ మాట ఏమిటి? వారి బాధ వింటున్నారా? ఇప్పటికైనా ఆ రెండు గ్రామాల పంచాయితీ బోర్డు సభ్యుల యొక్క, ఆ గ్రామస్థుల యొక్క అభిప్రాయాన్ని మన్నిస్తారా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—తప్పకుండా వారి అభిప్రాయాన్ని సేకరిస్తాము. వారిని కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—చిట్టివలస గ్రామం భీముని పట్టణం మునిసిపాలిటీలో చేర్చిన తరువాత రెండు లక్షలు, మూడు లక్షల రూపాయలు టాక్స్ కడుతున్నారు. ఎట్లా అయినా డిలింక్ చేయాలని ప్రభుత్వానికి రిప్రజెంట్ చేశారు. జనార్ధనరెడ్డిగారికి రిప్రజంట్ చేశారు. కాన్స్టిరెన్సితో యిటువంటి పెటిషన్స్ పెడుతున్నారు. Bhimili on the East and Surat on the West are first Municipalities in India. కలకత్తా, ఢిల్లీలో మునిసిపాలిటి లేనప్పుడే యిది మునిసిపాలిటి అయింది. Historically, we are proud about Bhimili Municipality. అది నిలబెట్టమని, కోరుతున్నాను. అది ఎక్స్టెండ్ చేసి యిందులో కలిపారు. డిలింక్ చేయకుండా దాని హిస్టారికల్ యింపార్టెన్స్ పోకుండా కాపాడుతారా ?

Smt. B. Sarojini Pulla Reddy :—I am greateful to the suggestion.

అధ్యక్షా, వారి సూచనకు ధన్యవాదాలు, నేను చెప్పినట్లుగా, భీముని పట్నానికి చాలా ప్రాముఖ్యత ఉన్నది. కాబట్టి, తప్పకుండా వారితో సంప్రదిస్తాము. వారిని కన్విన్స్ చేస్తామని చెప్పాను.

8-50 a.m. శ్రీ కె. గోవిందరావు :—మునిసిపాలిటీలోనే తప్ప పంచాయితీలో పన్ను వెయ్యగూడదని ఎక్కడయినా వుందా ? అళ్వార్ దాస్ గారికి తెలియదేమో— పంచాయితీలోకూడా ఫ్యాక్టరీస్ పై పన్ను వేస్తారు. ఆదాయం వస్తుంది. దానితో అక్కడ అవసరమైన కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశం ఉంది. ఎందుకు వారిని అనవసరంగా ఇబ్బంది పెడతారు ?

శ్రీ యస్. ఆళ్వార్ దాస్ (విశాఖపట్నం-1) :—పంచాయితీలో వేసే పన్నుకు, మునిసిపాలిటీలో వేసే పన్నుకు భేదం వున్నదని గోవిందరావు గారికి తెలియకపోతే విచారిస్తున్నాను. నూటికి అక్కడ 80 మంది పూర్ పీపుల్ వుంటారు. ఆ టాక్సు కట్టలేరు. 20 పర్సెంట్ గా వున్న రిచ్ పీపుల్ మాత్రం వే చెయ్యగలరు.

శ్రీ కె. సత్యనారాయణ (రేపల్లె) :—ఆ గ్రామ పంచాయితీలు తీర్మానం చేశాయి. అళ్వార్ దాస్ గారి అవగాహన చాలా విచిత్రంగా ఉంది. ఆ స్లాబ్ రేట్ విషయంలో, ఆ జూట్ మిల్లుపై తక్కిన వారిని మినహాయించి వేసుకొనడానికి పంచాయితీలకు అధికారాలున్నాయి. పంచాయితీ యాక్టు ప్రకారంగా ప్రొవిజన్స్ ఉన్నవి. అందువలన, ఆ ప్రజల కోరికను ప్రభుత్వం తిరిగి పునరాలోచన చేస్తుందా ?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి :—వారితో సంప్రదిస్తామని నేను చెప్పాను.

## Drainage Scheme in Warangal City

268—

*4872-(O) Q.—Smt. M. Swarajyam, (Thungathurthy) Sarvasri M. Omkar, M. Yerraiah Reddy (Bhadrachalam) :—Will the Minister for Municipal Administration and Public Relations be pleased to state:

(a) whether it is a fact that in Waraugal city, the drainage scheme has not baen implemented so far due to lack of funds;

(b) whether it is also a fact that the district authorities of Warangal requested the Government to arrange aid of four crores of rupees from the World Bank for the purpose; and

(c) if so, the action taken thereon?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—(ఎ) వరంగల్లు నగరానికి మురుగునీటి పారుదల పథకం మంజూరు చేయలేదు.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. ఓంకార్ :— ఎ నుంచి సి వరకు లేదని మంత్రిగారు సమాధానం చెప్పారు. ఇదిగో పేపర్ కటింగ్. వరంగల్లు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజి కార్యక్రమానికి నాలుగు కోట్ల రూపాయలు అవసరముంటుందని, ప్రపంచబ్యాంకు నుంచి యీ మొత్తం యిప్పించడానికి చొరవతీసుకుని కృషిచేయవలసిందిగా వరంగల్లు మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. పెద్దకాపు జిల్లా కలెక్టరు శ్రీ ఎ. ఎన్. తివారికి విజ్ఞప్తి చేశారు. ఇది చాలా స్పష్టంగా ఉంది. "జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రపంచబ్యాంకు నుంచి నాలుగు కోట్ల రూపాయలు అండర్ గ్రౌండ్ పథకానికి వచ్చేట్లుగా కృషి చేయవలసినదని విజ్ఞప్తులు పంపించారా?" అని నేను అడిగాను.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి :— గౌరవసభ్యులకు ఒక విషయం మనవి చేస్తాను. వరల్డ్ బ్యాంకు యిచ్చేటప్పుడు హండ్రెడ్ పర్సెంట్ ఇవ్వరు. 30,40 పర్సెంట్ మాత్రం యిస్తుంది, తక్కిన 70 పర్సెంట్ మన గవర్నమెంటే పెట్టుకోవాలి. ఇంకో ముఖ్యమైన విషయం— మొట్టమొదట అక్కడ వాటర్ సప్లయి కావాలి అంటున్నారు. నీళ్ళు లేనిదే డ్రెయినేజి పని చేయడానికి వీలుకాదు. కాబట్టి, త్రాగడానికి ముందు నీళ్ళు కావాలి, మునిసిపాలిటీకి ఇంత ఖర్చు పెట్టుకునే శక్తి వుంటే, వారు ఒప్పుకుంటే, వెంటనే రేట్స్ రివైజ్ చేసి, తప్పకుండా ఆలోచన చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :— నిధులు లేవని పని ఆగిపోతే అది వేరే విషయం. కాని, మంచినీళ్లు అని, డ్రెయినేజి అని రెంటికీ మధ్య వైరుధ్యం కల్పించి ఆపడం సరికాదు. ఇప్పటికయినా వరల్డు బ్యాంక్ నుంచిగాని, లేక మరొక సోర్స్ నుంచి గాని, మునిసిపాలిటి వనరులు గానివ్వండి, స్టేట్ గవర్నమెంటు వనరులు గానివ్వండి, వీటి నుంచి తీసుకుని యీ సంవత్సరమైనా యీ అండర్ గ్రౌండ్ పథకం టేకప్ చేస్తారా ?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి :—వాటరు స్కీమ్స్ ప్లాన్ స్కీమ్స్‌లోకి వస్తాయి, ఇది నాన్-ప్లాన్ స్కీము క్రిందకు వస్తుంది. నేను ఇప్పుడే చెప్పాను- వరంగల్లు మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితి మెరుగ్గా వుంటే తప్పకుండా ఆలోచన చేస్తాం. మంచినీటికి ముందు ప్రాముఖ్యత ఇచ్చి చేయవలసి వుంది. ప్లాన్ ప్రయారిటీ ప్రకారం మంచినీటి స్కీమ్స్ టేకప్ చెయ్యవలసివుంది, అందువలననే మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితి మెరుగ్గావుంటే ఆలోచన చేస్తామని నేను మనవిచేశాను.

## Telugu as Official Language at the State levels

269—

*4587 Q—Sri B. Ramasubba Reddy (Kanigiri) :—Will the Minister for Education be pleased to state:

(a) the stage at which the matter of making Telugu as Official Language in the State Administration stands at present; and

(b) the time by which the Telugu is likely to be made the Official language at the State level?

విద్యా శాఖా మంత్రి (శ్రీ బి. వెంకటరాంరెడ్డి) :— (ఎ) ప్రస్తుతం శాఖాధిపతుల స్థాయివరకుగల అన్ని శాఖా కార్యాలయాలలో శాసనేతరమైన అంశాలకు, గ్రామ పంచాయితీలు, పంచాయితీ సమితుల కార్యాలయాలలో శాసనపరమైన అంశాలకు కూడా తెలుగు విస్తరింపజేయబడింది. సచివాలయ స్థాయిలో సాధారణ పరిపాలన శాఖలోని అధికార భాషా వ్యవహారాలు చూసే మూడు విభాగాలలో శాఖాధిపతులు, అంతకు క్రింది స్థాయి కార్యాలయాలతో శాసనేతర అంశాలతో జరిపే ఉత్తరప్రత్యుత్తరాలకు, సామాన్య ప్రజానీకం నుంచి అందే లేఖలకు వ్రాసే జవాబులకు కూడా తెలుగు విస్తరింపజేయబడింది.

(బి) రాష్ట్రస్థాయిలో వీలయినంత త్వరగా తెలుగును అధికారభాషగా ప్రవేశపెట్టడానికి అన్నివిధాలా కృషి జరుగుతున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మంత్రిగారు చెప్పే సమాధానానికి నవ్వాలో ఏడువాలో తెలియడం లేదు. తాలూకా స్థాయికి విస్తరింపజేశాము, వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము, తెలుగు భాషలో పరిపాలన సాగించమని చెప్పాము అని మంత్రిగారు చెప్పారు. అసలు ఎక్కడయినా ఆ విధంగా జరుగుతున్నదని మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? రాష్ట్రంలో ఏ తాలూకా కార్యాలయంలో నయినా ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో జరుగుతున్నాయా ? అనే విషయం ప్రభుత్వం పరిశీలించిందా ? ఆ విధంగా జరపకుండా వుంటే, దానిని సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి ?

శ్రీ బి. వెంకటరాంరెడ్డి :— ఆయన దృష్టికి రానిది ఏదయినా వుంటే ఆయన నాకు చెప్పవచ్చు. ఒకవేళ ఎక్కడయినా ఇంగ్లీషులోనే జరుగుతూ వుంటే ఒక కాగితం ఆయన నాకు చూపించి, ఇదిగో యిది తెలుగులోకి తర్జుమా కాలేదు యీ విషయంలో పొరబాటు జరిగింది అని చెబితే బాగుంటుంది. కాని ఆయన వద్ద అథారిటేటివ్‌గా ఇన్‌ఫర్మేషన్ లేకుండా ఆరోపణ చెయ్యడం మాత్రం న్యాయం కాదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఒక్క కాగితమైతే చూపిద్దును, ఒక్క తెలుగు కాగితం కూడా లేదాయె.

శ్రీ బి. వెంకటరాంరెడ్డి :— అన్ని తెలుగు కాగితాలే ఉన్నాయంటున్నాను నేను. అన్ని తెలుగులోనే తర్జుమా చెయ్యమని ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాము వత్తిడి చేస్తున్నాము. అయితే, ఇంగ్లీషు పరభాష ఐనప్పటికి, అది మనలో జీర్ణించుకొనిపోయింది. తెలుగులో మాట్లాడాలనుకునే వెంకయ్యనాయుడుగారు కూడా అప్పుడప్పుడూ ఇంగ్లీషులో మాట్లాడేపరిస్థితి వస్తూ ఉంటుంది. అది సహజం. వీలయినంత త్వరగా బాగా మార్పురావాలని ప్రయత్నిస్తున్నాం.

వ్రాసే ఉత్తరాలు తెలుగులో ప్రాయమని చెబుతున్నాం. అయితే తెలుగులో చెప్పకపోతే, వ్రాయకపోతే గోతు పిసికేస్తాము అనే పద్ధతిలో కాకుండా - మార్పు సంతోషంగా రావాలి. ఆ విధంగా ప్రయత్నిస్తున్నాం. ఇందులో, చిత్తశుద్ధిలో మాత్రం లోపమేమీలేదని మనవిజేస్తున్నాను

శ్రీమతి ఎం. స్వరాజ్యం :- కనీసం అసెంబ్లీ ప్రొసీడింగ్సు అయినా తెలుగులో నడిచేట్లు చూస్తారా? రెండవది- ఎం.ఎల్.ఏలకు ఇక్కడ నుంచి వచ్చే నోటీసులు, మినిష్టర్సు నుండి వచ్చే జవాబులు తెలుగులోనే ఉండాలనే నిర్ణయం తీసుకుని, ఆ విధంగా పాటిస్తారా? మూడవది-మంత్రులకు మేము తెలుగులో వ్రాసే ఉత్తరాలకు జవాబులు ఇంగ్లీషులో వస్తున్నాయి. మాకు వారు ఏమి సమాధానం ఇచ్చింది తెలియక చెత్తబుట్టలో పడేస్తున్నాం ఆచరణలో కూడ ఏమీ జరగడంలేదు కాబట్టి అదే న్యాయమవుతున్నదనుకోండి. మినిష్టర్స్ మాకు పంపే జవాబులు తెలుగులో పంపించేట్లు చూస్తారా ?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—ఇటీవల వారి నుండి ఒకటి ఇంగ్లీషులో వచ్చినప్పటికి తెలుగులో తర్జుమా చేసి చెప్పాను. అయితే ఇంగ్లీషులో వారికి సమాధానాలు పంపించడం న్యాయంకాదు. అది తప్పకుండా సవరణ చేసుకుంటాము. వీలయినంత ఎక్కువగా తెలుగు జొప్పిస్తున్నాం అనేమాటలో అబద్ధం లేదు. మీకు తెలుసు ప్రతిదానికి తెలుగులో సమాధానం వ్రాసి తీసుకురావడం జరుగుతున్నది. తెలుగులో సమాధానం చెప్పడం జరుగుతున్నది ఐతే, దీనిని ఫెనటికల్‌గా ఆలోచించి చేయడం మంచిది కాదు. భాష - వెహికిల్ ఆఫ్ కమ్యూనికేషన్. ఇది మనందరం కలిసి చేసే ప్రయత్నం తెలుగు తెలిసినచోట విధిగా తెలుగులోనే మాట్లాడాలనేది మేము పాటిస్తున్నాం ఇది అందరం కలిసికట్టుగా చేయవలసిన ప్రయత్నం. ఇది కేవలం అధికారుల ఆదేశాలవలన జరిగే ప్రయత్నం కాదు. అందరిలో అభిమానం రావాలి. అందరిలో ఆ ఉద్దేశం రావాలి. అప్పుడే తప్పకుండా జరుగుతుంది. స్వరాజ్యంగారు చెప్పిన సూచన ప్రకారం తెలుగులో వచ్చిన ఉత్తరాలకు, ఇంగ్లీషులో సమాధానాలు పంపించేపద్ధతి మార్చుకోమని ఆదేశాలిస్తామని మనవిజేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—నేను పంపిన కాగితం సంగతి ? 9-00 a.m.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—చూపించారు కదా. చర్య తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటప్ప (నూజివీడు) :—మొట్టమొదట మనకు కావలసింది టైప్‌రైటర్లు. ప్రస్తుతం ఉన్నపద్ధతి ఆ టైపు ఎవరికి అర్థంకావడం లేదు టైప్‌రైటర్లు మోడర్నైజ్ చేసి సౌలభ్యంగా ఉండేట్లు చేస్తే తప్ప పూర్తిగా మార్పు చేయడం సాధ్యం కాదు. రెండవది-ఇక్కడ ఉండే ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లలో సగం మందికి తెలుగు రాదు ఇది కూడా అడ్డంగా ఉంది. దీనిని సవరించడానికి చేసే మార్పులు ఏమిటి ? ఈ మార్పులు లేకుండా ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా ప్రయోజనం లేదు.

శ్రీ బి. వెంకటరామ రెడ్డి :—గౌరవ సభ్యుల సూచన మంచిదే. ఈ ప్రభుత్వం తెలుగు విషయంలో ఎంత శ్రద్ధ తీసుకుంటున్నదో చెప్పడానికి ఒక్క దృష్టాంతం చాలును. మా గంగారెడ్డి గారు ఎంత కష్టపడి తెలుగులో సమాధానాలు చెబుతున్నారో చూడండి వెంకట స్వామి గారు చిన్నప్పటినుంచి ఉరుదూలో చదువుకున్న వారైనప్పటికి ఎంతో కష్టపడి తెలుగులో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు టైప్‌రైటర్ల విషయంలో ఇంకా కృషిచేయవలసిన అవసరం ఉంది. తెలుగు టైపురైటర్లు విస్తృతంగా వచ్చేట్టు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది.

## Use of Urdu in Administration

270—

*4723 Q.—Sarvasri Ch. Rajeshwara Rao (Sircilla) and Poola Subbaiah :—Will the Minister for Education be pleased to state :

(a) whether any notifications were issued by the Government under Section 7 of Official Language Act for the use of Urdu in administration ; if so, the details by the same ;

(b) whether the Government have notified the areas having more than 15 percent Urdu speaking population in line with G. O. for the use of Urdu in administration ; and

(c) if not, the reasons therefor ?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—(ఎ) అవునండీ. మూడు ప్రకటనలు జారీ అయినాయి. అవి:

(1) 25-5-67 తేదీగల సాధారణ పరిపాలన (ఓ. యల్.) మరియు (ఎస్. ఆర్.) శాఖ జీ. ఓ యం. యస్. నెం. 454.

(2) 3-7-1973 తేదీగల సాధారణ పరిపాలన (ఎస్. ఆర్) శాఖ, జీ. ఓ. ఎం. ఎస్. నెం. 344.

(3) 4-7-77 తేదీగల సాధారణ పరిపాలన (ఓ ఎల్.) శాఖ జీ. ఓ ఎం. ఎస్. నెం. 472.

బి) అవునండీ.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. సుబ్బయ్య:— ఎక్కడైతే 15 శాతం ముస్లింలున్నారో అక్కడ తప్పనిసరిగా ఉరుదూ స్కూల్సు ఏర్పాటు చేయాలని నిబంధన ఉంది. దానిని ప్రభుత్వం పాటిస్తున్నదా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— పాటిస్తున్నది. ఎక్కడ అవసరమైతే అక్కడ సెక్షన్లు ఏర్పాటు చేయాలని అవసరమైన చోట్ల సెక్షన్లు ఏర్పాటు చేయు అని ఆదేశాలు ఈ మూడు జి.వో. లలో ఇచ్చారు. నోటీసులు, అఫిషియల్ నోటిఫికేషన్లు ఇటువంటివి ఉరుదూలో ట్రాన్స్‌లేట్ చేసి నోటీసు బోర్డులో పెట్టాలని ఇందులో చెప్పడం జరిగింది.

శ్రీ పి. సుబ్బయ్య:—మూర్కాపురం నుంచి ఒక విజ్ఞప్తి పంపారు. ఇప్పటి వరకు ఆవిజ్ఞప్తిపరిశీలింపబడ లేదు. రాష్ట్రం మొత్తం మీద ఇటువంటి ఫిర్యాదులు ఎన్ని వచ్చాయి ? వాటిపై ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీబి వెంకట్రామరెడ్డి:— వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్య తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడమైనది. ఈ పర్టికుల్యర్ కేసులో తప్పకుండా చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాము.

Sri Md.Ibrahim Ali Khan (Kurnool):—In one of the G.O.'s issued by the Secretariat (G.O.Ms.No.472, dated 4.2.79) it was mentioned in cluase(5) that Urdu shall be the language wherever practicable in replies. In elause (9) it was mentioned that Urdu shall also be used as the language in all the Courts subordinate to the High Court of Andra Pradesh for the purposes of Civil Procedure Code and Criminal Procedure Code in the following districts; Ananthapur, Kurnool, Cuddapah. Adilabad, Hyderabad, Khammam, Karimnagar, Mahboobnargar, Med k, Nizamabad and Warangal. But Official Language Commission says that replies should be sent in Telugu. Simultaneously, the Official Language Commission has given directions that all the proceedings in Kurnool, Nizamabad and Krishna districts shall be continued only in Telugu. So, there is contradiction in the notification issued by the Government and the directions issued by the Official Language Commission. I want to know from the Hon'ble Minister, which order is going to prevail.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—జి.వో. ప్రకారం, వారు చెప్పినట్లుగా, in regard to using of Urdu language in courts subordinate to the High Court of A.P. for the purposes of C.P.C. and Cr.P.C. ...... విషయమై ఆదేశాలు పంపడం జరిగింది. కోర్టు ఒక వేళ ఆదేశాలు పంపకుండా ఉంటే అది పొరపాటు. దానిని చెక్ అప్ చేసి పంపకుంటే పంపేటట్లు చేస్తాం.

(L.A.Q.No. 271-*5569 Postponed)

Sanskrit University in the State

272—

* 4892 Q.—Sri A Eswara Reddy (Thirupathi) :—Will the Minister for Education be Pleased to state :

(a) whether it is a fact that State of Andhra Pradesh will have a Sanskrit University soon ;

(b) if so. where it will be located ; and

(c) the present stage at which the matter stands ?

శ్రీ బి. వెంకటరామ రెడ్డి :—(ఎ) లేదండీ.

(బి), (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—మొన్న సమాధానం చెప్పారు. మరల వచ్చింది.

శ్రీ బి. వెంకటరామరెడ్డి : —అడిగిందే మరల అడిగారు మొన్న సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని చెప్పలేదు కదా.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—ఎ-కి లేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడైనా పరిశీలిస్తుందా ? అటువంటి విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయా ?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—యు. జి. సి. వారికి వ్రాసిన తరువాత అవకాశం లేదని వారు చెప్పిన తరువాత ఓరియంటల్ లాంగ్వేజీలకు ఒక అకాడమీ పెడితే బాగుంటుందనే అభిప్రాయంతో ప్రయత్నం చేయడం జరిగింది. టి. టి. డి. వారికి వ్రాసాము. వారి పరిశీలనలో ఉంది. వారినుంచి సమాధానం రావాలి, వారి సమాధానాన్ని బట్టి వారి ద్వారా ఎకాడమీ ఏర్పాటుచేసే విషయం పరిశీలనలో ఉందని మనవిచేస్తున్నాను.

Forcible Collection of Sales Tax from the Ryots of Chittoor Dist.

273—

5638-Q.—Sri B. Arumugam (Vepanjeri) :—Will the Minister for Agriculture and Law be pleased to State:

(a) whether it is a fact the forcible collection of sales tax for the year 1972-73 is being made from the ryots of Chittoor district who produce Jaggery;

(b) whether this chilection is being made from the ryots of other districts also and;

(c) whether there is ane proposal to abolish the same ?

శ్రీ కె. రోశయ్య:—

(ఎ), (బి) చిత్తూరు జిల్లాతోసహా, బెల్లం తయారుఅయ్యే అన్ని జిల్లాలలో రైతులు బెల్లం తయారుచేసి, కొనుగోలుదార్లకు నేరుగా అమ్మినందుకు వాణిజ్య పన్నులశాఖ చట్టపు నిబంధనల క్రింద పన్ను నిర్ధారించి, ఆ రైతులనుండి వసూలు చేసేందుకు చర్య తీసుకుంటున్నది.

(సి) ఈ పన్ను రద్దు చేయవలసిందని రైతులు చేసుకున్న విజ్ఞాపన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ బి. అర్ముగం :— చిత్తూరు జిల్లాలో ప్రాజెక్టులు లేక నీరు లభ్యం కానందువల్ల రైతులు 6 లక్షల టన్నులకు పైగా చెఱకు పండిస్తున్నారు. ఫ్యాక్టరీ కొనగా మిగిలింది బెల్లంగా తయారు చేసుకొంటున్నారు. 20, 30 సెంట్లు, ఎకరం వున్న రైతులు కూడా చెఱకు పండిస్తున్నారు. వారు తయారు చేసిన బెల్లాన్ని కమీషన్ ఏజెంట్లద్వారా అమ్ముకొంటున్నారు. దానికి సేల్సు టాక్సు కట్టాలని వారికి తెలియదు. పిదప డిపార్టుమెంటు వారు వాళ్ళ ఇండ్లకు వెళ్లి సేల్స్‌టాక్సు కట్టకపోతే వారి భూములు జప్తు చేస్తామంటున్నారు. రైతుల వద్ద బెల్లం కొనుక్కొన్న వ్యాపారస్థులు బొంబాయిలో అమ్ముకొని లాభాలు సంపాదించుకొంటున్నారు రైతులు ఇక్కడ విద్యుచ్ఛక్తికి కూడా డబ్బు కట్టలేక ఇబ్బందిపడుతున్నారు. ఇనుక వీరి నుండి వసూలు చేయటం మానివేస్తారా ? ఇంతకు ముందు వసూలు చేసిన డబ్బును వారికి తిరిగి ఇస్తారా ? 9-10 a.m.

శ్రీ కె. రోశయ్య :— 1-6-70 కి ముందు వున్న పద్ధతులలో అనేక మార్పులు చెందిన తరువాత 1-6-70 నుండి రైతు దగ్గర అమ్మకంస్థాయిలకే పన్ను లేవీ చేయాలని నిర్ణయం జరిగింది. గౌరవ సభ్యులు చిత్తూరు గురించి చెప్పారు. There were 109 assessments and the tax levied was Rs. 18.054. It Is under examination of Government and it will take a decision shortly. దీనిపై కోయిర్సివ్ స్టెప్స్ తీసికోవటం లేదు.

శ్రీ యన్. పి. వెంకటేశ్వరచౌదరి :— 7-2-73 సంవత్సరమే కాదు, 72 నుండి 76 వరకు కూడా చెల్లించాలని వారికి నోటీసులు ఇచ్చి వసూలుకు ప్రెస్ చేస్తున్న మాట వాస్తవమా ! రైతులు మార్కెటులో బెల్లం అమ్మినప్పుడు అక్కడ వారినుండి సేల్స్‌టాక్సు వసూలు చేసిన మాట వాస్తవమా ? తిరిగి సేల్స్‌టాక్సు డిపార్టుమెంటు రైతుల వద్దకు వెళ్లి సేల్స్‌టాక్సు కట్టాలని బాధ పెడుతున్న విషయం వాస్తవమా ?

శ్రీ కె. రోశయ్య :— 1-6-1970 నుండి మొదటి అమ్మకందారే పన్ను చెల్లించాలనే చట్టం అమలులోనికి వచ్చింది. దానిపై వారు హైకోర్టుకు వెళ్ళి నప్పుడు డివిజనల్ బెంచి రైతు అయినప్పటికీ చెరకు పండించి బెల్లంగా తయారు చేశాడు కనుక అతనే వ్యాపారిగా డీలర్‌గా పరిగణించి అతనిపై పన్ను విధించ వచ్చునని నిర్ధారణ చేసింది. ఇప్పుడు చౌదరిగారు చెప్పినట్లు కమీషన్ ఏజెంట్లు బెల్లం ఖరీదు చేసినప్పుడే సేల్సుటాక్సు మినహాయించుకొని రైతులకు ఔట్‌రైట్ పర్చేస్‌గా వ్రాసి ఇచ్చిన సందర్భాలుకూడా వున్నాయి. దీనిగురించి అనేక సందర్భాలలో గౌరవసభ్యులతో చర్చించటం జరిగింది. మంగళగిరిలో రైతు మహా సభ జరిగింది. గత ముఖ్యమంత్రి వెంగళరావుగారు చాంబర్‌లో సమావేశపరిచి రైతులకు తెలియక ఔట్‌రైట్‌గా అమ్మేసినట్లు వ్రాసిఇచ్చారు, కనుక రైతులు రివైజ్డు డిక్లరేషన్ ఇస్తే గవర్నమెంటు పరిశీలిస్తుందని తెలియచేశారు. అయినా ఏ రైతూ డిక్లరేషన్ ఇవ్వలేదు. Nothing seems to have been done in the direction by the ryots. But anyway I am once again repeating గవర్నమెంటు దీనిని జాగ్రత్తగా పరిశీలిస్తూ వున్నది. త్వరలో నిర్ణయం తీసికొంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— రోశయ్యగారికి రైతుల ఇబ్బంది తెలుసు కనుక ప్రభుత్వం తుది నిర్ణయం తీసికొనేవరకూ వసూలును ఆపుదల చేస్తూ ఉత్తర్వులు ఇస్తారా ?

శ్రీ కె. రోశయ్య :— రైతుల ఇబ్బంది తెలుసు కనుకనే నిండైన సానుభూతితో సమస్యను పరిశీలిస్తున్నాము. కోయిర్సివ్ స్టెప్స్ తీసికోవటంలేదు. చిత్తూరు జిల్లాలో కూడా తీసికోవటంలేదు. ఎక్కడైనా ఒకవేళ అటువంటిది జరిగితే If they are brought to my notice I will ask the department not to proceed. చట్టంక్రింద బెల్లమే కాకుండా ఇతర కమ్మోడిటీస్ కూడా వున్నాయి. బెల్లానికి సంబంధించినంతవరకు ఎక్కడైనా కోయిర్సివ్ స్టెప్స్ తీసికొన్న ఉదంతం వుంటే let them approach the departmental officers and they will grant stay.

శ్రీ కె. గోవిందరావు:— దీనిపై లోగడ చర్చ జరిగింది. అనకాపల్లిలో కమీషన్ ఏజెంట్స్ వసూలు చేసినప్పుడు రైతులనుండి వసూలు చేయటం లేదు. అటువంటి పద్ధతిని చిత్తూరు మొదలైన చోట ఎందుకు అనులు చేయకూడదు? కోయిర్సివ్ స్టెప్స్ తీసుకున్నారా లేదా అన్నది కాదు, రైతులు వ్రాతపూర్వకంగా ఇస్తే కన్సిడర్ చేస్తామన్న ప్రశ్న కాదు. It is a general problem There is a defect in the legislation itself and it should be rectified.

శ్రీ కె. రోశయ్య:— ఇది మధ్యనున్న వ్యాపారుల మీద ఆధారపడి వుంటుంది. చట్ట ప్రకారం 1-6-70 నుండి 11-1-76 వరకూ జరిగిన అమ్మకాల గురించి నూతన పద్ధతి పెట్టటానికి వీలు లేదు. అదిగతంలో జరిగిన వ్యవహారం. ఈ వ్యవహారానికి సంబంధించినంతవరకూ 4 లక్షలు కూడా లెవి కాలేదు. మొత్తం ఎక్స్‌పెక్టెడ్ టాక్సు 75 లక్షలు యాక్ట్యువల్‌గా అన్ని ప్రొసీడింగ్స్ పూర్తి చేసి ఎసెస్‌మెంట్ చేస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 75 లక్షలు. షుమారుగా వుంటుందని అంచనా వేయబడింది. కాని గుంటూరు జిల్లాలో 8.56 లక్షలు, చిత్తూరు జిల్లాలో 18054 రూపాయలు మాత్రమే ఎసెస్‌మెంటు వేయటం జరిగింది. వాటిపై కోయిర్సివ్ స్టెప్స్ తీసుకొనటంలేదు. వాటిని ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తుందని మరోసారి మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు:— రైతు ప్రొడ్యూస్ చేసినా అది అక్కడే కన్వర్ట్ అవుతుంది కనుక అక్కడే సేల్స్‌టాక్సు వేస్తారనే మాట ప్రభుత్వానిది. కాని అది మార్కెటుకు వెళ్లినప్పుడు టాక్సు వేయాలనే దానిని జనరల్‌గా కన్సిడర్ చేయాలి. ఒక్క బెల్లంమీదనే కాదు. అన్నిటిమీదా ఈ నిర్ణయం తీసికొంటే రైతులను రక్షించిన వారౌతారు.

శ్రీ కె. రోశయ్య:— ఇది ఇవేళ అమలు లోనికి వచ్చిన యాక్టుకాదు. 1-6-70 నుండి వచ్చిన యాక్టు. అప్పుడు శాసన సభ్యులు చర్చించి ఆమోదించిన తరువాతనే ఈ ఎమెండ్‌మెంటు వచ్చింది. కాని దానిపై వచ్చిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చట్ట ప్రకారం రైతులు చెల్లించవలసిన టాక్సును గట్టిగా

వసూలు చేయకుండా కొంత సానుభూతిలో ఆలోచించటం, వారిమీద వత్తిడి తీసుకురాకుండా వుంచటమేగాక ఏవిదంగా రైతుకు సహాయం చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెబుతున్నాను.

శ్రీ కె.వి.సిద్దయ్య:—రైతులు ఇబ్బంది పడుతున్నారు కనుక చట్టానికి సవరణ తెచ్చి రైతులపై ఇదిపడకుండా చర్యలు తీసికొంటారా ?

శ్రీ కె రోశయ్య:—ఏప్రిల్ 76లో ఆర్డినెన్స్ తెచ్చి బెల్లాన్ని ఫిప్త్ షెడ్యూల్ లో చేర్చిన తరువాత in the case of sales by the ryots, unregistered dealers it is purchasers that are liable to tax. Out of those assessments only 109 assessments were completed. ఇంతకు ముందు సేల్స్‌టాక్స్ అన్నారు కనుక రైతు దగ్గర వసూలు చేస్తున్నారు. ఇప్పుడు పర్చేజింగా వున్నవాడు టాక్స్ చెల్లించాలి కాని రైతు నిబంధన లేదు.

శ్రీ పి.సుబ్బయ్య:—పొగాకు విషయ తీసికొంటే క్యూర్ చేసి అమ్ముతున్నారు కనుక దానికి సేల్స్‌టాక్స్ వేస్తామంటే న్యాయమా ? మంగళగిరి మహాసభకు మేము వెళ్లాము. పిడతల రంగారెడ్డిగారు, అప్పుడున్న ఇతర మంత్రులు కూడా వచ్చారు. వారు చెప్పిందేమిటంటే మేము స్టే ఇస్తున్నాము. రైతాంగాన్ని బాధపెట్టము అని ఆ నాడు చెప్పిన మాటను ఈ మంత్రులు పాటించాలి కదా ! మరల నోటీసు జారీ చేసి రైతులకు ఇబ్బందీ లేకుండా రద్దు చేస్తారా ?

శ్రీ కె రోశయ్య:—ఈ వివాదం 70 నుండి 76 వరకూ వుంది. ఈ పిరియడ్ లో చేయవలసిన ఎసెస్‌మెంట్స్‌లో మొత్తం కొన్ని వేలువుంటే 109 పూర్తి అయ్యాయి. మిగిలినవి చేయటం కాని, ప్రొసీడ్ కావటం కాని లేదు.

శ్రీ పి. సుబ్బయ్య:—హైకోర్టు ఫుల్ బెంచి ఇచ్చిన డెఫినిషన్ అదివారు చెప్పిన అర్థం.

శ్రీ కె రోశయ్య :—హైకోర్టు ఫుల్ బెంచి డెఫినిషన్ ఇస్తే దానిని మార్చటం సాధ్యం కాదు.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—ఎమెండ్‌మెంటు తెచ్చి మార్చటానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె. రోశయ్య : — అది చేయటం జరిగింది. 476 ఆర్డినెన్స్ ద్వారా తెలిపాయింటు మార్చి ఇప్పుడు పర్చేజర్ దగ్గర నుంచి వసూలు చేయాలని మార్చినందువల్ల రైతులకు వున్న ఇబ్బంది మినహాయించటం జరిగిందని చెప్పాను.

Rel. A. Q. No. 274 5217.

మిస్టర్ స్పీకర్ :—274 ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి (వెంకటగిరి):—అమరనాధరెడ్డిగారు ఢిల్లీ వెళ్లారు. If you are not able to summon the Ministers from Delhi let us adjourn the House sine die. ఈ సభకు విలువ లేకుండా పోతున్నది, అది అన్యాయం కాదా,

Mr. Speaker :—The question was postponed at the request of the Member.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—ఏ మెంబరు ?

మిస్టర్ స్పీకర్ :—మల్లిఖార్జునరావు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—ఆయనిక్కడ లేరు. వారు వ్రాసింది చదవి వినిపించండి.

Mr. Speaker :—I am repeatedly telling you Mr. Srinivasul Reddy. I will not do it.

Sri P. Govardhan Reddy :—Mr. AmarnathReddy has not gone to Delhi. He has gone to Cuddapah.

మిస్టర్ స్పీకర్ :—మెంబరు రిక్వెస్ట్ చేసినప్పుడు నేను పోస్టుపోన్ చేశాను.

## Seizing of Balghar Wheat (Rava) at Warangal by the Vigilanace Staff of Civil Supplies Department

275—

*4871D Q.—Smt. G. Dhana Suryavathi, Smt. M. Swarajyam, Sarvasri M. Yerraiah reddy and M. Omkar:—Will the Minister for Civil Supplies and Marketing be pleased to state :

(a) whether it is a fact that the vigilance staff of the Civil Supplies department has recently seized 1,118 bags of Balghar wheat (Rava) at Warangal which is meant for free supply to the poor and needy persons; and

(b) if so, the details thereof and the action taken thereon ?

వ్యవసాయ పౌర సరఫరాలశాఖ మంత్రి ( శ్రీ పి. గంగారెడ్డి ) :—

(ఎ) మరియు (బి) వరంగల్లులో పేద మరియు అవసరమున్న వ్యక్తులకు ఉచిత సరఫరాకోసం ఉద్దేశించిన 1118 బస్తాల బాలాఘర్ గోధుమ (రవ్వ) ను పౌర సరఫరాల శాఖ నిఘా విభాగము పట్టుకొనలేదు. జిల్లా సరఫరా అధికారి 1-6-79 తేదీన కొన్ని నిల్వలను పట్టుకొన్నట్లు తెలియజేయబడింది. ఈ విషయం వరంగల్లులోని స్థానిక పోలీసుల దర్యాప్తులో ఉన్నది.

శ్రీ యం. ఓంకార్ :—జూన్ నెలలో 1,118 బస్తాలు పట్టుకోలేదన్నారు. వరంగల్లు అధికారులు పట్టుకొన్నారన్నారు. ఎన్ని పట్టుకొన్నారు? దేనిని పట్టుకొన్నారు?

శ్రీ పి. గంగారెడ్డి:—ప్రశ్నలో విజిలెన్స్ సెల్ వారు పట్టుకొన్నారా అని అడిగారు. విజిలెన్స్ సెల్ వారు పట్టుకోలేదు, సివిల్ సప్లయిస్ అధికారులు పట్టుకొన్నారని చెప్పారు.

శ్రీ ఎం. ఓంకార్ :—సివిల్ సప్లయిస్ అధికారులు ఎన్ని బస్తాలుపట్టుకొన్నారు. ఎవరి దగ్గర పట్టుకొన్నారు? ఏమి చర్య తీసుకొన్నారు? 1979 జూన్‌లో జరిగితే ఇప్పటికి 9 నెలలు అయితే యింకా పరిశీలనలో వుండటం ఏమిటి?

శ్రీ పి. గంగారెడ్డి:—హైదరాబాదు నుండి సుబ్బారావు అనే వ్యక్తి కలెక్టరుకు టెలిగ్రాం ఇచ్చారు. టెలిగ్రాం ప్రకారం కలెక్టరు ఆదేశంపైన సివిల్ సప్లయిస్ ఆఫీసరు వెళ్లి అన్సారి అనే ఆయన వద్ద 514 బస్తాలు సీజ్ చేశారు. వేరే చోట 1018 బస్తాలు అనాథరైజ్డ్‌గా స్టాక్ చేసాడని అయ్యప్పరెడ్డి అనే వ్యక్తి నుండి 1018 బస్తాలు సీజ్ చేశారు. ఇది విచారణచేసిన తరువాత పోలీసువారు 14-10-79న బస్తాలు సెషన్స్ కోర్టులో కేసు పెట్టారు. కేసు నడిస్తున్నది. 25-3-80న వాయిదా వేశారు.

Sri S. Jaipal Reddy (Kalwakurthy):—Mr. Ganga Reddy may be permitted to answer in English.

Sri P. Ganga Reddy: On the instructions of the Collector, on the basis of telegram received by him, the Civil Supplies Officer Warangal has seized two stock, one 514 bags from Mr. Ansari and 1,018 bags of Ravva from Mr. Ayyapa Reddy which were unauthorised stockings and on these cases complaint has been lodged in court and the court has fixed hearing on 25-3-1980.

Sri S. Jaipal Reddy:—Two people were found to have unauthorisedly stocked such big quantities Who are they? In what capacity did they come to possess such huge quantity of Rava.

Sri P, Ganga Reddy:—I have already mentioned two names One is Mr. Ansari and the second is Mr. Ayyapa Reddy who is a agriculturist of Warangal, Fatima Nagar. From him 1,018 bags are seized. 514 bags were released on 18 5-79 by Devasan, Director, Wellfare Activity, Fatima Nagar, Warangal in terms of Indo-U.S. Agreement to be supplied freely to the needy. It was a gift supplied to the applicants by said machinery to distribute to the labourers who are digging wells in lieu of wages.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—మామూలు కేసుగా కోర్టులో ఎందుకు కేసు పెట్టారు. ఎసెన్షియల్ కమ్మోడిటీస్ యాక్టు క్రింద వెంటనే ఎందుకు అరెస్టు చేసి జైలుకు పంపలేదు?

శ్రీ పి. గంగారెడ్డి :-వాటిని సీజ్ చేసిన తరువాత కోర్టులో కేసు పెట్టారు.

Sri M. Venkaiah Naidu:—It is not only seizure....

Why they were not prosecuted?

Sri P. Ganga Reddy:—They were prosecuted Under Essential Commodities Act, and the case is going on in sessions Court.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:- అధ్యక్షా, బి, క్రింద If so, the details there of and the action taken thereon అని స్పష్టంగా వుంది.

మిస్టరు స్పీకరు :—వారు చెప్పే యాక్షను, ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్టు క్రింద కేసు పెట్టారని.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:-ఎవరైనా అరెస్టు అయినారా?

Sri P, Ganga Reddy:—Sir, they were not arrested.

Sri S. Jaipal Reddy:—Sir, under the Essential Commodity act, persons who have found to have unauthorisedly stocked certain essential Commodities, thev must be arrested. This is the simple provision of the Act, Why have they been not arrested?

శ్రీ పి. గంగా రెడ్డి:— ఎందుకు చేయలేదో తెలుసుకొని కావలసిన యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:-మామూలుగా ఎన్నో బ్లాకుమార్కెటులోకి వెళ్లిపోతున్నాయి ఏదో ఒకటి దొరికితే కూడ సమగ్రమైనటువంటి సమాచారం లేకపోతే ఎట్లా?

మిస్టరు స్పీకరు:-దీనిలో తీసుకున్న చర్య ఏమింటె స్టాకు తీసుకున్నారు. కేసు పెట్టారు అన్నారు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరావు (ఉయ్యూరు):— స్టాకు అనాథరైజ్డు పొసెషనలో ఉన్న వ్యక్తిమీద పెట్టారు. పూర్ నీడి పీపుల్‌కు చెందవలసిన మైదా. అది ఇతనివద్దకు రావడానికి కారణమైన ఆఫీసర్ల మీద ఏమి చర్య తీసుకున్నారు

శ్రీ పి. గంగారెడ్డి:-చెప్పానుగదా, స్టాకు సీజ్ చేసుకున్నారు. కేసు పెట్టారని.

Sri V. Shobhanadreeswar Rao:—Sir, not on the person, who disposed it but the person who was responsible for the stock to go to him (the person who disposed).

Sri P. Ganga Reddy:—Sir, I will find out the details.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, మేము అడిగినదానిలో 1118 బస్తాలు అంటే 1526 బస్తాలు అని చెప్పారు మాదే తప్పు అన్నమాట. ఇంకా ఎక్కువే వుంది. అక్కడ పెద్ద రాకెటు జరుగుతుంది. సెషను కోర్టులో కేసు పెట్టారు, 25 మార్చిలోగా రాబోతుంది అన్నారు, ఆ వివరాల్లోకి పోవడంలేదు. తెలిసిన సమాచారం మీ దృష్టికి తెస్తున్నాను. దానిగురించి చర్య తీసుకోవాలి. పట్టుకున్నా లోపాయికారిగా గూడుపుఠాణి జరిగిపోతున్నది. నామ్ కే వాస్తే కేసు జరుగుతున్నది. నేరస్తులనుండి స్టాకు విడదల చేయబడలేదు. వారిని అరెస్టు చేయలేదు. పెరాన్ చేయలేదు. ఇంపోర్టు అయిన లైసెన్స్ తెలుసుకోలేదు. ఇవి అన్ని నాపస్ చేశారు. ఇవి అన్ని రివొపెన్ చేయిస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :__ఒకటి వాస్తవం కాదు వదిలివేశారు అనేది కరెక్టు కాదు. స్టాకు సీజ్ చేసి అమ్మారు. డీటేల్సు తెలుసుకొని తప్పకుండా యాక్షను తీసుకుంటాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :—అధ్యక్షా, సహజంగా యీ మధ్యన కేంద్రప్రభుత్వములో అక్రమ నిల్వదారులపైన చర్య తీసుకుంటున్నారు. ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్టు ప్రకారం ప్రాసిక్యూట్ చేస్తే కోర్టులో దయా దాక్షిణ్యాలమీద వుంటుంది. కాన్ఫిస్కేట్ చేయడానికి as a District Magistrate, the District Collector has got such powers, but, అతనిని అరెస్టు చేయలేదు.

మిస్టరు స్పీకర్ :—కాన్ఫిస్కేట్ చేశారు, ఓపెన్ మార్కెటులో అమ్మారని చెబుతున్నారు, సీజ్ చేశారు.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :-ప్రాసిక్యూట్ చేస్తే కోర్టువారి పర్మిషన్ మీద ఓపెన్ మార్కెటులో అమ్మారా ? లేకపోతే వారంతట వారే అమ్మారా ? అమ్మితే వచ్చిన డబ్బును ఏ పేర డిపాజిటు చేశారు ?

శ్రీ పి. గంగారెడ్డి :—ఓపెన్ మార్కెటులో అమ్మారు.

శ్రీ గౌతు లచ్చన్న :—ప్రాసిక్యూషను చేసిన తరువాత కోర్టు పర్మిషను తీసుకుని అమ్మారా ? డిపార్టుమెంటే తనంతట తాను అమ్మిందా ?

శ్రీ పి గంగారెడ్డి :—కేసు సెటిల్ అయ్యేవరకు వుంచితే యీ సరుకు చెడిపోతుందని సాధారణంగా అమ్మివేస్తారు, డబ్బు డిపాజిటులో పెడుతారు.

మిస్టరు స్పీకరు :—వారు అడిగేది కోర్టు పర్మిషనుతో అమ్మారా అని.

శ్రీ పి. గంగారెడ్డి :—కోర్టు ఆదేశముతో అమ్మారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఏ అధికారులద్వారా అయితే యీ స్టాకు వారి దగ్గరకు పోయిందో ఆ బాధ్యులైన వారిమీద ఏమి చర్య తీసుకోలేదు, కారణం ఏమిటి ? ఆ అధికారులు ఎవరు ?

శ్రీ పి.గంగారెడ్డి :-దానిలో బాధ్యులు వుంటే డీటేల్డ్‌గాపోయి కావలసిన చర్య తీసుకుంటాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ప్రశ్న వేసిన తరువాత సమాధానం వచ్చిన తరువాత యిప్పుడు తీసుకుంటామంటే ఎట్లా ?

శ్రీ పి. సుబ్బయ్య :—ఆ సరుకు ఎక్కడ నుండి వచ్చింది ? దానికి ఎవరు బాధ్యులు ?

Sri K. Satyanarayana :---Sir, when he was able to get all the stocks, who are responsible ?

శ్రీ గౌతు లచ్చన్న:—మంత్రిగారి వద్ద పూర్తి యిన్ఫర్మేషను లేనట్లుగా వుంది. రేపటికో ఎల్లుండికో దీనిని పోస్టుపోన్ చేయండి. ఎవరు బాధ్యులు అంటే చెప్పడం లేదు.

శ్రీ పి. గంగా రెడ్డి :—ఎవరు రిలీజ్ చేశారనేది చెబుతాను. Sir, it is not correct to postpone. I have given the information. The point is

clear as to when the stocks were released and for what purpose the stocks were released. There may be some Officers who were responsible for it. I said that I shall go into the the details and find out, if it so

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—'ఇఫ్ యిటీస్ సో' ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :—ఎవరి వద్ద నుండి స్టాకులు వచ్చాయో తెలుసుకుంటామంటున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న :—వారి సమాధానాలు కండిషనల్‌గా వుంటున్నాయి. అయి వుంటే చర్య తీసుకుంటామని. అయి వుంటుందో లేదో అనేది చెప్పక పోవడం ప్రశ్నకు సమాధానం కాదని అధ్యక్షులవారు అంగీకరిస్తారు.

శ్రీ పి గంగారెడ్డి :—అయి వుంటే యాక్షను తీసుకుంటాను.

శ్రీ గౌతు లచ్చన్న :—బాధ్యులు ఎవరు అనేది సభ తెలుసుకోడానికి అడుగుతున్నాను. బాధ్యత ఎవరిదో చెప్పాలి బాధ్యత లేదంటారా?

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ప్రశ్న. బి. లో 'అయినచో అందుకు సంబంధించిన వివరములెవ్వి అందుపై తీసుకున్న చర్య ఏమి' అని వుంది ఎవరి మీద బాధ్యత వేశారు, ఏమి యాక్షను తీసుకున్నారు.

మిస్టరు స్పీకరు :— దానికి బాధ్యులు ఎవరైనా వుంటే చర్య తీసుకోమంటున్నారు

శ్రీ పి. గంగారెడ్డి :— తప్పక తీసుకుంటాను.

శ్రీ యస్ జయపాల్ రెడ్డి :— బాధ్యులు ఏవరో తెలుపమంటున్నాము.

మిస్టరు స్పీకర్ :— బాధ్యులు ఎవరో తెలుసుకొని చెప్పండి.

శ్రీ పి. గంగా రెడ్డి :—బాధ్యులైనవారి పైన చట్టరీత్యా చర్య తీసుకుంటాము.

మిస్టరు స్పీకరు:—బాధ్యులు ఎవరో తెలుసుకొని యీ సెషనులోగా తెలియజేయండి.

శ్రీ కె. సత్యనారాయణ: —ఇది 8 మాసాల నాడు జరిగింది. దానికి బాధ్యులు ఎవరు అనే విషయం యిప్పటివరకు విచారణ చేయకపోవడం......

(Interruptions) Bell.

Sri K. Satyanarayana :—Sir, a senior officer may be appointed to go into the details.

మిస్టరు స్పీకరు:— త్వరగా ఆ విషయాలు తెలుసుకొని ఎవరైనా బాధ్యులు వుంటే వారి పేర్లు యీ హౌస్‌కు అందించండి.

Supply of Edible Oil to The State

276 —

*5639–Q–Sri K.B. Siddaiah Puttur :— Will the Minister for Civil Supplies and Marketing be pleased to state :

(a) whether it is a fact that the Central Governmens has released 7000 tonnes of edible oil o Andhra Pradesh and the Government have got delivery of only 450 tonnes :

(b) whether it is also a fact that the imported edible oil is supplied to the State Tradiug Corporation at the rate of Rs. 6·70 per kilo : and

(c) the reason for not purchasing the .edible oil allotted by the Centre when middlemen have increased the prices of edible oils abnormally ?

(ఎ) ప్రభుత్వ పంపిణి విధానం క్రింద పంపిణి చేయడానికిగాను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 10,900 మెట్రిక్ టన్నుల ఆర్ బిడి పామలిన్, 8,000 మెట్రిక్ టన్నుల రేప్ సీడ్ నూనెకు కేటాయించింది. పై కేటాయింపుల నుండి హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా ఆ సంస్థ 9,081,683 టన్నుల ఆర్ బిడి పామాలిన్ నూనెకు తీసుకొన్నది. కేటాయించిన 5.000 టన్నుల రేప్ సీడ్ నూనెలో 4,504 టన్నుల నూనెను ఆయిల్ రిఫైనరీలకు కేటాయించడం జరిగింది. అందులో నుండి రిఫైనరీ 2,379,204 టన్నుల నూనెను తీసుకొన్నాయి.

(బి) భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర వాణిజ్య సంస్థ, నూనెను ప్రభుత్వ పంపిణీ విధానం క్రింద పంపిణీ చేయడానికి విడుదల చేస్తున్నది. రాష్ట్ర వాణిజ్య సంస్థ ఆర్ బిడి పామాలిన్ నూనెను విడుదల చేసి ధర మెట్రిక్ టన్ను ఒక్కంటికి రూ.6,400/- ముడి రేప్ సీడ్ నూనె ధర మెట్రిక్ టన్ను ఒక్కంటికి రూ.6,300/-పన్నులు అదనం. కావున భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ వంట నూనెలను కిలోగ్రాము ఒక్కంటికి రూ.6.70 లకు విక్రయించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) మన రాష్ట్రానికి కేటాయించబడిన ఆర్ బిడి పామాలిన్ నూనెలో 1818.317 మెట్రిక్ టన్నులు మినహా మిగతా కోటా అంతటిని తీసికోవడం జరిగింది. ఈ 1818.317 మెట్రిక్ టన్నుల నూనెను తీసుకోకపోవడానికి గల కారణాలు —ప్రభుత్వ వాణిజ్య సంస్థ, వైజాగ్ డిపోకు సరకు జారీ చేయక పోవడం, మద్రాసులోని ప్రభుత్వ వాణిజ్య సంస్థ మేనేజిరియల్ సిబ్బంది 1979 నవంబరులో సమ్మె చేయడం. రేప్ సీడ్ నూనె విషయంలో వినియోగదారులు అంత చూపడం లేదు. శ్రేష్టమైన ఆర్ బిడ్ పామాలిన్ నూనె ప్రభుత్వ పంపిణీ విధానం క్రింద ప్రజలకు సమృద్ధిగా లభ్యం చేయబడుతున్నది, పైగా రేప్ సీడ్ నూనె ధర కాస్త ఎక్కువగా కూడా ఉన్నది.

Sri S. Jaipal Reddy :—Sir, we must sympathies the Minister to have replied in such a lengthy way which we could not follow Therefore we request you Sir, direct the Minister to supply the answer in writing to-moroow, so that we could digest, it and put some relevant supplementaries. We can put new supplementaries also.

శ్రీ పి. గంగారెడ్డి :-వీటన్నిటికన్నా నన్ను మీరు ఇంగ్లీషులో మాట్లాడమని అంటే వారికి ఈ బాధ ఉండదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, 5 వేల టన్నులు రేప్ సీడ్ ఆయిల్‌ను ఢిల్లీలోని ఎస్. టి. సి వారు ప్రభుత్వానికి ఇస్తే దానిలో 2,239 టన్నులు మాత్రమే తీసుకొని వెళ్ళడానికి ఆర్డర్సు దాఖలు చేసారు. మార్కెట్లో ఆయిల్ ధర విపరీతంగా పెరిగిపోతున్నందువల్ల ఈ రేప్ సీడు ఆయిల్ మార్కెట్లోకి తీసుకొని వస్తే ధర తగ్గుతుందనే ఉద్దేశంతో వారు రిలీజు చేసారు. కాని ప్రభుత్వం 2,239 టన్నులు మాత్రమే తీసుకొన్నారు. 2,761 టన్నులు మిగిలిపోయి ఉంది. దానిని రిలీజు చేయకుండా ఉండడానికి కారణాలేమిటి ? అది రిలీజు చేయకపోవడంవల్ల బజార్లో ధర పెరిగిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా ?

శ్రీ టి. గంగారెడ్డి :-4 504 టన్నులు రేప్ సీడ్ ఆయిల్‌ను రిలీజు చేసాము. దానిలో 2,379 టన్నులు వారు తీసుకొని వచ్చారు.

Sri S. Jaipal Reddy ;—Sir, Mr. Venkaiah Naidu has listened very keenly to what the Minister said. You may kindly consider our request. I must pay tribute to him for his memory, but we do not follow the Minister's reply, There fore we request the Speaker to advice the Minister to supply the answer in writing to morrow so that we may digest the meterial and do some thing.

Sri P. Ganga Reddy :—Sir, he can digest the oil, but not the answer.

Sri S. Jaipal Reddy ;—Sir, I am prepared to digest but there is no oil for me to digest.

శ్రీ పి. గంగారెడ్డి :—ఈ ఆయిల్‌లో కొంత వాసన ఉంటుంది. మన కంజ్యూమర్సు ఆ వాసనకు అలవాటు పడలేరు. కాబట్టి వారు తెచ్చినది అమ్ముడు కాక పోవడంవల్ల మిగిలిన క్వాంటిటి అది.

Sri S. Jaipal Reddy :—Sir the anxiety of our S. T. C. to lift the stock is also stinking....

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—వారు ఎక్సైజు మినిస్టరుగా ఉండి నూనెలు వారి చేతికి పోయాయి కనుక ఆ వాసన దానికి తగిలి ఉండవచ్చునేమో కాని బజారులో ఉన్న నూనెలకు ఎటువంటి వాసనలేదు. రేప్ సీడు ఆయిలు ప్రజలు

కోరుతున్నారు, కాని కేంద్రం ఇచ్చినటువంటి ఆయిలులో చాలా భాగం మిగిలిపోయింది దీనిని మార్కెట్లోకి ఎందుకు రిలీజు చేయలేదు. Why you have not released to the Market? That is my point

Sri P Ganga Reddy,–Sir. I have mentioned that 4,504 tonnes were released already., out of which 2,379 tonnes have been lifted for refining. Because there is slight smell in this, అనమానె కనుక కంజ్యూమర్సు దానిని లెక్కచేయడం లేదు. వెస్టు బెంగాలు మొదలైనచోట్ల చేపలు ఎక్కువగా ఏ ప్రాంతాలలో తింటారో ఆ ప్రాంతాలలో దీనికి ఎక్కువ డిమాండు ఉందికాని మన దగ్గర లేదు? కనుక ఈ లిఫ్టు చేసిన క్వాంటిటి పోయిన తరువాత we will not lapse.

శ్రీ జి. రామసుబ్బా రెడ్డి (అక్కిరెడ్డిపల్లి):—ఈ ఆర్. బి. డి పామాలిన్ ఆయిల్ ధర తక్కువగా ఉంది కనుక వర్తకులు దానిని గ్రౌండునట్ ఆయిల్ లో కలిపి అమ్ముతున్నారు. దానివల్ల ప్రజలు అనారోగ్యవంతులు అవుతున్నారు. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

శ్రీ పి గంగారెడ్డి:—అటువంటి కేసులు ఉంటే పట్టుకొంటున్నారు. అటువంటి కేసులు బుక్ చేస్తున్నారు.

L.A.Q. Postponed from 3-3-1980. Scarcity of Drinking Water at Vijayawada etc. Places

166—

*4656 Sri K.B. Siddaiah: – Will the Minister for Municipal Administration and Information and Public Relations be pleased to state :

(a) whether it is a fact that there is acute scarcity for drinking water at Vijayawada, Visakhapatnam, Chittoor, Puttur, Hyderabad and in various places

(b) if so, the steps taken by the Government; and

(c) the proposed steps to evert drinking water problem in future?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి —(ఎ) చిత్తూరులో మాత్రమే మంచినీటి కొరత ఉన్నది.

(బి) (సి):—చిత్తూరు పట్టణానికి రోజు ఒక్కొకటికి పదిలక్షల గ్యాలన్ల నీరు అదనంగా సరఫరా చేసే పథకం దర్యాప్తులో ఉన్నది. విజయవాడ, విశాఖపట్టణం, హైదరాబాదులో మంచినీటిసరఫరాను పెంచేంచే పథకాలు అమలులో ఉన్నాయి. పుత్తూరుకు నీటి సరఫరా మెరుగు పరచేందుకుగాను పి డబ్లు.ఎస్. పథకానికి తోడుగా అదనంగా అయిదు బోరింగు బావులను నిర్మించటానికి ఉద్దేశించబడినది.

శ్రీ కె. బి. సిద్దయ్య :—చిత్తూరులో తప్ప మిగిలిన చోట్ల ఎక్కడా నీటి కొరత లేదని మంత్రిగారు చెప్పారు. అన్నిచోట్ల నీటి కొరత ఉంది, మనం

కృష్ణానదినుంచి మద్రాసుకు నీరు ఇవ్వబోతున్నాము, మనకు ఇక్కడ ఏ తో నీటి కొరత వుంది. పుత్తూరులో నీటి కొరత చాలా తీవ్రంగా ఉంది. అదేవిధంగా చిత్తూరులో కూడా నీటి కొరత చాలా తీవ్రంగా ఉంది. ఇప్పుడు మాకు ఆరినేరు ప్రాజక్టునుంచి నీరు వస్తున్నది. అది చాలడం లేదు, కాబట్టి దానిని డబుల్ చేయడానికి చర్య తీసుకుంటారా?

Smt. B. Sarojini Pullareddy:—This does not pertain to Municipal Administration, but it would please the hon Member if I say that there is no a cute scarcity of drinking water in Puttur. Under the Water Supply scheme there is supply of drinking water for 3 hours in the morning and 3 hours in the evening, Due to failure of rains the yield of water has been reduced and water is supplied for 1 1/2 hours in the morning and 1 1/2hours in the evening. The Tirupathi water supply scheme is also proposed for supplementing the water supply and there is a proposal to examine the possibility of underground water also,

Short notice question and answere

276-A

Return of 'Bataras to the ryots who bring cotion to adoni Market by the commission agents

S. N. Q. No 5767-Z : Sri H. Satyanarayana (Adoni):— Will the Minister for Civil Supplies and Marketing be pleased to state :

(a) whether ryots get their cotton to Adoni market committee in their own 'bataras' costing about Rs. 16/— each ; if so, the number of bataras that come th the market ;

(b) whe ther it is not a fact that the commission agents are neitther paying the cost of the bataras nor returning the same to the ryots but instead retain those bataras with them ; and

(c) the steps taken by the Government to stop this daylight robbery of several lakhs of rupees by the commission agents ?

శ్రీ పి. గంగారెడ్డి: --(ఎ) అవునండి. బటారం నాణ్యతను బట్టి ఒక్కొక్కదాని వెల రూ. 9/- నుండి 10/- వరకు ఉంటుంది ఎడాది ఒక్కటికి మార్కెటు లోనికి 1,45,000 బటారాలు వస్తాయని అంచనా.

(బి) కమీషను ఏజెంట్లు ఆ బటారాలను వుంచుకోవటం లేదు. కొనుగోలు దార్లు బటారాలతో సహా పత్తిని తీసుకొనుచున్నారు. అమ్మకందార్లకు కమీషను ఏజెంట్లుగాని కొనగోలుదార్లుగాని బటారం విలువను చెల్లించటం లేదు.

(సి) బటారాల విలువ క్రింద సబబైన రిబేటు కొంతమేర రైతులకు దక్కేటట్లు చూడవలసింగా ఆ మార్కెటు కమిటిని ఆదేశించడమైనది.

శ్రీ హెచ్, సత్యనారాయణ:—77 దాకా 2 రూపాయలు దీనికి రిబేటు ఇస్తున్నారా? అది ఏమైనా మీకు తెలుసా? బటారంకి 2 రూపాయలు రిబేటు ఇచ్చేవారు ఇప్పుడు ఇవ్వడం లేదు. కారణం చెబుతారా?

Sri P. Ganaga Reddy :—Up to 14-10-77, Rs. 2/— was paid to the producer. Since then they are not paying anything towards this. We have issued instructions to the Market Committee that at least 75% of the cost of bataram should be paid to the growers.

Sri H Satyanarayana: —For all these 3 years they are knocking off this amount. Will the Government take steps to make them repay that amount to the ryots. It goes to severa lakhs of rupees. Will the Government make efforts to see that the commission agents pay back that amount.

Sri P. Ganga Reddy :—We will get it examined.

Sri H. Satyanarayana :—That is the answer usually given. They have actually robbed the ryots of severl lakhs of rupees. You cannot get away like that saying "I will get it examined", The Govrnment have to see that something is done and the ryots get their money back.

Sri P. Ganga Reddy :— I will look into this.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మార్కెటింగు కమిటీ వైస్‌ఛైర్మన్ గారు వస్తున్న డబ్బును అంతటిని అక్కడ మార్కెటింగు కమిటీ ఎకవుంటులో జమ చేయడం లేదు. లేదా రైతులకు తిరిగి ఇవ్వడంలేదు, ఈ విధంగా లక్షలాది సొమ్మును ఏజంట్సు ఆయన కలిసి స్విండిల్ చేశారని గౌరవనీయులైన మంత్రి గారికి డైరెక్టరు రిప్రజెంటేటివ్స్‌ని పంపించడం జరిగింది వ్రాతపూర్వకంగా తెలియజేయకుండా జరిగింది. దీనిని గురించి మంత్రిగారు పరిశీలిస్తాము అంటున్నారు అంటే is the Ministei in receipt of the represntations of the President, Agricultural Market Committee, Adoni.

Sri P. Ganga Reddy:—We have issued instructions that 75% of the cost should be paid.

శ్రీ గౌతు లచ్చన్న :—గౌరవ సభ్యులు చెప్పింది స్పష్టంగా ప్రభుత్వం ఇచ్చినటువంటిది. ప్రొడ్యూసరుకి ఇవ్వవలసిన 2రూపాయలు కమిషన్ ఏజంట్సు పూర్తిగా స్వాధీనపరుచుకొని వారు నడుపుతున్నారు అన్న విషయం వారు స్పష్టంగా చెబుతున్నారు, మంత్రిగారు పరిశీలన చేస్తాను అంటున్నారు. అంటే వారు భుక్తం పరచుకున్నారు అన్న సంగతి తెలియదా? లేకపోతే తెలుసునా? తెలిసి ఉంటే వాపసు చేయడానికి చర్యలు తీసుకుంటామని స్పష్టమైన సమాధానం చెప్పగలరా?

శ్రీ పి. గంగారెడ్డి :— ఈ రెండు రూపాయలు కమిషను ఏజంట్సు ఉంచుకోవడంలేదు. ఈ బటారమ్ కొన్న పర్చేజరు తీసుకుపోతాడు I said previously they were noi paying anything. When it came to the notice

of the Government instructions were issued saying that 75% should be paid to the grower.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడు మినిష్టరుగారుఇచ్చిన ఆర్డరుకి, ప్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఉంది. 77 నుంచి 79, 80 వరకు 3 సంవత్సరాల వరకు జరిగినదానిని గురించి ఏమి స్టెప్స్ తీసుకుంటారు అనేది చెప్పకుండా మేము ఇప్పుడు ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాము ఇకముందు ఇంప్లిమెంటు చేస్తాము అని చెప్పితే ఏమిటి? లక్షల రూపాయలు అపహరణ జరిగిందిగదా, దాని విషయ లో ఏమి చర్య తీసుకుంటారు?

Sri P. Ganga Reddy. —I Will look into the matter and take necessary action.

Sri S. Jaipal Reddy :—How can this be an answer? A specific question was put. The Minister cannot give a very vague answer.

శ్రీ పూల సుబ్బయ్య :— ప్రశ్నలో స్పష్టంగా ఉంది. మూడు సంవత్సరాల నుంచి వాళ్లకు ఇవ్వవలసింది జమకట్టక పోవడం వల్ల తిన్నాడు అనేటటువంటి విషయం తెలుస్తుందికదా. దీనిని డేలైటు రాబరీ అని అన్నారు. దీనిని ఏమి చర్య తీసుకున్నారు. మంత్రిగారు ఈ ప్రశ్న వచ్చిన తరువాత ఎంక్వయిరీ చేయించారా, చేయి ఎందుకు వారికి వాపసు ఇవ్వమని ఉత్తర్వులు జారీ చేయలేదు? What are the steps taken by the Government to stop this daylight robbery of several lakhs of rupees by the commission agents.

(Mr. Deputy Speaker in the Chair)

Sri P.Ganga Reddy:—I have clearly mentioned here that commission agents do not retain the batarams. They are taken away by the producer along with the cotton so that the question of daylight robbery by the commission agents does not arise.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—రైతులకు ఆ డబ్బును రిటర్న్ చేయమని మార్కెటింగు కమిటీ రూల్సు అండ్ రెగ్యులేషన్సులో ఉంది కదా. అది మినిష్టరు గారికి తెలుసా? అలా ఉన్నప్పుడుడబ్బులు ఎందుకు ఇవ్వడంలేదని? ఇటీవలి రోజులవరకు డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసి 75 పర్సెంటు చేయమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చామని అంటున్నారు, మీ రెగ్యులేషన్సులో స్పష్టంగా రూపాయలు అన్నారు. ఇప్పుడు ఇంకా పెరిగింది. దానిని రిటర్న్ చేసి మిగతాది 75 పర్సెంటు తగ్గించమని అన్నాము అంటే దాని అర్థము ఏమిటి ?

Sri P.Ganga Reddy :—Now the cost of batarams is 9 to 10 rupees each. Previouly they were paid Rs.2/- each. Since 4-10-77 they were not pot paying and now we have issued instructions to the Market Committee. రూల్సులో ఉంది. బైలాస్‌లో ఉంది It is the duty of the market committee to see that the price is paid. I assure that I will go into the matter and take necessary action.

## BUSINESS OF THE HOUSE

శ్రీ జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):—మేము ప్రివిలేజి మోషన్ ఇచ్చాము, 10-00 a.m. దాని విషయం ఏమిచేశారు?

Deputy Speaker:—The Speaker has admitted and referred it to the Privileges Committee.

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి:—ప్రివిలేజి మోషన్‌లోని ఒక పాయింట్ మీదే—పోలీసులు స్పీకరు అనుమతి లేకుండా శాసనసభ్యుల హాస్టలు మీద రైడ్ చేశారు అన్నదానినే ప్రివిలేజస్ కమిటీకి రిఫర్ చేశారా లేక రెండవ పాయింట్ శివలాల్ గారిని కమిషనర్ బెదిరించారు అన్న దానిని కూడా రిఫర్ చేశారా?

Mr. Deputy Speaker:—Both of them.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—హౌసు సెషన్‌లో ఉండగా ప్రివిలేజి మోషన్ ఇస్తే If the Speaker was good enough to admit it and refer to the Privileges Committee— అది ఏవిషయంలో ఇచ్చారు, ఎవరి మీద ఇచ్చారు సభాముఖంగా చెప్పడం పద్ధతి.

Mr. Deputy Speaker:—I think he has already said about it.

Sri S. Jaipal Reddy:—It was not informed to the House. The members who tabled the privilege motion might have been informed.

Mr. Deputy Speaker:—It is not necessary. Under the rules the Speaker suomoto can refer to the Privileges Committee.

Sri S. Jaipal Reddy:—This question of privilege arose during the course of discussion in the House and then the privilege motion was raised. Therefore there is a need to inform the House as to the action taken thereon. The privilege motion arose out of a discussion that took place in the House. Therefore there is a need.

Mr. Deputy Speaker:—According to rule 173, not withstanding anything contained in this rule, the Speaker may refer any question of privilege to the Committee on Privileges for examination or investigation and report.

Sri S.Jaipal Reddy:—We appreciate the gesture of the Speaker, but since the privilege motion arose out of a discussion in the House there is a need to inform the House formally.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—ఎవరైనా సభ్యుడు ఒక మోషన్ ఇస్తే హౌసులో ఇవ్వడం ఏమిటి? స్పీకరుకు ఇస్తారు, సెక్రటరీకి ఇస్తారు, హౌసులోకి అది రావలసిన అవసరంలేదు. హౌసుకు తెలియకూడదు అని లేదు. హౌసుకు తెలియపరచడం న్యాయం. సాంప్రదాయం, ప్రతిచోట హౌసుకు తెలియపరచడం జరుగుతున్నది. ఇదివరకు ఎలా ఉన్నది అనేది ముఖ్యం కాదు. సభాముఖంగా తెలియపరిచే సాంప్రదాయం మీరు పెడితే బాగుంటుంది. ఇదివరకు

అలా జరిగేది. విషయం హౌసు తాలూకు కార్యక్రమం అయినప్పుడు హౌసు బయట జరిగినా హౌసుకు తెలియకుండా ఎలా జరుగుతుంది? ఇటుపైన అయినా తెలిపితే బాగుంటుంది ?

Mr. Deputy Speaker;—Speaker informed the House.

శ్రీ పూల సుబ్బయ్య:—మామూలుగా స్పీకరు ఎడ్మిట్ చేయవచ్చు. కమిటీకి పంపించవచ్చు During the course of discussion a privelege motion has come up. హౌసుకువచ్చింది. నా పాయింట్ ఏమంటే ఆ విషయం సభలో జరిగిన చర్చలో ఆన్సర్ అయింది కాబట్టి సభ్యులకు తెలియాలి కదా. పంపారా లేదా అని.

Mr.Deputy Speaker:—That is why I informed the House that he has referred it to the Previleges Committee.

Sri S.Jaipal Reddy:—I would like to know as to what were the points on which the previlege motion was tabled and as to what were the points which were referred to the Privileges Committee for determination. A formal announcement is very much warranted.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి:—దాదాపు 15 మంది సభ్యులం ఇచ్చాము. కనీసం హౌసులో — జరిగిన సంఘటన గురించి ఇంతమంది ఇచ్చాక — దాని విషయం ఇక్కడ ప్రకటించకుండా సోమోటోగా రిఫర్ చేశాము అంటే సభకు తెలియాలి కదా ? ఇక్కడ చర్చ జరిగింది. ఇకముందు సోమోటోగా రిఫర్ చేసినా కూడా ఇక్కడ ప్రకటించడం మంచిది. ఎవరు సంతకాలు పెట్టింది, ఏఏ పాయింట్సు ప్రివిలేజి కమిటీకి రిఫర్ చేశారు చెప్పండి.

శ్రీ ఎమ్. వెంకటయ్యనాయుడు:—అయ్యదేవర కాళేశ్వరరావు గారు ప్రివిలేజి మోషన్ ఎడ్మిట్ చేస్తూ ఏఏ పాయింట్సు మీద ఇచ్చారు అని చదివి వినిపించారు.

Mr. Deputy Speaker :—The entire matter pertaining to it was refferred to the Committee. What else do you want. The points that you raised and what you wanted to be enquired into that is to say, the S.P. wanted to contact the Legislature but did not contact, or had deliberately chosen to avoid contact with the Legislature and the information was given only after the arrest This is taken as a matter of privilege.

Matters Under Rule 329.

re: (1) Release of Water in Nagarjunasagar Right Cannal Area of Guntur.

శ్రీ కొరటాల సత్యనారాయణ:- అధ్యక్షా, నాగార్జునసాగర్ కుడికాల్వ ప్రాంతంలో దాళ్వా సాగు విషయంలో తమ దృష్టికి తీసుకువస్తున్నాను నాగార్జునసాగర్ కుడి కాల్వ ప్రాంతంలో సాళ్వా సాగు సహజంగా ఆలస్యంగా జరుగుతుంది. ఈ సంవత్సరం అనావృష్టివల్ల సెప్టెంబరు 15 వరకు సాగు జరగలేదు.

కొన్ని ప్రాంతాలలో అసలు సాగు జరగడానికి వీలులేని పరిస్థితులు వచ్చాయి. నవంబరు చివరిలో జరిగిన ఇరిగేషన్ డెవలప్‌మెంటు మీటింగులో ఆ ప్రాంతాల రైతులు దాళ్వా కావాలని అడిగారు. ఇంజనీర్లు సలహా చెప్పిన పరిస్థితుల దృష్ట్యా ఆ మీటింగులో కలెక్టరు దాళ్వా ఇవ్వడానికి సాధ్యం కాదు, ఇరిగేటెడ్ డయి పంటలు వేసుకోండని చెప్పారు. తరువాత డిసెంబరు, జనవరిలో ఎన్నికలు వచ్చాయి. రైతులు అడుగుతూ వచ్చారు. ప్రతివైపు నుంచీ మంత్రులు వాళ్ళు వెళ్ళిన చోట్లల్లా వాగ్దానాలు చేస్తూ వచ్చారు ప్రభుత్వం ప్రకటన చేసింది — దాళ్వా వేసుకోండి, మార్చి 15 వరకు నీళ్ళు ఇస్తాము అని. దాళ్వా వేసుకుంటే మార్చి 15 వరకు నీళ్లు ఇస్తారు ఇచ్చే బాధ్యత ప్రభుత్వము తీసుకుంటుంది అని రైతాంగం 50 వేల ఎకరాలు దళ్వా సాగు చేశారు. ఆ పైరు ఇప్పుడు చిరుపొట్ట మీద ఉంది. మార్చి 15కు నీరు కట్టివేస్తామని పి.డబ్ల్యు.డి. వారు ప్రకటిస్తున్నారు. పంట చిరుపొట్టమీద ఉంటే, నీరు లేకపోతే, పంట నాశనం అయిపోయే పరిస్థితి ఉంది ఈ పంటను రక్షించాలంటే కనీసం ఏప్రిల్ 25 వరకు నీరు అవసరం ఉంది. వ్యవసాయంతో పరిచయం ఉన్న వారికి తెలుస్తుంది ఆ విషయము. ఆ పంటలు కాపాడడానికి ఏప్రిల్ 25 వరకు నీరు ఇవ్వాలని కోరుతున్నాను. ఇవ్వకపోతే ఉత్పత్తి దెబ్బతినడమే కాక అప్పులపాలై రైతాంగం ఇబ్బందులకు గురౌతారు. మనకు ఏ ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం ఆలోచించి ఏప్రిల్ 25 వరకు ఆభూములకు నీరు ఇవ్వాలని, నాగార్జునసాగర్ కుడికాల్వ ప్రాంతలో దాళ్వాకు నీరు ఇచ్చి పంటను కాపాడాలని కోరుతున్నాను.

పంచాయతీ రాజ్ శాఖామాత్యులు (శ్రీ యం. బాగారెడ్డి) :— అధ్యక్షా, 1979వ సంవత్సరం రెండవ పంట కాలములో వరి సాగుకు నాగార్జునసాగర్ కుడి కాలువ 1 నుంచి 11 బ్లాకులో ఉండే 57వ మైలువరకు (ఇది అంతా గుంటూరు జిల్లాలో ఉన్నది). నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సంబంధించి 130వ మైలు వరకు నీరు ఈ భూములకు (ఈ ఏరియా నల్గొండ, ఖమ్మము, కృష్ణా జిల్లాలలో ఉంది) 15-3-1980 వరకు నీరు సరఫరా చేయవలసినదిగా 1979 డిశంబరు నెల ఆఖరు వారములో ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. 10-4-1980 తేదీ వరకు నీటి సరఫరా కొనసాగించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఇది పరిశీలనలో ఉండగా 31-3-1980 తేదీవరకు నీటి సరఫరా కొనసాగించవలసినదిగా నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల చీఫ్ ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు అక్కడ నీరు అవసరం ఉంది; పంట కొరకు అన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. కాబట్టి వైర్‌లెస్ ద్వారా ఇద్దరు చీఫ్ ఇంజనీర్లకు కూడా ఆదేశాలు ఇవ్వబడ్డాయి ఈ నెల 31వ తేదీవరకు నీరు ఇవ్వమన్నాము. దీని మరల పరిశీలించిన తరువాత ఈ పీరియడ్‌ను ఎక్స్‌టెండు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. మల్లిఖార్జునరావు (గురజాల):— ఇప్పుడు సత్యనారాయణగారు 10-10 a.m.
చెప్పినట్లు ఏప్రిల్ 20వ తేదీవరకు ఇస్తే సరిపోదు, కాని ఏప్రిల్ ఆఖరు వరకు

నీరు సరఫరా లేకపోతే కనీసం 25 శాతం పంట నష్టపడే అవకాశం ఉంది. కాబట్టి ఏప్రిల్ ఆఖరువరకు ఇవ్వడానికి ప్రయత్నము చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :—గవర్నమెంటు ఇదివరకు సి.ఎ.డి. సమావేశములో అంగీకరించారు, సి.ఇ. కూడా అంగీకరించారు దానివిషయంలో, ఇప్పుడు మార్చి 31 అంటున్నారు, దీనిని పొడిగించాలని చెపుతున్నాను.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :—మార్చి ఆఖరువరకు కాకుండా ఏప్రిల్ ఆఖరు వరకు ఇవ్వగలరా అని అడుగుతున్నారు.

శ్రీ యం. బాగారెడ్డి :—మార్చి ఆఖరు వరకు ఇచ్చినాము, ఎంత ఏరియా ఉంటుంది అన్నది మేము పరిశీలిస్తున్నాము, ఎన్ని నీళ్లు పడతాయి అన్నది పరిశీలిస్తున్నాము, రెండవ జనరేటర్ సెట్, హైడ్రాలిక్ ఎలక్ట్రిసిటీ ఉత్పత్తికొరకు ఎలక్ట్రిసిటీ షార్టేజి వల్ల దానికి నీరు వాడుకోవాలని చూస్తున్నాము, అక్కడ నీళ్లు ఇచ్చినట్లయితే ఈ జనరేటర్ స్టార్టు చేసే అవకాశం ఉండదు. పంట మాత్రం నష్టపడకుండా ఏర్పాటు చేస్తాము,

శ్రీ యం. వెంకటేశ్వరరావు :— ఖమ్మములో మీటింగు జరిగింది చీఫ్ ఇంజనీరు మేజర్ ఇరిగేషన్, సెక్రటరీ, ఇతర అధికారులు వచ్చినప్పుడు 14, 15 యం యల్.ఏలము రిక్వెస్టు చేశాము. ఏప్రిల్ 30 వరకు ఉంచుతామని హామీ యిచ్చారు. మేము మా నియోజకవర్గములో, మంత్రిగారికి చెప్పాము, సి. ఇ. గారు ఒప్పుకున్నారు, సెక్రటరీ గారు కూడా ఒప్పుకున్నారని చెప్పాము.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— మంత్రిగారు హామీ ఇస్తున్నారు. క్రాప్ చెడకుండా చూసే బాధ్యత వారిపైన ఉంది. వారు చూస్తామని చెప్పారు.

re : (2) Closure of Jaggery Market at Anakapalli.

శ్రీ కె గోవిందరావు(అనకాపల్లి) :— అధ్యక్షా, అనకాపల్లి తమకు తెలుసును. దేశం మొత్తం పైనచాల పెద్ద మార్కెటు దేశంలో బెల్లంమార్కెటులలో రెండవ పెద్ద మార్కెటు ఉన్న సంగతి కూడా తమకు తెలుసును, కొన్ని కోట్ల రూపాయల టర్నోవరు జరుగుతూ ఉంటుంది. ఈ ఏడు మొత్తం స్టాకు కొంచెము ఎక్కువ రావడం వల్ల, అది తగిన పద్ధతిలో విడుదల కాకపోవడం వల్ల ఆ మార్కెటు ఈ నెల రెండవ తేదీ నుంచి ఇప్పటి వరకు మూతవేయబడి ఉంది. 18వ తారీఖు వరకు మూతపడి ఉంటుందని ఇంతవరకు తెలిసిన సమాచారం. అయితే ఇందులో ఉంటి రెండు సమస్యలను నేను మనవి చెయాలి. రైల్వే వేగన్ల కొరత అనేది ఒక భాగము. అది కూడా పరిష్కరించవలసిన సమస్య. అవసరమైనటువంటి రవాణా సౌకర్యాలను కలుగచేయవలసిన అవసరం ఉంది. అయితే కేవలం ఈ రైల్వే వేగన్ల కొరత సమస్య ఒక్కటే కాకుండా it is only a part of the

whole. ఇంకా ఇతర సమస్యలు ఈ బెల్లం పరిశ్రమ గురించి, బెల్లం వ్యాపారం గురించి గత కొలది సంవత్సరాలుగా ఒక రకమైన సంక్షోభము ఏర్పడుతూ ఉంది. ముఖ్యంగా కంపిటిటివ్ ట్రేడ్ రిలేషన్సులో ఒకసారి ధర బాగా పెరిగిపోవడం, ఒకసారి ధర బాగా పడిపోవడం ఈ రకమైనది స్పష్టముగా చూస్తూనే ఉన్నాము. 1977 వ సంవత్సరములో ధర బాగా పడిపోయింది పడిపోవడం మూలంగా కొంచెము ఎక్కువ ధరకు కొన్న వ్యాపారస్తులు దీని అమ్ముకోలేక, ధర తగ్గిపోవడం వల్ల చాలా విపరీతమైన నష్టానికి గురయ్యారన్న సంగతి మనందరికీ తెలుసు. ప్రభుత్వం వారికి కూడా తెలుసు. కాబట్టి గత సంవత్సరం అనాకాపల్లి మార్కెట్లో రూ. 3 కోట్లకు తక్కువ లేకుండా నష్టం వచ్చింది మరి ఈ సంవత్సరం ధర బాగా పెరిగింది గత సంవత్సరముకన్నా ధర మూడురెట్లు పెరిగింది. నిన్న పత్రికలలో పడింది ఏమిటంటే ఈ స్పెక్యులేషన్ వ్యాపారం మూలంగా ఈ కన్స్యూమర్ మార్కెటు బాగా పెరిగిపోతున్నదని సెంట్రల్ గవర్నమెంటుదృష్టిలోకి వచ్చిందని వారు ఏదో చేయబోతున్నారని చెప్పి పత్రికలలో ప్రకటన చేయడం జరిగింది. ఎక్కువధరకు కొన్న తరువాత సహజంగా వ్యాపారస్తులకు ఉన్నటువంటి ఆందోళన ఏమిటంటే ఎక్కువ ధరకు కొన్న తరువాత దానిని నిల్వ చేస్తే దానికి కావలసిన రవాణా సౌకర్యం తగినంతగా లేకపోతే 1977 లో లాగానే ప్రమాదం ఉంటుందని, రిస్క్ ఫేస్ చేయవలసిన ప్రమాదం ఉంటుందని వారికి ఉండడం సహజం. అది కూడా ఒక సమస్య. అయితే అది ఒక్కటే సమస్య కాదు. ఇంకో సమస్య ఏమిటంటే ఇంతకుముందు ఉన్నటువంటి కొనుగోలుదారులు ఉత్తర హిందూస్థానము నుంచి వచ్చి డబ్బు ఇచ్చి కొనుక్కునే పద్ధతి అమలులో ఉండేది. ఈ రోజున ఆ పద్ధతి జరగడం లేదు. ఎందుకంటే ఎక్స్పోర్టు చేసేటటువంటి వర్తకుల నెంబర్ చాలా విపరీతంగా పెరిగిపోయి వారు ఏదో ధరకు మీరు తీసకోండి అన్నట్లుగా వెళ్ళి మీకు ఎప్పుడు ఇష్టం అయితే డబ్బు ఇవ్వండనే పరిస్థితిలో సరుకును తీసుకువెళ్ళి ఇవ్వడం జరుగుతూ ఉంది. ఆ డబ్బు విడుదల కావడం లేదు. ఆ డబ్బు ఎప్పుడయితే రావడంలేదో మనీ టైట్ అయిపోయింది రైతులకు చెల్లించడానికి వ్యాపారస్తులకు చాలా కష్టముగా ఉంది. కాబట్టి రైతులకు కావలసిన సొమ్ము ఇవ్వడానికి వ్యాపారస్తుల దగ్గర కూడా వెంటనే డబ్బు లేకపోవడం వల్ల మనీ మార్కెట్ టైట్ అయిపోవడం. అవతల కొనుగోలుదార్లు తగినటువంటి డబ్బు ఇవ్వకపోవడం, ఈ కారణాల వల్ల విపరీతమైన ఇబ్బంది కలుగుతూ ఉంది. అందువల్ల దీనిని మూసివేయడం జరిగింది. అక్కడ వున్న ప్రజలందరికీ తెలుసును. అయితే ఇందులో ఇంకొక విషయం ఉంది. రైతులకు చాలా విపరీతమైన నష్టం ఉంది. మార్కెట్లో ఉన్నటువంటి 4 వేల మంది పని వారికి ఉపాధి లేకపోవడమే కాకుండా రైతాంగానికి కూడా చాలా ప్రమాదం ఉంది. ఇన్ని రోజులపాటు మార్కెటు మూతబడిఉంటే వరుకు ఈ టైములో బాగా ఎక్కువగా ఉన్నప్పుడు చెరకు అంతటిని ఆడేసి మార్కెట్లో పడేసే పరిస్థితి ఉంటె తప్ప వారికి గోడౌన్ ఫెసిలిటీ లేదు. ఈ ఫెసిలిటీ లేకపోవడంవల్ల వారు వెంటనే చెరకు ఆడకపోతే, ఇలాగే ఆసల్యం అయితే రేపొద్దుట దిగుబడి తగ్గిపోతుంది.

10-20 a.m. రవాణా సౌకర్యాల సమస్యవల్ల, దరల పెరుగుదలవల్ల అనేక రకాలపంక్చ్యుయేషన్స్‌వల్ల షుగర్ ఫ్యాక్టరీస్ అన్నీ ఈసంవత్సరం మూతపడిపోయాయి అట్లానే దానితో పాటు రైతుకు లాభం రావటంలేదు. గత సంవత్సరంలో నష్టం వచ్చింది ఈ సంవత్సరం అయినా మంచి దర వచ్చిందికదా అని సంతృప్తి పడిన మాట నిజమే. అయితే ఈ పేళ బెల్లం మార్కెట్ మూత పడితే జరిగే ప్రమాదం ఏమిటంటే బెల్లం ఎక్కువ కాలం నిలపడు. అందువల్ల వేసవివచ్చేకొలదీ దిగుబడిలో విపరీతమైన నష్టం వచ్చే ప్రమాదం వుంది. కాబట్టి నేను కోరేది ఏమిటంటే ప్రభుత్వం లోగడ తగిన చర్యలు తీసుకోలేకపోయినా ఇప్పటికైనా గోడౌన్ ఫెసిలిటీస్ కలుగజేసే విషయంలో నైతే నేమి షుగర్ ఫ్యాక్టరీలకు జాగరీ ఇచ్చే విషయంలో నైతే నేమి రైతాంగానికి మినిమమ్ సపోర్టు ప్రైస్ ఇచ్చే విషయంలో కూడా తగిన చర్యలు తీసుకోవాలి. మిగతా కమాడిటీస్‌కు అది వుంది కాని దీని విషయంలో లేదు. కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జాగిరీ అమ్మకాన్ని కూడా ఒక పద్ధతిలో చేసేట్లుగా వ్యాపార ప్రతినిధులను, ప్రభుత్వ ప్రతినిధులను కలిపి ఒక కాన్ఫరెన్సులాంటిది ఏర్పాటుచేసి దానిలో వుండే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (నూజివీడు) :— అధ్యక్షా, నేను రెండు, మూడు విషయాలు ప్రభుత్వ దృష్టికి తేవాలనుకొంటున్నాను. ఇప్పుడు నాన్-ఎవైలబిలిటీ ఆఫ్ వేగన్స్ అనే మాట అర్ధం చేసుకోవడానికి వీలులేకుండా వుంది. వైజాగ్‌లో 20 మైళ్ళలో వుండే మార్కెటింగ్ యార్డు దీనికి కావలసిన ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయగలిగిన స్థితిలో వుండి కూడా ఈ రోజున వేగన్స్ లేవనడం శోచనీయం ఏదో కొత్తగా వచ్చి అప్పటికప్పుడే వచ్చి వేగన్స్ కావాలనే విషయం కాదు. ప్రతి సంవత్సరం ఉన్న విషయమే ఇది. అక్కడికి వచ్చే మార్వాడీలు, వ్యాపారస్థులూ లోకల్‌గా గాని, పై లెవల్లో వుండే రైల్వే అథారిటీస్‌తో గాని కన్నైవ్ అయి రైతాంగాన్ని దెబ్బతీసే పరిస్థితి ఉందనేది స్పష్టంగా అర్ధమవుతోంది, గత కొన్ని సంవత్సరాలనుంచి వచ్చే ఈ మార్కెటును ఈ రకంగా దెబ్బతీయుడంలో ఏ మాత్రం అర్థంలేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వెంటనే వేగన్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించవలసి వుంది ఎందువల్ల నంటే కొద్ది రోజులలో మళ్ళీ ఇదే సమస్య రాబోతోంది ఎందుకంటే విజయవాడనుంచి కొన్ని కోట్ల రూపాయల విలువగల మామిడికాయ ఎక్స్‌పోర్టు అవుతుంది జాగరీ అయితే 10 రోజులువున్నా చిక్కులేదు కాని మామిడికాయ ఒకరోజుకూడా నిలువని పరిస్థితి ఉంది. కాబట్టి మామిడికాయల విషయంలో కూడా ఇప్పుడే మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, గవర్నమెంటు గురించి తమకు పెద్ద ఎక్స్‌పెక్టేషన్ వున్నట్టుంది. వాళ్ళంతట వాళ్ళు సమస్యలన్నీ వెంటనే తెలుసుకొని పరిష్కారం చేసే అసలు శాసనసభలో తేవలసిన పరిస్థితి రాదు. రెండవ తారీఖునుంచి వ్యాగన్స్ షార్టేజ్ వుండి జాగరీ మార్కెట్ మూతపడివుంటే ఇప్పటివరకు వారు రైల్వే అధికారులతో, కేంద్రంలోని అధికారులతో మాట్లాడి

వేగన్స్ ఏర్పాటుచేసి ప్రతిష్టంభనను తొలగించి కార్మికులకు పని కల్పించి, రైతులకు డబ్బు ఇప్పించివున్నట్లయితే ఈ సమస్య ఇప్పటికే పరిష్కారమైవుండేది. మేము శాసనసభలో చెప్పవలసిన అవసరం కూడా వుండేది కాదు.

Mr. Dy. Speaker :—Let the Minister reply so that you will be knowing what the Government has done.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ప్రభుత్వం ఏమిచేస్తుందో తమకు తెలుసు. విషయం అంతా గోవిందరావుగారు చెప్పారు. నేను వారి దృష్టికి తెచ్చేది ఒకటే. "తే లేక ఒక లోకాయ పడితే ఆ లోకాయికి కన్ను లొట్టపోయింది" అనే సామెత వుంది. అట్లాగే రైతుకు ఈసారి లేకలేక రెండుకు పొరపాటునో, గ్రహపాటునో గిట్టుబాటు ధర వస్తే వాళ్ళు మంచి ధరకు అమ్ముకొంటున్నాముకదా అని వారు అనుకొంటే వేగన్స్ షార్టేజి పేరుతో స్టాకు నిలిచిపోయింది. సుమారు ఇప్పుడు మార్కెటుకు వచ్చినస్టాకే 600 వేగన్సుకు సరిపోతుందని పేపర్ రిపోర్ట్సువల్ల తెలుస్తుంది. ఒరిజినల్ పొజిషన్ ఏ విధంగా వుందో ప్రతిరోజూ సుమారు 60 వేగన్సుకు సరిపోయే స్టాకు వస్తుందని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రస్తుతంవుండే స్టాకును బయటకు పంపడమే కాకుండా రాబోయే స్టాకునుకూడా పంపించడానికి యుద్ధ ప్రాతిపదికపై తగిన చర్యలు తీసుకోనకపోతే అటు రైతులు, ఇటు వ్యాపారస్థులు, కార్మికులు నష్టపోవడం, మనకు వచ్చేడబ్బును కూడా నష్టపోయే ప్రమాదంవుంది కాబట్టి మంత్రిగారు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—అధ్యక్షా, వేగన్ల కొరత అనేది ప్రధానమైన విషయం. మరొక ప్రధానమైన విషయాన్ని తమద్వారా ప్రభుత్వ దృష్టికి తేవాలనుకొంటున్నాను. ఒక రకంగా మ్యానుప్యులేషన్ ఆఫ్ ట్రేడర్స్ దీనిలో ఒక ముఖ్యమైన అంశం. ఎప్పుడైతే సరకు ఎగుమతి సరిగాలేదో దానివల్ల ఇతర రాష్ట్రాలలో ఈనాడు బెల్లపుధర పెరిగింది. తాము ఇతర రాష్ట్రాలకు ఇప్పటికే పంపిన సరకుకు ఎక్కువ ధర రాబట్టుకొనడానికి వ్యాపారస్థులకు అవకాశం వచ్చింది. ఇప్పుడు 17 లక్షల అచ్చులు ఈనాడు మిగిలిపోయిన సరకు వుంది రైతు బెల్లం ఆడించడంలేదు అక్కడ ధర తగ్గిపోతోంది. చెరకు ఆడించడం ఆలస్యమైనకొద్ది దిగుబడి తగ్గిపోతుంది. ఈనాడు మార్కెట్లో అమ్ముకోవాలి అంటే చెరకురేటు, బెల్లపురేటు తగ్గిపోయింది బయటపెరిగిపోతోంది. ఈ విధంగా manpulation of trader జరుగుతోంది. వేగన్ల కొరత ప్రధాన సమస్యేగాని రెండవ వైపున ట్రేడర్ యొక్క మేనుప్యులేషన్ ప్రభుత్వదృష్టికి తేనట్లయితే రైతాంగం నష్టానికి గురి అవుతుంది. కాబట్టి ఈ సమస్యను కూడా పరిశీలించవలసివుంది. ఈనాడు 4 వేలమంది నిరుద్యోగానికి గురయ్యారనే విషయం కూడా వారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య (రోడ్లు, భవనాలశాఖామాత్యులు) :—అధ్యక్షా ! నేను స్టేట్ మెంట్ చదువబోయే ముందు కొన్నిసంగతులు మనవి చేయదలచుకొన్నాను.

తాము నోటీసు ఇవ్వకముందే ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్య తీసుకో వలసివుండిందని మిత్రులు వెంకయ్యనాయుడుగారు అన్నారు. నేనుకూడా ఆ విధంగానే ఫీలయ్యాను నాకు ఈ విషయం తెలియగానే సభ్యులు ఈ విషయాన్ని సభలో ప్రస్తావించకముందే నా అంతటనేనే తగిన చర్య తీసుకొని ఈ సభకు తెలియజేయాలనే ఉద్దేశంతో రైల్వేవారిని అలర్ట్ చేయాలని almost every day I was after them, అసలు పరిస్థితిని తెలియజేయవలసిందిగా నేను వారికి చెబితే వాళ్లు కాలయాపన చేసారు. మధ్యలో ఈ నోటీసు రావడం జరిగింది. అందువల్ల నోటీసు వస్తేనే ప్రభుత్వం మేల్కొంటుందన్న మాట వాస్తవం కాదు. Even otherwise also the Govt. is active. రెండవ విషయం ఏమిటంటే గోవిందరావుగారు మరియు సత్యనారాయణగారు మిగిలిన వారుకూడా వేగన్సు సరఫరా లేనందువల్ల రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి, జాగరి ట్రేడ్‌లోవున్న చిక్కుల గురించి మేనుప్యులేషన్ ఆఫ్ ట్రేడర్ గురించి ప్రస్తావించడం జరిగింది. వాటన్నింటికి సమాధానంచెప్పే అవకాశంగాని, పరిస్థితికాని లేదుకాని దానిగురించి నేను ఒక స్టేట్‌మెంటు చదువుతాను.

శ్రీ కె. రోశయ్య:- అనావృష్టి పీడిత ప్రాంతాలకు, పంపవలసిన ఆహార ధాన్యాలతోసహా ప్రభుత్వ ఖాతాపై రవాణా చేయవలసిన ఆహార ధాన్యాలు, కాకినాడ రేవువద్ద దిగుమతి చేసుకొన్న ఎరువులు, స్వదేశీ ఎరువులు, సిమెంటు వంటివి అధిక ప్రాధాన్యత ప్రాతిపదికపై రవాణా చేయవలసిన సరకులు. వీటికి పైకప్పులున్న వ్యాగన్లు కావలసి ఉంటుంది. ప్రస్తుతం ఈ సరకుల రవాణాకు ఎన్నో వ్యాగన్లు కావలసి ఉన్నాయి. అయినప్పటికి ప్రాధాన్యత క్రమంలో 'ఇ' స్థానం మాత్రమే వహించే బెల్లాన్ని అనకాపల్లినుండి వ్యాగన్లకు ఎత్తి రవాణా చేసేందుకై సాధ్యమైన ప్రయత్నాలన్నీ చేయబడుతున్నాయని దక్షిణ మధ్య రైల్వేజనరల్ మేనేజరు తెలియజెసారు. దక్షిణ మధ్యరైల్వేవారు ఏకగమ్య స్థానాలక "జంబోరేక్స్"ను, ఓపెన్ టైపు వ్యాగన్లను, రైల్వే టార్పోలిన్లతో కప్పి కాః లాగా వెంట రైల్వే రక్షణ బలాన్ని పంపే 'బాక్సు' టైపు వ్యాగన్లను ఉపయోగించుకొనేందుకు ఒక ప్రత్యేక సదుపాయం కల్పించారు. వ్యాపారస్తులు ఈ సదుపాయాన్ని పరిమితంగా మాత్రమే వినియోగించుకున్నారు. బెల్లం వ కులు అలాంటి 'రేక్స్'ను ఇంకా ఎక్కువగా వినియోగించుకోవడానికి ఇష్టప ట్లయితే రైల్వేవారు అనకాపల్లినుండి బెల్లాన్ని ఇతోధికంగా రవాణా చేయ గల్గుతారు.

1980, ఫిబ్రవరిలో అనకాపల్లినుండి 380 వ్యాగన్లకు బెల్లాన్ని ఎక్కించడం జరిగింది, గత సంవత్సరం అదే నెలలో 312 వ్యాగన్లకు మాత్రమే బెల్లం ఎత్తబడిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు తెలియజేశారు. నెలలో 9వ తేదీవరకు మధ్యప్రదేశ్‌లోని సాగర్‌కు ఒక 'జంబోరేక్'తో సహా 14 వ్యాగన్లలో అనకాపల్లినుండి బెల్లం ఎత్తి శీఘ్రతరంగా రవాణా చేయబడిం మార్చి 10వ తేదీనాటికి అనకాపల్లిలో బెల్లం కొరకు 178 డిమాండు

పెండింగులో ఉన్నాయి. వాటిలో ఎక్కువకాలంగా పెండింగులో ఉన్న రిజిస్ట్రేషను 1960, ఫిబ్రవరి 11వ తేది నాటిది మాత్రమే. కాగా విజయవాడ డివిజనులో పైకప్పున్న వ్యాగన్లు అవసరమయ్యే అధిక ప్రాధాన్యతగల సరకులు తదితర సరకుల రవాణాకు చేసుకున్న రిజిస్ట్రేషన్లలో 1979 డిసెంబరు 6 నాటి రిజిస్ట్రేషను కూడా పెండింగులో వున్నది. దీనిని బట్టి రైల్వేవారు అనకాపల్లి నుండి బెల్లాన్ని సత్వరంగా పంపడానికి తగిన ప్రాధాన్యం ఇచ్చినట్లు ఇంకా ఇస్తున్నట్లు స్పష్టం కాగలదు. దక్షిణ మధ్య రైల్వే మార్గాలలో బెల్లం తదితర ప్రాధాన్యతా సరకుల లోడింగును అధికం చేయడానికి వీలుగా దక్షిణ మధ్య రైల్వేపైగల గమ్యస్థానాలకు పైకప్పుగల వ్యాగన్లలో రవాణాను ఇతోధికం చేయవలసిందని రైల్వే బోర్డును ఇతర రైల్వేలను దక్షిణ మధ్య రైల్వేవారు కోరారు.

పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఇంకా ఎక్కువ కవర్డు వ్యాగిన్లను పొందేనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కూడా రైల్వే బోర్డుకు వ్రాసింది. తగినన్ని పైకప్పుగల వ్యాగన్ల కేటాయింపుకై దక్షిణ మధ్య రైల్వేకు తగు ఆదేశాలు జారీ చేయవలసిందని, అనకాపల్లిలో ఎక్కువ బెల్లం ఎత్తడానికి వీలుగా దక్షిణ మధ్య రైల్వేలోని గమ్యస్థానాలకు ఆ పైకప్పుగల వ్యాగన్లలో రవాణాను అధికం చేసేందుకు ఇతర రైల్వేలకు కూడా అవసరమైన ఆదేశాలు ఇవ్వవలసిందని రైల్వేబోర్డును కోరింది. ఇందుకోసం దక్షిణ మధ్య రైల్వేకు పైకప్పుగల అదనపు వ్యాగన్లను సమకూర్చాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం రైల్వేబోర్డుకు నొక్కి చెప్పింది.

బెల్లం రవాణాలో ఉత్పన్నమైన ఇబ్బందులను పరిష్కరించడంకోసం నేను నిన్న రైల్వే అధికారులతోను, అనకాపల్లి వర్తకుల సంఘం ప్రతినిధులతోను ఒక సమావేశం జరిపాను. అనకాపల్లిలో పేరుకుపోయిన బెల్లం నిల్వల తరలింపు పట్ల ప్రత్యేక శ్రద్ధవహించవలసిందని రైల్వే అధికార్లకు నచ్చచెప్పాను. అనకాపల్లి నుండి సాధ్యమైనంత ఎక్కువగా బెల్లం రవాణాచేయడానికి వ్యాగన్లను సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలన్ని తీసుకోగలమని రైల్వే అధికారులు హామీ ఇచ్చారు. సంఘ సభ్యులు కూడా రైల్వేవారితోను, ప్రభుత్వంతోను సహకరించగలమని హామీ ఇచ్చారు. ఈ విషయంపై జరిగిన చర్చలపట్ల సంఘ సభ్యులు సంతృప్తి చెందారు.

ఈ రోజు కూడ 11 గంటలకు జనరల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వేతో కూడ ఈ రిప్రజెంటేటివ్స్‌ను కలసుకొని మరల మాట్లాడమన్నాను. వారు కొన్ని ప్రపోజల్స్ యిచ్చారు. వారు ఒక స్థానానికి గాని, రెండు మూడు స్థానాలకు గాని యిష్టపడే పక్షంలో ఎన్ని స్పేసెస్ కావాలన్నా దానిని యిస్తాము అన్నారు. ఒకే పర్యాయం ఒకటి రెండు సరుకులు తీసుకువచ్చినట్లయితే మార్కెట్‌లో మాంద్యం ఏర్పడి రైతులకు నష్టం జరుగుతుంది అన్నారు. ఒక డెస్టినేషన్ కాకపోతే రెండు మూడు డెస్టినేషన్స్‌కు తీసుకువచ్చి అక్కడ నుంచి అవసరం 10-30 a. m.

అయితే రోడ్ ద్వారా మూవ్ చేయడానికి వీలు ఉంటుందేమో చూడమన్నాము. మిగిలిన కార్యక్రమం కూడ ఒక ప్రోగ్రామ్ వేసుకొని, ఎన్ని వాగన్స్ సరఫరా చేయాలి, ఎన్ని వాగన్స్ పూర్తిగా చేయగలరు అనేది మాట్లాడుతున్నారు. 22వ తారీఖున ఢిల్లీ వెళ్ళి రైల్వే మంత్రిత్వ శాఖతో ఈ విషయం మాట్లాడాలని అనుకుంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు .-- కేవలం రవాణా సౌకర్యాలు ఒక్కదానినే మంత్రిగారు వివరంగా చెప్పారు ఇతర సమస్యలు చాల ఉన్నాయి. మార్కెట్‌ను ఎప్పుడు రిఓపెన్ చేయించడానికి నిర్ణయించారు?

శ్రీ కే. రోశయ్య :— నేను అనకాపల్లి వర్తక సంఘ ప్రతినిధులు వచ్చినప్పుడు చర్చించినట్లు దీనిలో వ్రాయలేదు గాని స్పష్టంగా కోరాను. 18వ తేదీ వరకు యిప్పుడు ఉన్నటువంటి మూసివేత వున్నది. దానిని మరల పొడిగించేటట్లు ప్రయత్నం చేయవద్దని కోరాను. రైల్వే నుంచి రాష్ట్ర ప్రభుత్వం కూడ తగువైన కృషి చేస్తున్నది. సహకరించి వెంటనే మార్కెట్ తెరిపించే ప్రయత్నం చేయండి. పొడిగించే ఆలోచన చేయవద్దు అని చెప్పాను. వారు అంగీకరించారు. ఆ మాట ప్రకారం రైతులకు యిబ్బంది కలిగే విధంగా మూసివేతను పొడిగించరు అని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— దీనికి సంబంధించిన ప్రాబ్లెమ్స్ చాల వున్నాయి. రైతుల ప్రతినిధులు, వ్యాపారస్థుల ప్రతినిధులు, రైల్వే అధికారులు, గవర్న మెంట్ అధికారులు అందరితో కలిపి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి ఈ సమస్యను తుణ్ణంగా discuss చేసి పరిష్కారం అయ్యేటట్లు చూడాలి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మంత్రిగారు సమాధానం చెప్పారు. పరిస్థితులు మెరుగు పడతాయని ఆశిస్తున్నాను. 22వ తేదీ ఢిల్లీ వెళ్ళినప్పుడు ఢిల్లీలో ఉన్న మన మంత్రులందరినీ హైదరాబాద్ వచ్చే ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—బెల్లం సమస్య చాలపెద్దది, మార్కెట్ సమస్యేకాదు. షుగర్ ఫాక్టరీస్, రైతులు, వ్యాపారస్థులు అందరికి సంబంధించినది. వారితో డిస్కస్ చేసేటప్పుడు What is the difficulty for the Government?

శ్రీ కె. రోశయ్య :—దీనిలో నాకు వాగన్స్ సరఫరా చేసే విషయంలో బాధ్యత ఉంటుంది. ఇండిస్ట్రీ, టాక్సేషన్ మొదలైనవి మిగిలినటువంటి వ్యవహారాలు ఉంటే మిగిలిన స్నేహితులతో మాట్లాడి తప్పకుండా ఆలోచించి గోవిందరావు గారు ఉంటే ఒక డేట్ ఫిక్స్ చేసి అలాంటి సమావేశం జరపడానికి అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు.

## CALLING ATTENTION TO MATTER OF URGENT PUBLIC IMPORTANCE

### re: Shortage of Drinking Water in Chittoor Town.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి:—అధ్యక్షా, చిత్తూరు నీటి సరఫరా పథకం 1965 సంవత్సరంలో అమలుపరచబడింది. రోజు ఒక్కింటికి 7 1/2 లక్షలు గ్యాలన్ల నీటిని సరఫరా చేయటానికి వీలుగా 1969 సంవత్సరంలో ఈ పథకం మెరుగుపరచబడి ది ఇక్కడి ప్రస్తుత జనభా సుమారు 80,000. రోజు ఒక్కింటికి ఒక్కొక్కరికి 10 గ్యాలన్ల చొప్పున నీరు లభ్యం చేయడానికి అవకాశం వుంది. కాని విద్యుచ్ఛక్తి సరఫరా తగ్గినందువలన ఇప్పుడు వాస్తవం సరఫరా అవుతున్న నీరు తగ్గింది 7 1/2 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా కావలసిన దగ్గ ప్రస్తుతం 6 లక్షల గ్యాలన్ల నీరు మాత్రమే సరఫరా అవుతున్నది. పట్టణానికి పొన్నై నదిలోని వడపోత గ్యాలరీ నీటి సరఫరా వనరుగా వున్నది. దంపలా పొన్నై, సేవా నదుల సంగమం దగ్గర కత్రికోన వద్ద ఒక వడపోత బావి త్రవ్వబడి ది. నీటి సరఫరాను మరింత అధికం చేయడంకోసం ప్రాథమిక సర్వే నిర్వహించబడింది. 1978వ సంవత్సరంలో రూ. 51.00 లక్షలకు ఒక అంచనా తయారు చేయబడింది. ఈ పథకం పూర్తి అయిన తరువాత రోజుకు 10 లక్షల గ్యాలన్ల నీరు పొంద డానికి అవకాశం వుటుంది. అప్పుడు మొత్తం 17 1/2 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేయటానికి వీలవుతుంది. విశదమైన ఇంజనీర్ మైన్ సర్వే కూడా పూర్తి చేయబడింది. గంగాధర నెల్లూరు వద్ద ప్రయోగాత్మక బావి త్రవ్వబడింది. వాస్తవంగా ఎంతనీరు లభ్యం కాగలదో ముందు వేసవిలో అనగా ఏప్రియల్ మే నెలలలో పరీక్షించబడుతుంది. ఈ సంవత్సరం జూన్ నెలలో ఈ పథకం అన్ని విధాలా ఖరారు చేయబడుతుంది.

దీనికి తోడు చేతిపంపులతో 4 1/2"లు వ్యాసార్థం గల 10 గొట్టపు బావులు వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయబడ్డాయి. అయినప్పటికి నీటిని తోడే సమయం పరిమితం చేయడంవల్ల, వివిధ ప్రాంతాలకు ముఖ్యంగా ఎత్తైన ప్రాంతాలకు గొట్టాల ద్వారా నీటి సరఫరా తగ్గిపోయింది. కొన్ని మెరక ప్రాంతాలకు బూస్టరు పంపువున్నది. కాని విద్యుచ్ఛక్తి సరఫరా లేనపుడు ఆ పంపు కూడ పని చేయదు. బూస్టరు పంపువున్న మెరక ప్రాంతాలకు నీరు సరఫరా చేయవలసిన వేళలు ఉదయం 3-45 నుండి 7-00 గంటలవరకు మరల సాయంకాలం 5-00 నుండి 8-00 గంటలవరకు. మిగిలిన ప్రాంతాలకు ఉదయం 5-30 నుండి 7-30 గంటలవరకు, మరల సాయంకాలం 5-30 నుండి 8-30 గంటలవరకు నీరు సరఫరా చేయవలసివున్నది. కాని కావలసిన మొత్తం నీరు నదిలోని వనరునుండి పట్టణంలోనికి తెచ్చి, ఆ నీటిని మరల ఎత్తైన ప్రాంతాలకు పంపించవలసి వుంటుంది కనుక విద్యుచ్ఛక్తి కొరత కారణంగా నీటి సరఫరా వేళలను ఖచ్చితంగా అమలు పరచడం వీలుపడడం లేదు.

నీటికి ఇబ్బందిగా వున్న ప్రాంతాలలో మరికొన్ని గొట్టపు బావులను ఏర్పాటు చేయవలసిందిగా మునిసిపాలిటీకి సలహా ఇవ్వటం జరిగింది.

శ్రీ ఎన్.పి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు) :—గంగాధర నెల్లూరు స్కీమ్‌గురించి చెప్పారు. ఆవ ప్రణాళిక కాలంలో యిస్తామని యింతకుముందు ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు. అది వచ్చే ఉండాలని, త్వరగా చేసే అవకాశం వున్నదా? చిత్తూరు ప్రాంతాలలో బూస్టర్ పంపుతో వాటర్ సప్లయి చేస్తామని ఉదయము సాయంత్రము అని చెప్పారు. ఉదయం గంటో అరగంటో చేస్తున్నారు. చిత్తూరులో మామూలుగా చూసే వుంటారు పైన గొట్టాలు ఉండి పైన పంపులు ఉండడం కాదు. భూమిలోకే పైపు ఉంటుంది. నీళ్లలో ఉంటుంది. మురికి నీళ్ళలో ఉంటుంది. ఎప్పుడు నీరు వస్తుందో అప్పుడు ముంచుకోవాలి టాప్స్ ఎక్కడా లేని పరిస్థితి. ఏడున్నర లక్షల గాలన్స్ నీళ్ళు కావలసి ఉండగా 5 లక్షల గాలన్స్ నీరు వస్తున్నది అంటున్నారు. విద్యుచ్ఛక్తి కొరత కారణంగా చెబుతున్నారు. దానికి జనరేటర్ పెట్టుకొనే దానికి అవకాశం వున్నదా? లేదా? జనరేటర్ పెట్టుకొంటే ఎప్పుడూ సప్లయి చేసే అవకాశం ఉంటుంది. ఆ అవకాశం గురించి కూడ పరిశీలించమని కోరుతున్నాను.

10-40 a. m. శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి :—నేను ఇప్పుడే చెప్పాను. ఇది ఫస్టుగ్రేడ్ మునిసిపాలిటీ. అక్కడ పాపులేషన్, వారి అవసరాలు, ఇతర వివరాలు నేను మనవి చేశాను. దీనిని ఎట్లానయినా తీసుకోవాలనే ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కాని, మునిసిపాలిటీ ఆదాయం కూడా ఆలోచించవలసి ఉంటుంది. తప్పకుండా తీసుకుంటాము, అక్కడికి అవసరమైతే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును పంపిస్తాము.

శ్రీ ఎన్.పి. వెంకటేశ్వర చౌదరి :—నేను జనరేటర్ ఏర్పాటు చేయడం గురించి అడిగాను. వచ్చేది వేసవి కాలం, అక్కడ జనరేటర్ పెట్టకపోతే నీళ్ళు దొరకవు. అందుకు చర్య తీసుకోవాలి.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి :—తప్పకుండా పెట్టిస్తాను.

శ్రీ బి జ్ఞానప్రకాశం :—అధ్యక్షా, సౌత్ సెంట్రల్ రైల్వే గురించి తమ దృష్టికి తీసుకురావాలి. రెండు ట్రెయిన్స్ ఆగిపోయినవి. రాయలసీమ, గుంటూరు ఇతర ప్రాంతాలకు చాలా యిబ్బంది ఏర్పడింది. ఇవాళ జనరల్ మేనేజర్ వస్తున్నారు......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆ వివరాలు ఇవ్వండి, మినిస్టరు గారికి అందజేస్తాను. వారు రేపు సమాధానం చెబుతారు.

## Presentation of Petition

re: Grievances of the Girl Students of Urdu Arts College (Urdu Hall), Himayatnagar, Hyderabad.

سری سلطان صلاح الدین اویسی : جناب ڈپٹی اسپیکر صاحب اردو آرٹس کالج (اردو حال ہال) کی (۲۰) لڑکیوں نے درخواست دی ہے وہ میں آپ کی خدمت میں پیش کررہا ہوں -

Mr. Deputy Speaker:— I am referring it to the Petitions Committee.

(Mr. Speaker in the Chair)

## Papers Laid on the Table

re: (1) Amendment to Rule 36 (3) (c) of the A.P. Co-operative Societies Rules, 1964 issued in G. O. Ms. No. 180, F & A (Co-op. IV) Dept.

Sri B. Ramdev :-Sir, on behalf of the Minister for Co-operation, I beg to lay on the Table a copy of the amendment to rule 36 (3) (c) of the Andhra Pradesh Co-operative Societies Rule, 1964 issued in G.O. Ms. No. 180, Food and Agriculture (Coop.IV) Department, dated 19-3-1979 and published at Page 142 of the Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette, Issue No. 17, dated 10-5-1979 as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Co-operative Societies Act. 1964.

re: (2) Second Annual Report and Accounts on the Working of the A.P. Dairy Development Corporation Ltd, Hyderabad.

Sri B. Ramdev;—Sir, I beg to lay on the Table a copy of the Second Annual Report and Accounts on the working of the Andhra Pradesh Dairy Development Coporation Ltd. Hyderabad together with the Auditor's Report and the report of the Comptroller and Auditor General of India for the period ended 31-3-1976 in pursuance of section 619-A of the Companies Act, 1956.

Mr. Speaker :—Papers laid.

## Annual Financial statement (Budget) for 1980-81
## Voting of Demands for Grants
### Tribal Welfare,
### Social Welfare,
### Women and Child Welfare,
### Tourism.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :—అధ్యక్షా, హరిజన, గిరిజన, పేదవర్గాల సంక్షేమం బడ్జెటు, దానితోబాటుగా టూరిజం, స్త్రీ శిశు సంక్షేమం బడ్జెటు కూడ ప్రవేశపెట్టబడింది. ఇది ఎంతమందికి సంబంధించిన బడ్జెటు అంటే—ఆడవారు జనాభాలో దాదాపు సగం మంది—మూడు కోట్ల మంది వున్నారు ; పేదవారు రెండు వంతుల మంది వున్నారు. మొత్తం కలిపి సమాజంలో వున్న మూడు వంతుల మందికి సంబంధించిన డిమాండ్సు యివి. వీరికి సంబంధించి ప్రభుత్వం

చేసిన కేటాయింపులు గాని, చేపట్టిన స్కీమ్సు గాని చూస్తే యివి, ఈ ప్రజల కష్టాలు, నిష్టూరాలు శీఘ్ర సంక్షేమంలో పడేసేటట్లుగా లేవు. పైగా, యీ 10—15 ఏళ్ళుగా యీ ప్రభుత్వం చేపట్టిన స్కీమ్సు, వాటి అనుభవం చూస్తే యీ సంక్షేమ డిపార్టుమెంటు పెద్ద సంక్షోభంలో పడిపోయిందనే విషయం తేట తెల్లమవుతుంది. ఈ విషయం నేనే చెప్పడమే కాదు. పాలక పక్షానికి సంబంధించిన అనేక మంది సభ్యులు, స్వయం, ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకొచ్చి యీ సభ ముందు పెట్టడం జరిగింది. వారు అనేక మూలల సమస్యల లోకి వెళ్ళారు. ప్రభుత్వం తీసుకున్న స్కీమ్సు పేద ప్రజలకు అందడం లేదని ఖచ్చితంగా చెప్పి చెప్పారు. అయితే, దానికి ఎంతవరకు ఈ మంత్రులు, పరిపాలకులు, గుర్తించారనేదే ముఖ్యం. ఈ కేటాయింపులుగాని, మీ చేపట్టిన స్కీమ్స్ గాని చూస్తే వారు అదేమీ గమనించినట్లుగా కనబడడం లేదు. పేదవర్గాల ఓట్లతో పరిపాలనలోకి వచ్చారు. వారి భోజన కార్యక్రమాలే తీసుకుంటున్నారు తప్ప, వాస్తవంగా పేదవర్గాల అభివృద్ధి పరిస్థితిని బాగుచేసే కార్యక్రమం మాత్రం వీరు చేపట్టినట్లుగా ఏ ఒక్కటి చూస్తే కనబడటం లేదు. దళిత వర్గాలను బాగుచేయ్యాలంటే—ఒకటే మార్గం—వారిని ఆర్థికంగా స్వతంత్రులను చెయ్యడం. ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈనాడు సమాజంలో ఆర్థికంగా పెత్తనం చెయ్యగలిగిన భూస్వాములు, పెట్టుబడిదారులే యీ మొత్తం పేద వర్గాలను దోచుకుంటున్నారు. వారి నుంచి విముక్తి చెయ్యడానికి మీరు తీసుకుంటున్న కార్యక్రమమేమిటి? 'పడి మేలపు దొరను గొలిచి మిడుకుట కంటెన్' అని ఎప్పుడో ఒక సూత్రం చెప్పారు. ఈనాటికీ అది మనం అమలు చేయవలసిన పరిస్థితే వున్నది. ఈనాటికీ గ్రామంలో పేదలు, ముఖ్యంగా హరిజన జీవితాలు ఎవరి గుప్పట్లో ఉన్నవి? అక్కడ వున్న పెద్దపెద్ద భూస్వాముల చేతుల్లో ఉన్నాయి. వారెంత కూలి నిర్ణయిస్తే అంతే రేటు. వారు ఏ టైము నిర్ణయిస్తే అదే. ఇంకా అదే బానిసత్వం నడుస్తున్నది మీ ముందు అనేక ఉదాహరణలు పెట్టాము. అనేక విషయాలు చెప్పాము, ముఖ్యమైన విషయాలను గమనించకుండా, ఏ చట్టాలు చేసినా ఉపయోగం లేదు, చేసిన కేటాయింపులు వారికి అందవు. ప్రజలు తమ కోర్కెల సాధనకు పూనుకోకుండా మీరు లేనిపోని అనేక ఆశలు కల్పిస్తున్నారు. ఆశలు చూపి, మీరు పదవులలో కొనసాగడానికి మాత్రం అవి వుపయోగపడుతున్నాయి తప్ప సమస్యల నిజమైన పరిష్కారానికి మాత్రం కాదు. పెద్ద పెద్ద వాగ్దానాలు చేసి, ప్రకటనలు చేసి వారిని జోకొడుతున్నారు. ఇవాళ
10-50 a.m. యీ బడ్జెట్ చూస్తే, పేదలకు, వ్యవసాయ కూలీలకు, హరిజనులకు భూమి యివ్వడానికి మీరు ఏమి కృషి చెయ్యబోతున్నారో ఇందులో ఏమీ లేదు. కనీసం యీ వర్గం ప్రజలు చైతన్యవంతులై తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి, ఉపాధి సంపాదించుకోవడానికి, తమను తాము యీ దోపిడి నుంచి రక్షించుకోవడానికి పురికొల్పే కార్యక్రమమేది మీరు కల్పించలేదు. అటువంటి విశ్వాసం మీరే కలిగిలేరు. అందువల్లనే వాగ్దానాలు మాత్రమే చేసి ఆచరణలోనికి వెళ్ళకుండా తప్పుకుంటున్నారు. అనేక సమయాలలో మీరిచ్చిన

వాగ్దానాలను పట్టుకుని, చేసిన చట్టాలను పట్టుకుని, వాటి పరిధులలోనే అనేక సందర్భాలలో పల్లెలలోని ప్రజలు, పట్టణాలలోని హరిజనులు, స్టూడెంట్లు వగైరాలు తమకు వచ్చే చట్టబద్ధమైన హక్కులు రక్షించుకోడానికి అడగడానికి ముందుకువచ్చినప్పుడు ప్రభుత్వంతీసుకున్న వైఖరి ఏమిటో మంత్రులు గుర్తు చేసుకోవాలని చెబుతున్నాను. సంక్షేమ కార్యక్రమాలలో ప్రధానంగా తీసుకుంటే ఎంతోకొంత అందచేయగలిగింది విద్యా సౌకర్యాలు, హాస్టలు సౌకర్యాలు. హైదరాబాదు నగరంలోని హరిజన హాస్టల్సులోని పిల్లలు ఒకసారి సమ్మె చేసారు. తమకు పాకెట్ మనీ ఇవ్వాలని మెస్ ఛార్జీలు పెంచాలని వారు డిమాండు చేసారు. ఆ సందర్భంలో అధికారులు నిర్వహించిన పాత్ర, మీరు నిర్వహించిన పాత్ర ఏమిటి, అనేది చూడండి. మొత్తం హాస్టల్సులోని పిల్లలను బైటకు గెంటివేసి లాఠీ ఛార్జి చేసి ఊరి బైట వదిలిపెట్టి వారిపై నిర్బంధాలు కొనసాగించలేదా ? మొత్తం రాష్ట్రంలో ఇదే జరుగుతోంది. పల్లెలలో భూస్వాముల చేతి క్రింద పని చేస్తున్న వ్యవసాయ కూలీలు ఒక పావలా పెంచాలని కాని ఒక సేరు వడ్లు పెంచాలని కాని అడిగితే మీ పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం నిర్బంధ విధానాన్ని ప్రవేశపెట్టి అత్యాచారాలు కొనసాగిస్తే వారు తమ డిమాండ్లను కూడా వదులుకోడానికి సిద్ధపడుతున్నారు. అటువంటి పరిస్థితి ఏర్పడేట్లా చేస్తున్నారు. ఏ సందర్భంలోను అధికారులు వెళ్ళి వ్యవసాయ కూలీల సమస్యలను వారికి అనుకూలంగాను చట్టబద్ధంగా వారు చేసిన చట్టాల ప్రకారం ఐనా అమలు జరిపించిన ఉదాహరణలు లేవు ఇట్టి పరిస్థితులలో ఆ వర్గాలను సంరక్షిస్తారని కాని వారి సంక్షేమంకోసం కృషిచేస్తారు కాని ప్రజలుఆశించాలంటే ఏవిధంగా ఆశించగలరు? మరికొంత కాలం ఆశించవచ్చునేమో. ప్రధానమైన స్థానాల్లో ఉండి మంత్రులు చెబుతున్నమాటలుబట్టి ఇందిరాగాంధీపై ఉన్న భక్తివల్ల ప్రజలు మరికొంత కాలం నమ్మితేనమ్మవచ్చును. అయితే కాని ఆచరణలో అమలుచేయడం వారివల్ల కాదని చెబుతున్నాను. కొద్ది రోజులలోనే ప్రజల భ్రమలు కూడా తొలగిపోతాయని చెబుతున్నాను. హరిజనులకు దేవుని ఈనాం భూములు ఇస్తాం అన్నారు. దేవుని ఈనాం భూములు, బినామీ భూములు పంచితే మన సంక్షేమ కార్యక్రమంలో ఒక ప్రధాన భాగం పూర్తి అయి ఉండేది. మాటలు మాత్రం చెబుతూంటారు. తుంగతుర్తిలో 40 ఎకరాల భూమి, రేగడి భూమి, మంచి భూమి దేవునికి ఉంది. ఆ భూమికై 200 మంది హరిజన కుటుంబాలు దరఖాస్తు పెట్టుకుని స్టేటు లెవెలులో అధికారుల వద్దకు వచ్చి ప్రయత్నాలు చేసారు. ఇక్కడ మార్గం లేకపోతే అక్కడకు పోయి జెండాలు పాతడం, కావాలని అడగడం, దేవుని కమిటీకి అప్లికేషను పెట్టడం జరిగింది. అక్కడి అధికారులు కౌసల్యాదేవి వదిలి పెడితే మీకు ఇస్తాం అన్నారు: ఆమెకు మూడు ఊళ్ళలో కొన్ని వేల ఎకరాలు ఉన్నాయి. పెద్ద భూస్వామి. ఆమె ఈ భూమిని వదలకుండా దేవునికి ఏ మాత్రం ఈనాం కట్టకుండా ఆమే దీనిని అనుభవిస్తున్నది. అక్కడ పోలీసు స్టేషను కూడా ఉంది. మాటి మాటికి హరిజనుల వద్దకు పోలీసులు వెళ్లి ఆ భూమి మీదకు వెళ్ళారంటే మీ వీపులు

చింతపండు క్రింద అవుతాయని హెచ్చరిక చేస్తూ ఉంటారు. కలెక్టరు మాత్రం ఏమీ చర్య తీసుకోడం లేదు. దీనిని బట్టి ఏమి తేల్చుకోవాలి. మిగులు భూమిని పంచే కార్యక్రమం ఎక్కడైనా అమలుచేస్తారని అనుకోడానికివీలుందా? అటువంటి ఆశ ఎవరికైనా కలిగే అవకాశం ఉందా? అనేక సమస్యలను మన సభ ముందు అనేక మంది గౌరవ సభ్యులు తీసుకువచ్చారు. 1972వ సంవత్సరంలో పరిపాలనా కాలంలో వెంటనే ఇండ్ల స్థలాలు ఇస్తాం, ఇండ్లు కడతామని పదే పదే చెప్పారు. ఒక్క ఊరికైనా అటువంటిది జరుగలేదని మా జిల్లా శాసన సభ్యుడు పాపయ్యగారే తెలియచేసారు. వాస్తవంచెప్పినందుకు వారికి నా ధన్యవాదాలు. మంత్రిగారు సమాధానంచెప్పడానికి ప్రయత్నం చేయవచ్చు. బడ్జెటులో ఉపోద్ఘాతంలో కూడా చెప్పారు కదా. అది కదా చేయవలసింది. మీరు తీసుకున్న మేరకైనా జనానికి అందచేయడానికి ప్రయత్నం చేయాలి కదా. భూములు ఇచ్చి, ఇండ్ల వసతి కలిగించి, ఉపాధికల్పన కలిగించి, వారికి సంక్షేమం కలిగిస్తేనే నిజమైన సంక్షేమం అవుతుందికాని ఏవో కొన్ని దాన ధర్మాలవల్ల కాదు. దురదృష్టం ఏమిటంటే—ఈ వాగ్దానాలను నమ్మి ప్రజలు ఈ రోజున ఏ పరిస్థితులలో ఉన్నారంటే నేను మాల వాణ్ణి, నేనుమాదిగవాణ్ణి, నేనుహరిజనుణ్ణి, నేనుగిరిజనుణ్ణి, నాకు ఎందుకు సహాయం చేయరుఅని అధికారులచుట్టూ చెప్పులుఅరిగేట్లు—వీరికి చెప్పులుండవు కనుక కాళ్లు అరిగేట్లు—తిరుగుతున్నారు. వారికి ఒక్క పైసా ఐనా సహాయం దొరుకుతుందా అంటే లేదు. మీరు తీసుకున్న ఈ కార్యక్రమమైనా మీరు మరొక సారి పరిశీలించి సంక్షేమంజరిగేపద్ధతిలో దీనిని నడపాలని అటువంటి ఆశాభావం బడ్జెటులో ఎక్కడా కనపడడం లేదని చెబుతున్నాను. అటువంటి డైరక్షన్, దృక్పథం బడ్జెటులో కల్పించకపోతే ఒక్క అధికారులవల్ల కూడా కాదు. కేవలం నినాదాలతో బ్రతుకాలంటే ఎంతో కాలం సాగదు. ఇండ్ల కప్పులు గురించి రెండు లక్షలు కట్టించినామని అన్నారు. గాలికి అవి లేచిపోయినప్పటికి, వానకు తడిసిపోయినప్పటికి, అవి ఏవో చేసాం అన్నారు. వచ్చేసంవత్సరం అవే నాలుగులక్షలు కట్టించబోతున్నామని చెప్పారు. రెండులక్షలు కట్టించడానికి దాదాపు ఐదుకోట్లు ఖర్చుఐనది. అది ఎక్కడనుంచివచ్చింది? పనికి-ఆహారం కార్యక్రమంక్రింద వచ్చింది. కేంద్రంలో జనతా ప్రభుత్వం ఉన్నప్పుడు మన రాష్ట్రానికి ఇచ్చింది అది. ఇచ్చింది కనుకనే చేయగలిగారు. అది కాక మీరు ఇచ్చింది ఏమైనా ఉందా? అటువంటిదేదీ కనపడడం లేదు. ఈ సంవత్సరం ఆ విధంగా అందుతుందా అనేది సమస్య. అదనంగా ఇండ్లు కట్టిస్తామని చెబుతున్నారు. అదనంగా కేటాయించిన డబ్బు బడ్జెటులో కనపడదు. మూడు లక్షలు మాత్రమే కేటాయించారు ఎక్కువ ఇండ్లు మీరు ఎట్లా కట్టించ గలుగుతారు? కేంద్రంలో జనతా ప్రభుత్వం ఉండగా దాదాపు 100 కోట్లు అన్ని రాష్ట్రాలకు విడుదల చేసింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 100 కోట్లు తగ్గించబోతున్నామని చెప్పారు. తగ్గించిన బడ్జెటులో మీ పాలు ఎంత? మీకు ప్రత్యేకమైన కోటా ఏమైనా, ఇందిరా గాంధీ గారు ఆంధ్రప్రదేశ్ అంటే అభిమానంతో, ఎక్కువగా ఇచ్చారా? ఇందులో మాత్రం చూపించలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు ఎంతో ఇందులో చూపకుండా ఏవో అంకెలు వేసినప్పటికి దానికి కట్టుబడి ఉండవలసిన

బాధ్యత లేదంటారా ? ఈ విధంగా దగా చేయడమేనా మీ ఉద్దేశం ? ప్రవేటు హాస్టల్సు కంటె ప్రభుత్వ హాస్టల్సు చాలా హీనంగా ఉన్నాయనేది అందరూ చూస్తున్న విషయం. కళ్లకు కనిపించే విషయం. వారికిచ్చే వసతులు చాలా కొద్ది, పదవ క్లాసు వరకు గతంలో వారికి రు. 50లు చొప్పున ఇచ్చేవారు. 10-15 రూపాయలు ప్రాథమిక విద్యకు ఉండే హాస్టల్సులో ఇస్తున్నాము. ఇది ఎట్లా సరిపోతుంది ? హాస్టల్సులోని పిల్లలు కడుపు నిండా తిండి తినడానికి ఉండదు. నేను సూర్యాపేట హాస్టలులో కళ్లారా చూచాను. అక్కడ కొలిచి పెట్టే తిండి చాలక వేరే అన్నం వండుకుని తినవలసిందే కడుపు నిండాలంటే.

సూర్యాపేట హాస్టల్ పిల్లలు అన్నము తీసుకొని ఒక రోజున ప్రదర్శన 11-00 a. m.
కూడా చేశారు. దానిపైన ప్రభుత్వము ఏమైనాకదిలిందా? చర్యతీసుకొన్నారా? ఈనాటికైనా కడుపునిండా అన్నము పెట్టే పద్ధతిని అనుసరిస్తున్నారా? చర్య తీసుకోనపుడు ప్రభుత్వం కల్పించే అదనపు సౌకర్యాలు ఎటువంటివి? కొండ నాలుకకు మందు వేస్తే మామూలు నాలుక ఊడిపోయిందన్నట్లు మామూలుగా జరుగుతున్న సౌకర్యాలు కూడ గుండుసున్న అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. ఈ పరిస్థితులలో వారి సంక్షేమం ఎట్లా సాగుతుంది. గత సంవత్సరం 100 కొత్త హాస్టల్స్ పెడతామన్నారు. ఎక్కడ పెట్టారో కన్పించడంలేదు. ఎక్కడ చూసినా అదనంగా హాస్టల్స్ లేవు. నా నియోజకవర్గములో 10 హాస్టల్స్ పెట్టాలని ప్రపోజ్ చేస్తే ఎట్లాగూ రావని 2 మాత్రమే కోరాను. తుంగతుర్తి తాలూకాలో ఒకటి, నూతనకల్లు హైస్కూలు సెంటరులో ఒక హాస్టల్ పెట్టాలని కోరాను. దానికి ఏరకమైన జవాబులేదు, చర్య తీసుకోవలేదు. హాస్టలు లేదు. ఆ 100 హాస్టల్స్ మంత్రులు తమ తమ నియోజకవర్గాలలో పంపకము చేసుకొన్నారా? అయితే శాసన సభ్యులను ఏమి చేయదలచుకొన్నారు? రంగారెడ్డి జిల్లాలో పెట్టారని నిన్న తెలియచేయబడింది. అక్కడే అన్ని హాస్టల్స్ యిచ్చారనుకోను. అక్కడ కొంత యిచ్చి మిగతా హాస్టల్స్ ఎగవేస్తే ఇది రాష్ట్రానికి సంబంధించిన డిమాండా? లేక రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన డిమాండా అని అడుగుతున్నాను. ఇళ్ళ స్థలాలు. సమితిలో 70 గ్రామాలుంటే 35 గ్రామాలవారు స్థలాలకోసము దరఖాస్తులు పెట్టుకొని 2 సంవత్సరాలనుంచి తిరుగుతూవుంటే ఏమీ సమాధానము చెప్పలేని స్థితిలో వున్నాము. భూస్వాములు అప్పగించనిదే ఏమీ చేయడానికి లేదని అధికారులు విచారణ కూడ మానివేసి ఊరుకొన్నారు. మొన్న పార్లమెంటు ఎన్నికల ముందు ఒక ఆర్డరు వచ్చినట్లు తెలిసినది. స్టేటు గెజిట్‌లో ప్రకటించకున్నాసరే అక్వైరు చేయడానికి ప్రయత్నం చేయవచ్చును అన్నారు. గతములో గెజిట్‌లో ప్రకటించిన స్థలాలను ఆక్రమించుకోవచ్చును అన్నారు. గుంటూరు జిల్లా కలెక్టరు ఒక మాట అడిగారు. ఒక్కొక్క జిల్లాకు సుమారు 4 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఒక జిల్లాకే 4 కోట్లు అవసరమైతే మొత్తము రాష్ట్రము మొత్తము మీద ఎంత డబ్బు ఖర్చు అవుతుంది. ఇంత డబ్బు యిచ్చి స్థలాలు తీసుకొనవచ్చునా అవి తిరిగి ప్రభుత్వానికి వ్రాశారు. కాగితాలమీదనే యింకా నడుస్తున్నది తప్ప ఆచరణలో లేదు.

గవర్నమెంటు యిళ్ళ స్థలాలకిచ్చిన 7 కోట్లు ఎంతమాత్రమూ సరిపోదు. అక్కడున్న భూస్వాములు భూమి యివ్వరు పేద వారికి స్థలము యివ్వాలంటే ఒక సూచన. గెజిట్‌లో ప్రకటించిన అన్ని భూములను తీసుకొని వెంటనే పేద వారికి యిచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలి భూమిని తీసుకొన్నప్పుడు భూస్వామికి వాయిదాల పద్ధతిపైన యిస్తారా ఎట్లా యిస్తారా అనేది ప్రభుత్వం ఆలోచించి చేయాలి. గెజిట్‌లో ప్రకటించిన అన్ని స్థలాలను యివ్వడానికి పూనుకొంటే ఏదో కొంతయినా ఈ సమస్య పరిష్కారమవుతుంది. హాస్టల్స్ విషయము. గుంటూరులో హాస్టల్ వుంది దానిలో కాలేజీ పిల్లలు 100 మంది, హైస్కూల్ పిల్లలు 200 మంది పెట్టారు. నీరు ఒక గంట మాత్రం యిస్తారు. బాలుర హాస్టల్. వారు స్నానము చేయడానికి నీరు లేక ఊరి బయటకు పోయి స్నానం చేసి వస్తున్నారు కేరళలో కాలేజీ పిల్లలకు సంవత్సరానికి బట్టలకోసము రూ. 150 లు యిస్తున్నారు మన దగ్గర రూ. 50 లో ఎంతో యిస్తున్నట్లు వుంది. హైస్కూలు పిల్లలకు కూడ వారు యిస్తున్నారు. మన దగ్గర పోకెట్ మనీకోసము కొట్లాట జరుగుతున్నది. ఏవిధమైన పరిష్కారం కాలేదు ఆ మధ్య కాన్సిల్ చేసి కొంత తరువాత పెంచారనుకోండి. బట్టలకు కూడ డబ్బు యిచ్చి చదువు నేర్పాలని మనవిచేస్తున్నాను. హాస్టల్స్‌లో ప్రవేశానికి ఎన్ని దరఖాస్తులు వస్తే అంతమందిని పూర్తిగా తీసుకోవాలి నేను 10 మంది పిల్లలను చేర్చుకోవాలని ఉత్తరం వ్రాశాను హాస్టల్‌లో సీటు దొరకలేదు. నల్గొండ హాస్టల్‌లో 100 సీట్లు వున్నాయి. హాస్టల్‌లో వుండే పిల్లలకన్న బయట వుండి చదువుకొనే పిల్లలు 4 రెట్లు ఎక్కువ వున్నారు. అందువల్ల హాస్టల్ అడ్మిషన్‌కి వచ్చిన దరఖాస్తుదారులందరిని తీసుకొనే విధానం అనుసరించాలని కోరుతున్నాను. తునికాకు కోత కూలీలకు కనీసము 10 పైసలవరకు పెంచాలని ఎస్టిమేట్స్ కమిటీ చేసిన సిఫార్సును అమలుచేయాలని మనవిచేస్తున్నాను. అడవులనుంచి గిరిజనులు సేకరించే సంపద మార్కెట్‌కి అందించేటపుడు దగా జరుగుతున్నది. ఓపెన్ మార్కెట్టుతో అమ్ముకోనివ్వడం లేదు. ప్రభుత్వం ఏర్పరచిన కార్పొరేషన్ సరియైన ధర యివ్వడం లేదు. మార్కెట్టు రేటు తప్పనిసరిగా యివ్వాలని కోరుతున్నాను. గిరిజనులకు గిరిజన కార్పొరేషన్‌వారు గతములో అప్పు ఇచ్చారు రూ. 500 ల అప్పువరకు మాఫీ చేయాలి. వాటిపైన వడ్డీని బలవంతముగా వసూలు చేయడానికి అధికారులు పూనుకొంటున్నారు అందువల్ల వాటిని మాఫీ చేయాలని కోరుతున్నాను. మాఫీ చేస్తే వారికి కొంత మేలు జరుగుతుంది. గిరిజనుల పేరుతో యితరులు కాజేసిన అప్పులున్నాయి. ఒక ప్రత్యేకమైన అధికారిని నియమించి పరిశీలన జరిపించి వారికి న్యాయము జరిగే విధంగా చేయాలి. అడవులలో నివసించే గిరిజనులకు ఇళ్ళ స్థలాలు అవసరము. వారికి ఇళ్ళ స్థలాలకోసం రిజర్వ్ ఫారెస్టుకి కేటాయించాలి. మైదానపు ప్రాంతాలలోని లంబాడీలను నిర్లక్ష్యము చేస్తున్నారు. వారికి ఏవిధమైన సౌకర్యాలను కల్గించడంలేదు. వారి దగ్గరకు వెళ్ళే నాథుడు లేదు. వారి సంక్షేమము చూసే వారు లేరు. లంబాడీ స్త్రీలు వారి దుస్తులను మార్చుకొని

నాగరికముగా దుస్తులు కట్టుకొనడానికి సిద్ధపడుతున్నారు. వారికి చేనేత సహకార సంఘాలనుంచి బట్టలు సరఫరా చేయాలని అనేకమంది దరఖాస్తులు పెట్టుకొన్నారు. మా మిర్యాలగూడ ప్రాంతములో 20 వేలమంది లంబాడీలు వున్నారు. సూర్యాపేట ప్రాంతములో 10 వేల మంది లంబాడీలు వున్నారు. వారి సంక్షేమం విషయంలో ట్రైబల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు నిర్లక్ష్యము చేస్తున్నది. వారికేమీ వృత్తి లేదు. సరిపడ్డ భూమి లేదు. బోరేలు, గోనె సంచులు తయారుచేయడానికి జనుమును సప్లయి చేసి ఎక్కువ జనాభావున్న చోట కేంద్రాలను పెట్టాలని కోరుతున్నాను. ఆశ్రమ పాఠశాలలు కొన్ని చోట్ల మంజూరు చేశారు. కాని అక్కడ టీచర్లు లేరు. చదువు సాగడములేదు. ట్రైబల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు నిద్రపోతున్నదా ? సరుకు లేదా, సరుకు వుంటే ప్రక్కకు పెట్టి నిద్రపోతున్నారా ? కుంభకర్ణుని నిద్ర నుంచి లేచి గిరిజన సంక్షేమం కోసము అవసరమైన కార్యక్రమాలను అమలుచేయాలని మనవి చేస్తున్నాను.

11.10 a.m.

ఇక స్త్రీలకు సంబంధించిన విషయం చెబుతాను. మీరప్పుడే బెల్ కొడుతున్నారు. టైమ్ లేదంటున్నారు. ఇక్కడా మాకు టైమ్ వుండటం లేదు. జనాభాలో సగం మంది ఆడవారం. ఈ సగం మంది కట్టకట్టుకొని ఇందిరా గాంధికి ఓట్లు వేశారు. ఈ ప్రభుత్వానికి ఓటు వేశారని చెప్పే ధైర్యం నాకు లేదు. ఇందిరాగాంధికి వేశారు. ఆ ఓట్లన్ని ఢిల్లీకి పార్సిల్ చేసి పంపారేమో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి బాధ్యత లేదనుకుంటున్నారేమో, స్త్రీలకు చేయవలసిన మేలు కొంతయినా చేయకపోతే వారు క్షమించరు. మార్క్స్ మాటల్లో చెప్పాలంటే కుటుంబంలో స్త్రీ కార్మిక వర్గానికి ప్రతినిధిగా పని చేస్తుంటే పురుషుడు పెత్తందారీ వర్గానికి ప్రతినిధిగా వున్నాడు. ఇది సమాజంలో కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నది. ఈ హౌస్‌లో స్త్రీ ప్రతినిధుల పరిస్థితి కూడా అట్లాగేవుంది. బయట వున్నవారు ఢిల్లీలో స్త్రీ పెత్తనం చేస్తున్నా ఇక్కడ మనకు అతీగతీ లేదు. వున్నవారు మాట్లాడలేకుండా వున్నారని అనుకుంటున్నారు. మగవారి పెత్తనం క్రింద మగవారి దోపిడిల క్రింద మగవారు అన్నందుకు కోపం వద్దండీ ఇంట్లో రెక్కల కష్టం మగవారు దోచుకుంటున్నారు. బయట రెక్కల కష్టం పెట్టుబడిదారులు, భూస్వాములు దోచుకొంటున్నారు. మాగతి ఏమిటి మేము ఎందుకు చదువుకోకూడదు. మేము ఎందుకు ఎం.పి.లుగా వుండకూడదు. మీకిచ్చిన పెత్తనాన్ని మేమెందుకు ఉపయోగించుకోకూడదని అడుగుతున్నాము. ఈ డిమాండు మీద మాట్లాడండి అని నేను తోటి సభ్యురాండ్రను కోరాను. ఏమీ మాట్లాడి ఏమి ప్రయోజనం అనే వాతావరణం ఇక్కడ ఎందుకు కల్గిందని అడుగుతున్నాను. రాష్ట్ర ఎసెంబ్లీలోనే మేము అడిగిన హక్కులు మాకు ఇవ్వనప్పుడు ఇక దేశంలో ఏమి చేస్తారని ఆశించాలి ?

మంత్రిగారికి ఒక్క టూరిజం శాఖ పనికి వస్తుందేమో ఆమెకు స్త్రీ సంక్షేమశాఖ కూడా కలిపి ఇచ్చారు. ఆమె స్పెషల్ బస్సులు తెచ్చి దేశం అంతా టూర్ చేయమంటే చేసుంది, విదేశాలకు పొమ్మంటే పోతుంది, ఈ దేశం

లోని స్త్రీల సమస్యలను ఆమె పట్టించుకొనే పరిస్థితిలో లేదు. దేశాన్ని అందంగా చూపాలి అనే కోర్కెతప్ప మహిళా భాగం కూడా నా క్రింద వుంది' ఆ ప్రధానమైన బాధ్యతను కూడా నేను నెరవేర్చాలి అన్న ఆలోచన ఆమె కోల్పోయింది. నేను ఒక మాట అడుగుతున్నాను. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఆమె ఏ జిల్లాకైనా వచ్చిందా? ఏ గ్రామానికైనా వచ్చి ఒక మహిళామండలిని చూసిందా, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలు చూసిందా, ఏ సమితికి అయినా హాజరు అయిందా....

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— వచ్చిందా, చూసిందా అని మాట్లాడటం గౌరవంగా లేనట్లు నేను భావిస్తున్నాను. వారికి జ్వరము వచ్చి వెళ్ళిపోయారు. మంత్రిగారు ఇక్కడ లేనప్పుడు వారి గురించి వచ్చిందా, చేసిందా చూసిందా అని ఈ భాషలో మాట్లాడటము మంచిది కాదేమోనను కుంటున్నాను.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం:— వచ్చిందా అనే పదాన్ని మేము గౌరవ ప్రదంగానే వాడుకొంటాము. వచ్చారు అని అనటానికి నాకు ఆక్షేపణ లేదు. ఆమెను విమర్శించటానికి మాత్రం కాదు. ఇది 8 కోట్ల స్త్రీలకు సంబంధించిన సమస్య. వారికి సంబంధించిన కార్యక్రమాలు ఏవీ జరగకపోతే మంత్రిని కదలండి అని అడిగే హక్కు వుందనే విషయాన్ని తెలియచేస్తున్నాను. గ్రామాలలో వున్న స్త్రీల పరిస్థితి, అట్టడుగున పడివున్న స్త్రీల పరిస్థితి ఎలా వున్నదో ఆమె వూహించివుండరు. ఆమెకు వారి జీవితంతో సంబంధము వుండి వుండదు. కనుక స్త్రీ సంక్షేమానికి ప్రత్యేకంగా వేరే మంత్రిని వేయాలని కోరుతున్నాను.

(మిస్టర్ డిప్యూటి స్పీకర్ ఇన్ ది చైర్)

రెండు సంవత్సరాల నుండి కార్యక్రమాలు స్థంభించిపోయాయి. మహిళా సంవత్సరము వచ్చింది, పిల్లల సంవత్సరము వచ్చింది. ఆ సందర్భంగా కొన్ని పనులు చేశామని చెప్పవచ్చు కాని వాస్తవంగా చూస్తే జరిగింది కొద్ది మాత్రమే. అది కూడా పట్టణాలలో మాత్రమే జరిగింది. గ్రామాలలో జరగాలంటే తాలూకా కేంద్రాలలో మహిళా ప్రతినిధులతో కమిటీలు వేసి ఎప్పటికప్పుడు రెవ్యూ చేసేటట్లు వుండాలని సలహా ఇస్తున్నాను. వరకట్న నిషేధం చట్టము అమలులోనికి రావాలంటే ఆస్థి హక్కును గుర్తించాలి. ఇది కేంద్ర ప్రభుత్వము చేయవలసిన బాధ్యత, అని మనము తప్పుకోరాదు. మేము పోయిన సమావేశములో ఒక అనధికార తీర్మానము పెట్టాము. అది చివరి రోజున వచ్చింది. తిరిగి ఈ సమావేశములో వస్తుందని అనుకొన్నాము. అయినా రాలేదు. దానిని కేంద్రానికి రిఫర్ చేసి సరయిన చర్యలు తీసికొనేట్లు చేయాలి. వివాహ వ్యవస్థలో కొన్ని మార్పులు రావాలి. గ్రామాలలో కుల పెద్దల దౌర్జన్యాలు ఎక్కువవుతున్నాయి. ముఖ్యంగా స్త్రీలపై తప్పు వేసి దండనలు వేయటము జరుగుతున్నది. అటువంటి దురాచారాలు మాన్పించాలి. తాలూకా కేంద్రాలలో అంతర్వర్ణ వివాహాలు చేసుకొన్నా, వర్ణవివాహాలు చేసుకొన్న రిజిష్టరు

చేసుకొనే కేంద్రాలు ఏర్పాటు చేయాలి. అప్పుడే స్త్రీల దగలు తప్పి న్యాయము జరగే అవకాశము ఉంది. గ్రామాలలో పిల్లలకు పొలియో ఇంజక్షన్ ఇప్పించాలి మొబైల్ వాన్స్ ద్వారా వైద్య సదుపాయాలు కలుగ చేయాలి. పౌష్టికాహారం లోపించి పిల్లలు జబ్బున పడుతున్నారు కనుక వారికి విటమిన్ టాబ్లెట్స్ ఇవ్వాలి. పాల కేంద్రాలు ఏర్పాటు చేయాలి. స్త్రీలకు మరుగు దొడ్లు పంచాయితీల ద్వారానైనా ఏర్పాటు చేయించాలని కోరుతూ సెలవు తీసికుంటున్నాను.

శ్రీ కె వి ఆర్.ఎస్. పద్మనాభరాజు:— అధ్యక్షా, ఈ డిమాండ్సుపై చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ట్రైబల్ వెల్ ఫేర్ పై ముగ్గురు నలుగురు సభ్యులు సలహాలు అందచేశారు. ఈ రాష్ట్రంలో 22 లక్షల 24 వేల గిరిజన కుటుంబాలు వున్నాయి. వారి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్రప్రభుత్వము కాని, మన ప్రియతమ నాయకురాలు ఇందిరాగాంధీ ప్రభుత్వం కాని ఎన్నో కార్యక్రమాలు తీసికొంటుందనే విశ్వాసం మాకు వుంది. గౌరవ సభ్యులు వారికి కేటాయించిన బడ్జెటు చాలటం లేదని చెప్పారు. 1977-78 లో 18 లక్షల 48 వేల రూపాయలు వుంటే 80-81 లో 17 కోట్ల 25 లక్షలకు 11-20 a. m. పెంచటం జరిగింది. దానికొరకు మనకువున్నటువంటిఆర్థికవనరులను చూచుకుంటూ బడ్జెటును యింక్రీజ్ చేసుకుంటూ వస్తున్నాము. తగ్గించుకుంటూ వస్తున్నామను కోవడం మంచి అభిప్రాయం కాదని మనవి చేస్తున్నాను. ఆ విధంగా ట్రైబల్ వెల్ఫేరు డిపార్టుమెంటుకు సంబంధించిన యితర డిపార్టుమెంట్ల యినిస్టిట్యూషనల్ ఫైనాన్సెస్‌ను కలుపుకుంటే 1980-81 లో 35 కోట్ల 83 లక్షలు డెవలప్ మెంటల్ యాక్టివిటిస్‌లో ఖర్చు పెట్టాము. ట్రైబల్ ఏరియాస్‌లో ఐ. టి. ఎ. స్కీము వున్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఆ రకంగా 1980-81 లో 20 కోట్ల 75 లక్షలు ఖర్చు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాము. అంతేగాకుండా కొన్ని కొత్త స్కీమ్సు తీసుకొని-మోడిఫైడ్ డెవలప్ మెంటు ఏరియాస్ ఎప్రోచ్ మెంటు స్కీము అని - 40 లక్షల 10 వేలు ఖర్చు పెట్టాలని నిర్ణయంతీసు కున్నాము. నిన్న ప్రశ్నల సందర్భములో చెప్పాను. 70 పాకెట్సు వరకు కూడ కేంద్ర ప్రభుత్వము యిచ్చిన నార్మ్స్ ప్రకారం తీసుకువచ్చాము. మైనరు యిరిగేషన్‌ను డెవలప్ చేసినప్పుడే గిరిజన ప్రాంతం అనేక విధాల అభివృద్ధి చెందు తుందనే అభిప్రాయం వుంది. ఆ విధంగా చూచుకున్నప్పుడు సుమారు 2 కోట్ల 60 లక్షలు యిదివరకు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం కోటి 50 లక్షలవరకు ఖర్చు పెట్టి మిగతా వున్నటువంటి మైనరు యిరిగేషను చిన్న చిన్న స్కీమ్సు 40, 50, 70 వేలకు అడ్డగట్లు కట్టి తద్వారా తీసుకువెడితే ఉపయోగం జరుగు తుందని-50 ఎకరాలకు, వంద ఎకరాలకు — ఆ కార్యక్రమం చురుకుగా తీసుకుని పోతున్నామని మీ ద్వారా మనవి చేస్తున్నాను. కమ్యూనికేషన్సు డెవలప్ చేసుకున్నప్పుడే యింటీరియర్ పాకెట్సుకు వెళ్ళడానికి వీలుంటుందని, రహదార్ల సౌకర్యంవున్నప్పుడే అనేకరకాల ముందుకు పోవడానికి వీలుంటుందనేవుద్దేశముతో

ఆ విషయానికి సంబంధించి బడ్జెటులో యింక్రీజ్ చేసుకుంటూ పోతున్నాము. ఆ విధంగా చూచుకుంటే యీ సంవత్సరం ఒక కోటి 25 లక్షలు ఖర్చు పెట్టడానికి నిర్ణయం చేసుకున్నాము. ఇదివరకు సుమారు రెండు కోట్ల 60 లక్షలు ఖర్చు పెట్టాము. ఇంతవరకు 4,477 కి. మీటర్ల రహదారులు ఏర్పాటు చేశాము ; మొత్తం ఏజన్సీ ప్రాంతంలో. ఇంకా ఫైనాన్షియల్ సోర్సెస్ వీలుంటే యింక్రీజ్ చేసుకుంటూ రహదారుల సౌకర్యాలు ఎక్కువచేస్తూపోవాలనే వుద్దేశంతో ముందుకు పోతున్నాము.

ఇక ఎడ్యుకేషన విషయములో గౌరవసభ్యులు అమరసింగ్ గారు చెప్పారు. మీరు ఎడ్యుకేషను క్రింద ఖర్చు పెట్టే కోట్ల రూపాయల వల్ల మీ ఆశ్రమ స్కూల్స్ మిగతా వాటివల్ల ఎస్. ఎస్. ఎల్. సి. పాసు అయినా కుర్రాళ్ళు వున్నారా, ఎవరైనా గ్రాడ్యుయేట్సు వున్నారా యింటర్మీడియెటు పాసు అయినవారు వున్నారా, ఏమీ జరుగలేదని నిరుత్సాహపడుతూ చెప్పారు. తమ ద్వారా మనవి చేస్తున్నాను. ప్రొఫెషనల్ కోర్సెస్ లో 117 మంది చదువు కుంటున్నారు. ఇంజనీరింగు అండ్ మెడికల్ లో 29 మంది చదువుకుంటు న్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ – ఎం. ఏ. ఎం. కాం— చదివి 88 వరకు బయటకు వచ్చారు. పోస్ట్ మెట్రిక్ 1780 మంది చదువుకుంటున్నారు. వెటర్నరీ అండ్ అగ్రికల్చర్ లో 12 మంది చదువుకుంటున్నారు హైదరాబాదు పబ్లిక్ స్కూల్ లో 75 మంది చదువుకుంటున్నారు. ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు ఖర్చు అయినా వారికి వసతి కల్పించాలని ట్రైబల్ వెల్ఫేరు గ్రాంటు నుండి యిచ్చి చదువు చెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. కాన్వెంట్సులో 612 మంది చదువుకుంటున్నారు. ప్రీ మెట్రిక్ లో లక్షా 64 మంది వున్నారు. ఐ. టి. ఐ లో చదువుకొని యీ సంవత్సరము 155 మంది పిల్లలు బయటకు వస్తున్నారని చెప్పడానికి సంతోషంగా వుంది. 1978–79 లో 10 వ తరగతి పరీక్షకు 360 మంది పోతె 162 మంది పాసు అయినారు. దాదాపు 45 పర్సెంటు ట్రైబల్ పాపులేషను ముందుకు వచ్చారు. అందుకని ఆ విధంగా నిరుత్సాహపడితే లాభం లేదు ఉన్నటువంటి యథార్థ విషయాలను తెలుసు కోవాలని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

పోతే యిదివరకు సంవత్సరాలలో టెక్స్టుబుక్స్ సరైన టైములో అందడం లేదని యీ హౌస్ లో అనేకసార్లు చెప్పడం జరిగింది. కాని యీ సంవత్సరము ట్రైబల్ స్కూల్సుకు సంబంధించినంతవరకు 4 లక్షల 70 వేల వరకు టెక్స్టు బుక్స్ సరైన కాలములో అందజేశామనే తృప్తి వుంది స్పోర్ట్ లో గాని మరొక రకంగా గాని ట్రైబల్ పిల్లలు క్రీడారంగములో కూడ పైకి వస్తున్నారు. ఆల్ యిండియా లెవలుతో గోల్డ్ మెడల్స్ తీసుకన్న పరిస్థితి వుంది. వారిని ఎంకరేజ్ చేసి పైకి తీసుకురావాలనే వుద్దేశం వుంది ఇప్పటికి అవి సుమారు 444 యూనిట్సు వున్నవి. ఈ సంవత్సరము కొత్తగా పది యూనిట్సు యింక్రీజ్ చేశాము. యీ సంవత్సరము ఢిల్లీలో వారు పార్టిసిపేట్

చేసి ఫస్ట్ ప్రైస్ తీసుకున్న సంగతి తమకు తెలుసు. హాస్టల్సు పెట్టి వారిని ఇంకా ముందుకు తీసుకురావాలని పెర్సలీ ఫాల్ లో సీలేరులో రెండు హాస్టల్సు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, యీ సంవత్సరము.

ఇక ట్రైకార్ అనేది తమకు తెలుసు, దానిద్వారా జరిగిన కార్యక్రమం మనవి చేస్తాను 1976 అక్టోబరు నుండి యిప్పటివరకు సుమారు 31 వేల మంది బెనిఫిట్ అయినారు. స్కీము విలువ 5 కోట్లు. 79-80 లో 2 కోట్ల 80 లక్షల పథకాలు చేపట్టాము 17 వేల 730 మంది లాభపడ్డరు, గౌరవ సభ్యులు ఏసైన్డ్ లాండ్సు యింప్రూవ్‌మెంటు గురించి చెప్పారు 150 లక్షల విలువ గల స్కీమ్స్ అమలు పరుస్తున్నాము. డైరక్టు లోనింగు వుండాలనే వుద్దేశముతో యింటీరియర్ ఏరియాస్‌లో బ్యాంకు సౌకర్యాల కొరకు ఏమి చేశామంటే ట్రైకార్ డైరక్టుగా బ్యాంకు నుండి తీసుకొని వారికి యిప్పించే వుద్దేశముతో 79-80 లో 5 లక్షలు యివ్వాలని 1980-81 లో నెగోషియేషన్సు జరిపి 20 లక్షలు స్టేటుబ్యాంకు నుండి తీసుకోవాలనే నిర్ణయం తీసుకొని కార్యక్రమం ప్రారంభించబడిందని మనవి చేస్తున్నాను. ల్యాండు రికార్డ్సు ట్రాన్స్‌ఫర్ కు సంబంధించి కేసులు కోర్టులో పెండింగ్‌లో వుండిపోయినవి, ఏ సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు కాని యిందులో వున్న విషయం మనవి చేస్తాను ఇప్పటికి 28,277 కేసులలో 25,279 కేసులు పరిష్కరించబడినవి. భూమికి సంబంధించిన కేసులు 44 వేలు. ఇందులో 596 అప్పుడే పరిష్కారం చేసి స్వాధీనం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. 18688 ట్రైబల్స్ దీనివల్ల లాభం పొందారు. ఈ కేసులను కమీషరు, ల్యాండు రెవిన్యూ ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తున్నారు.

ఇక బోగసు సర్టిఫికెట్సు గురించి నిన్న ఒకరిద్దరు సభ్యులు మనవి చేశారు. దానిని జాగ్రత్తగా పరిశీలించి తగు చర్య తీసుకోవాలనేది ప్రభుత్వ నిర్ణయము. డైరక్టరు ఆఫ్ ట్రైబల్ వెల్ఫేరులో ఒక సెల్ పెట్టడంజరిగింది. బోగసుసర్టిఫికెట్సు గురించి ప్రభుత్వం చాలా యిన్‌స్ట్రక్షన్సు యిచ్చింది. పట్టుదలగా పని చేస్తుందని మనవి చేస్తున్నాను ఈ విషయములో సభ్యులు సహకరించి వారి అభిప్రాయాలు చెప్పినప్పటికి, యిటువంటి ప్రధానమైన యీ బోగసు సర్టిఫికెట్సు విషయములో పబ్లిక్ కోఆపరేషను రావడం అవసరమని మనవి చేస్తున్నాను. ఈ సెల్ 79 నవంబరులో ప్రారంభించిన తరువాత మొత్తం 124 కేసులు రిపోర్టు అయితే 92 కేసులు దర్యాప్తు చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో పని చేస్తున్న చాలా మందికి వసతులు లేకపోవడంవల్ల యీ సంవత్సరం వార్ ఫుటింగ్ మీద ఒక కార్యక్రమం తీసుకొని ఏజన్సీ ప్రాంతాలలో ఎకామొడేషను కల్పించాలని పర్మనెంటు హౌసింగు స్కీము తీసుకున్నాము. ఎక్కడైనా ఆలస్యం అయితే పది పర్సంటు యివ్వాలనే వుద్దేశముతో కార్యక్రమం తీసుకొని విశాఖపట్నం, ఖమ్మం ప్రాంతాలలో.... .

11-30 a.m.

శ్రీ గౌతు లచ్చన్న:— అధ్యక్షా, చిన్న మనవి. మన నాన్ అఫిషియల్ డే క్యాన్సల్ అయినట్లేనా? ఇప్పటికి అరగంట క్యాన్సల్ అయింది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఇప్పుడే 11-30 అయింది.

శ్రీ గౌతు లచ్చన్న:— ఇప్పుడే క్యాన్సలేషను ప్రారంభం అయిందా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్,— మీ అందరి అనుమతి వుంటేనే క్యాన్సల్ లేక కంటిన్యూ చేయడం.

శ్రీ గౌతు లచ్చన్న:— ఈవేళ నాన్అఫిషియల్ డే కాన్సిల్ అయినట్లే కదా ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— లేదు. 11-30 నిముషముల నుంచి

శ్రీ గౌతు లచ్చన్న: — అప్పుడే 11-30 నిముషములు అయింది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— మీ అనుమతితో దానిని కాన్సిల్ చేయడమో లేక కంటిన్యూ చేయడమో చేద్దాము.

శ్రీ గౌతు లచ్చన్న:— దయచేసి నెక్స్టు సిట్టింగ్‌కు ఈ డిమాండ్సును వాయిదా వేస్తే నాలుగు విషయాలు క్లారిఫికేషను అడగడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— నాన్అఫిషియల్ రిజల్యూషనులో మూవ్ చేసిన మొదటి రిజల్యూషను విత్ డ్రా చేసుకొంటున్నారు. ఆ టైములో ఈ డిమాండ్సు పూర్తి చేసుకోవచ్చును. ఈ హౌసు అనుమతితో మనం టైము ఎక్స్టెండు చేసుకోవచ్చు.

శ్రీ గౌతు లచ్చన్న:—నాన్అఫిషియల్ బిజినెస్ లేదంటే నేను చెప్ప గలిగే సమాధానం ఏమీ లేదు.

మిస్టర్ డిప్యూటి స్పీకరు:— నాన్అఫిషియల్ బిజినెస్ ఉంది. అందులో ఒక రిజల్యూషనును విత్ డ్రా చేసుకొంటున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న :-ఫస్టు అయిటం విత్ డ్రా అయితే సెకండు అయిటం ఫస్టు ప్లేస్‌కు వస్తుంది కదా ? అందుచేత స్మూత్‌గా కాన్సిల్ చేద్దామనే ఉద్దేశం ఉంటే చెప్పండి. ఇంకా బ్యాక్‌వర్డు క్లాసెస్ మంత్రిగారు, ఉమెన్ అండ్ చైల్డు వెల్ఫేరు మంత్రిగారు, టూరిజం మంత్రిగారు రిప్లయి చెప్పవలసి ఉంది. ఇప్పుడే ఇవి అయిపోవాలంటే కొంచము క్లారిఫికేషన్సుకు టైము లేకుండా పోతుంది

మిస్టరు డిప్యూటి స్పీకర్ :— మీకు ఎంత టైము కావాలంటే అంత టైము ఇస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న:— నాన్అఫిషియల్ బిజినెస్ తీసుకొనే టైము వచ్చిందని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇప్పుడు నాన్అఫిషియల్ బిజినెస్ రద్దు చేస్తామంటే అది ధర్మమా ?

Mr. Dy. Speaker:— I too do not want that though the Government business has got precedence over the non-official business.

శ్రీ గౌతు లచ్చన్న :— రద్దు చేయాలనే ఉద్దేశం లేదు కాని ఒక క్లాజు పెట్టి........

Mr. Dy. Speaker:— If the House wants, I have no objection.

శ్రీ గౌతు లచ్చన్న:— అది న్యాయము కాదు. ఈ డిమాండ్లును మంగళవారానికి పోస్టుపోన్ చేయండి.

మిస్టరు డిప్యూటీ స్పీకరు:— ఆ రోజున వేరే డిమాండ్స్ ఉన్నాయి.

శ్రీ గౌతు లచ్చన్న: — ఈవేళ సాయంత్రము పెట్టండి, మాకు అభ్యంతరం లేదు.

మిస్టరు డిప్యూటి స్పీకరు:— ఈ సాయంత్రము ఎవరూ ఉండరు,

శ్రీ గౌతు లచ్చన్న:— సాయంత్రము ఉండరు అంటే ఇప్పుడు టైము లేదు.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు:—అధ్యక్షా, నేను నా ప్రసంగాన్ని తొందరగా ముగిస్తాను.

మిస్టరు డిప్యూటి స్పీకరు:— నాన్ అఫిషియల్ బిజినెస్ ఒక గంట ఎక్స్టెండు చేస్తే సరిపోతుంది. 1-30 నుంచి 2-30 వరకు కూర్చుందాము.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:— జి.సి.సి. విషయములో అనేక రకాలైనటువంటి అభిప్రాయాలు ఉన్నాయి. రైతాంగము లోన్సు విషయంలో హౌసు కమిటి ఒక సిఫారసు చేసింది. రుణాలు తీసుకుని అయిదు సంవత్సరాలు అయినా బాకీలు కట్టలేకపోతున్నారని ఆ రుణాలు మాఫీ చేయాలని ఆ కమిటి తెలియపరచింది. దానిమీద మేము ఒక నిర్ణయము తీసుకున్నాము. ఆ సిఫార్సులను పురస్కరించుకొని 74 లక్షల 90 వేల రూపాయల వడ్డీ సహా మాఫీ చేయడానికి జి.సి.సి. ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపించింది. అది గవర్నమెంటు యాక్సెప్టు చేసిందని మనవిచేస్తున్నాను. దీనివల్ల 24 వేల పైచిలుకు కుటుంబాలకు లాభం కలుగుతుంది. మూడు సంవత్సరాల లోపల రుణాలలో మొత్తం 100 రూపాయలు తగ్గించినా 80 లక్షలు మాఫీ చేయవలసి ఉంటుంది. దీనివల్ల సుమారు 44, 45 వేల కుటుంబాల వరకు లాభము కలుగుతుందని మనవి చేస్తున్నాను. మొత్తము ఒక కోటి 12 లక్షల రూపాయలు మాఫీ చేయవలసి వచ్చింది. గత రెండు సంవత్సరాలలో ఈ జి.సి.సి. పరిస్థితి కొంతవరకు మెరుగు పడిందనే విశ్వాసము ఉంది. అది ఇంతకుముందు లాసెస్‌లో రన్ అయ్యేది. 1979వ సంవత్సరములో సుమారు 10 లక్షల రూపాయల లాభము గడించింది. అది 1979 వ సంవత్సరములో 6 కోట్ల 50 లక్షల రూపాయల వ్యాపారము చేసింది. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఈ జి.సి.సి.ని పటిష్టంగా తయారుచేయాలనే

ఉద్దేశము ప్రభుత్వానికి ఉంది, ప్లెయిన్ ప్యూయపుల్ ట్రైబల్ ఏరియాస్‌కు పోయి అక్కడ వ్యాపారము పెట్టి ఆ ట్రయిబల్సును డామినేట్ చేసే మార్గాన్ని తప్పించాలంటే జి.సి.సి. తప్ప వేరే గత్యంతరంలేదు. కాబట్టి ఈ జి.సి.సి.ని పటిష్టంచేస్తే వారికి లాభము చేకూరుతుంది. కాబట్టి ఈ జి.సి.సి.ని పటిష్టంచేయడానికి ప్రభుత్వం ప్రయత్నంచేస్తుంది. శ్రీ కొండలరావుగారుమాట్లాడుతూ ఆశ్రమస్కూలు బిల్డింగ్సు గురించి చెప్పారు. 1978 వ సంవత్సరంలో కాని ఈ సంవత్సరంలో కాని ఈ బిల్డింగ్సు కార్యక్రమం వార్ ఫుటింగులో జరుగుతున్నాయి, గిరిజన ప్రాంతంలో ఉన్న బిల్డింగ్సు కార్యక్రమం కాని ప్లెయిన్ ఏరియాలలో ఉన్న బిల్డింగ్సు కార్యక్రమాలు కాని వార్ ఫుటింగులో జరుగుతున్నాయి. దానికి కమర్షియల్ బ్యాంక్సు నుంచి లోన్సుతీసుకొని మనం కొంతవరకు దానికి సహాయపడి ఆ విధంగా కార్యక్రమం మొదలుపెట్టాము 1982 వ సంవత్సరానికి చాలా బిల్డింగుల కార్యక్రమం పూర్తి అవుతుందని మనవిచేస్తున్నాను. ట్రయిబల్సుకు ఈ జి.సి.సి. మైనర్ ఫారెస్టు ప్రొడ్యూసెస్‌కు సరైన ధర ఇవ్వడం లేదని, జి.సి.సి. మాత్రం హెచ్చు ధరలకు అమ్ముతున్నారని కొంతమంది గౌరవసభ్యులు అన్నారు. అది సరైనది కాదని మనవిచేస్తున్నాను. 40 డి.ఆర్. డిపోలు తీసివేసాము. ఎందుకు తీసివేసారని అంటున్నారు. వీటిలో చాలా లాస్ రావడంవల్ల, అక్కడి డిపోలు అవసరంలేదని అప్పుడు ఆ డెసిషను తీసుకున్నారు మేము గిరిజనుల సదుపాయాలను దృష్టిలో పెట్టుకొని నడుపుతున్నాము. ఇప్పుడు బియ్యం పప్పులు అన్నీ ఈ డిపోలద్వారా సప్లయి చేస్తున్నాము. గౌరవ సభ్యులు శ్రీ విఠల్ రెడ్డిగారు ఆశ్రమ స్కూలు గురించి హాస్టల్సు గురించి చెప్పారు. వాటిని ఇనస్పెక్టు చేయడానికి అక్కడున్నటువంటి శాసనసభ్యులకు అధికారం ఇవ్వాలనే ఉద్దేశంతో చెప్పారు. అంటే వారు అధికారం చెలాయించాలనే ఉద్దేశంతో చెప్పినట్లు కాదని నేను అనుకొంటున్నాను. ఇక్కడ వారు ఇనస్పెక్టు చేయడానికి రైటు ఉంది. దానిమీద మేము కమిటీలు వేసాము. వారు ఖాళో వచ్చు. ఏమైనా ఉంటే వారు డైరక్టరుకు తెలియపరచవచ్చు. దానికేమీ అభ్యంతరం లేదు. అక్కడున్న శాసనసభ్యులతో కన్సల్టుచేసి కమిటీలువేసి వారిని కూడా తీసుకొనివెళ్ళి ఇనస్పెక్షను చేయించాలని మేము మా డైరక్టరేటుకు తెలియపరుస్తాము అని మనవిచేస్తున్నాను. ఈ డిమాండుమీద 45 మంది గౌరవ సభ్యులు కట్ మోషన్సు పెట్టారు. గిరిజనులకు సంబంధించిన విషయాలలో గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సలహాలను దృష్టిలో పెట్టుకొని చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తూ ఈ కట్ మోషన్సు నన్నింటిని విత్‌డ్రా చేసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను,

11-40 a.m. శ్రీ కె. ప్రకాశరావు (యల్లవరం) :—లోగడ గిరిజనులు 14 లక్షలమంది ఉన్నారు. ఇప్పుడు 22 లక్షల 50 వేలకు పెరిగారు. రూల్ ఆఫ్ రిజర్వేషను 5 పర్సంటు మాత్రమే ఉన్నది. జనాభా పెరిగారు కనుక రిజర్వేషను పెంచడానికి

ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా ? బడ్జెటునకూడా ఏమైనా పెంచి నప్లిమెంటరీ బడ్జెట్ పెట్టే ఏర్పాటు ఉందా ? గిరిజన కార్పొరేషనుని పటిష్టం చేస్తానని మంత్రిగారు అన్నారు. పటిష్టం చేయాలనే మేము గిరిజనుల తరఫున కోరుతున్నాము కాని గిరిజనుడికి రావలసిన రేటు సరిఅయిన రేటు రావడంలేదు. గిరిజన కార్పొరేషను వారు 30 పర్సంటు మార్జిన్ వేసుకొని కొంటున్నారు. దీనివల్ల గిరిజనుడికి తక్కువరేటు పడుతోంది. అందుచేత వారు 10 పర్సంటే వేసుకొని ఎందుకు కొనకూడదు? అది ఆలోచించమని కోరుతున్నాము. ఇక రెండవది ఆశ్రమ స్కూల్సు గురించి. అవి బాగానే నడుస్తున్నాయి. కాదని మేము అనడంలేదు. అయితే వాటి గురించి ఒక కోటి 95 లక్షల రూపాయలు ఖర్చు పెడుతూ ఉంటే దీంట్లో 65 లక్షల రూపాయలు అఫిషియల్సుకి పేమెంట్సుకి ఎస్టాబ్లిష్మెంటుకి అవుతుంది కనుక ఈ ఖర్చులు తగ్గించి ఈ ఆశ్రమ స్కూల్సు స్టాండర్డ్సు పెంచడానికి ఏమైనా ఆలోచన చేస్తారా ?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :— జనాభా పెరిగింది కాబట్టి రూల్ ఆఫ్ రిజర్వేషను పెంచి మేముకూడా ఆలోచన చేస్తున్నాము. ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకోవాలో వేము ఆలోచించి మేము నిర్ణయం తీసుకుంటాము. ఆశ్రమ స్కూల్సు విషయంలో వారు చెప్పారు నేను నా అనుభవాన్ని బట్టి మనవి చేస్తున్నాను. ఈ ఆశ్రమ స్కూల్సు ప్రతి సంవత్సరము ఇన్క్రీజు చేస్తూనే వస్తున్నాము అవి సోషల్గాకు ఉపయోగపడుతున్నాయని అనుకుంటున్నాను వాంట్లో మన స్టర్లు సరిగా చదువు చెబుతున్నారా లేదా అనే అటువంటి విషయాలకి పోకుండా దీనిలో పెద్ద మార్పులు తీసుకురావాలని నా మటుకు నేను అనుకుంటున్నాను. గినిమీద అనేక రకాల అభిప్రాయాలు కూడా ఉన్నాయి. అక్కడ ఉన్నటువంటి వారినందరిని ఒక దగ్గరికే తీసుకువచ్చి, మనం ఎలాగు డబ్బు ఇవ్వాలి కనుక, ఎలాగు భోజనం పెట్టాలని అనుకుంటున్నాము కనుక వీటిని కొన్ని సెంట్రల్ స్కూల్సుగా తీసుకువచ్చి చేయడానికి గవర్నమెంటుతో మాట్లాడి రికగ్నైజు చేసి వాళ్లందరిని తీసుకువచ్చి కేంద్రీకరించి కొన్ని స్కూల్సు పెట్టి చేస్తే వారికి ఇంకా బాగా చదువుకునే అవకాశం ఉంటుందని నేను అనుకుంటున్నాను. ఇప్పుడు అరకు, అనంతగిరి, చింతపల్లి అటువంటి ప్రాంతాలలో కొన్ని స్కూల్సు మామూలుగా పెట్టినారు. వీటినన్నిటిని ఒక సెంట్రల్ స్కూలుగా చేస్తే బాగుంటుందని పరిశీలిస్తున్నాము. తప్పకుండా ఆశ్రమ స్కూల్సుని బాగుచేయాలనే ఉద్దేశంతోనే మేము కృషి చేస్తున్నాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— గిరిజనులకొరకు ఇళ్ళు నిర్మాణము జరుగుతున్నది. కాని గిరిజన ప్రాంతములో జరిగినప్పుడు కూడా మన ఫారెస్టు డిపార్టుమెంటు వారు వారికి కలప ఇవ్వడంలేదు. మరి ఫారెస్టు వుడ్ రెగ్యులర్గా చాల పెద్ద స్కేలులో దొంగతనము డిపార్టుమెంటు వారి లాలూచీతో జరుగుతున్నది. అది కంట్రోలు చేయకుగాని ఈ పేదలకు, గిరిజనులకు వచ్చే వరకు కలప విషయములో ఫారెస్టు డిపార్టుమెంటు చాల స్ట్రిక్టుగా ఉంటుంది. ఫారెస్టు డిపార్టుమెంటుతో మాట్లాడి వారికి కలప ఇప్పించే ఏర్పాటు చేయగలుగుతారా ?

శ్రీ కె.వి ఆర్.ఎస్. పద్మనాభ రాజు:— నేను ఈ మధ్యనే రెండు రోజులు ఏజన్సీ ప్రాంతము తిరిగి వచ్చాను. అక్కడ గిరిజన ప్రాంతములో కాలనీలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. అటువంటి దగ్గర కూడా ఫారెస్టు డిపార్టుమెంటు వారు పట్టుకొని ముద్ర ఉందా లేదా అని హరాస్‌మెంటు చేస్తున్నారనే రిపోర్టు నాకు వచ్చింది. జైపాల్‌రెడ్డి గారు చెప్పిన సలహా మంచి సలహా. ఫారస్టు మినిష్టరుగారితోను, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు తోను సంప్రదించి ఈ గిరిజనుడికి ఇంత కలప అని ఫిక్సు చేసి అటువంటివారు ఎవరు తీసుకొనివెడుతున్నా వారికి అడ్డు రాకూడదు అనేది జనరల్ ఆర్డర్ ఇస్తే బాగుంటుందని దాని మీద ఎంతో త్వరలోనే ఒక నిర్ణయము తీసుకుంటాము.

శ్రీ గౌతు లచ్చన్న:— గిరిజన్ కార్పొరేషను గురించి వారు అడిగిన దానికి సరిగా సమాధానము రాలేదు. గిరిజన కార్పొరేషనులో ఎడ్మినిస్ట్రేటివ్ కాస్ట్సు క్రింద 30 పర్సంటు పెట్టుకొని వారు గిరిజనుడి దగ్గర కొన్న వస్తువుకి 30 పర్సంటు మార్జిన్ పెట్టి వారు అమ్ముతున్నారు. గిరిజన కార్పొరేషను ఎస్టాబ్లిష్ చేసినప్పుడు ఉన్న ఉద్దేశం ఏమిటంటే మార్కెట్‌లో అమ్ముడుపోయిన ధర సరాసరిగా ఈ గిరిజనులకు దక్కాలని. కాని ఆ ఉద్దేశం నెరవేరడంలేదు. అందువల్ల అక్కడ మొనాపలి గిరిజన కార్పొరేషను. అట్లా కాకుండా గిరిజనులు స్వేచ్ఛగా సంతలో అమ్ముకోడానికి అవకాశము ఇచ్చి ఆ కాంపిటిషన్ మీదనే వారికి న్యాయము జరిగే పద్ధతి పెర్సంటేజి తగ్గించడమో లేకపోతే ఓపెన్‌గా వారు సంతలలో అమ్ముకోడానికి అవకాశము ఇవ్వడమా అన్న విషయాన్ని గురించి మంత్రిగారు ఏదైనా సరి అయిన సమాధానము చెబుతారా?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు:— 15 పర్సంటు వేస్తున్నారా, 25 పర్సంటు వేస్తున్నారా ఎడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ అని అంటున్నారు. అది నేను ఎగ్జామిన్ చేస్తాను. వారు 15 పర్సంటు ఎడ్మినిస్ట్రేటివ్ చార్జస్ వేస్తున్నారని నా ఉద్దేశం. కాని వారు ఏ సంతలో అమ్ముకోడానికి పర్మిషను కావాలని అంటున్నారో లచ్చన్నగారు నాకు అర్థము కాలేదు.

శ్రీ గౌతు లచ్చన్న:—దగ్గరగా ఉన్న అన్ని సంతలలో.

శ్రీ కె వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:— గిరిజన కార్పొరేషనులో వారు సంతకు తీసుకువచ్చిన తరువాతనే కార్పొరేషను వారు వారి దగ్గర కొనుగోలు చేస్తారు.

శ్రీ గౌతు లచ్చన్న :— వారు స్వేచ్ఛగా అమ్ముకోడానికి హక్కులేదు. మోనాపలి ఉంది. సంతలలో వారికే తెచ్చి ఇవ్వాలి.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు :— నేను చెప్పింది అదే. గిరిజన కార్పొరేషనుకి ఇవ్వాలి. ఇంకొకరికి ఇవ్వడానికి వీలు లేదు. లేకపోతే ఆ పేరు పెట్టుకొని దిగువప్లైయిన్సులో ఉన్నవాళ్ళు అంతా వెళ్ళి కొలతలు తూకాలు మార్చి అనేక రకాల మోసాలు చేస్తారని అటువంటిది మేము ఎలా చేయలేము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—పెట్టిన ఉద్దేశం మంచిదే. కాని మిగతా వారు ఎక్స్‌ప్లాయిట్ చేయకూడదని చెప్పి గవర్నమెంటువారిని ఎక్స్‌ప్లాయిట్ చేయవచ్చునా? ఓవర్ హెడ్ చార్జెస్ అని గవర్నమెంటే వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తోంది. What is the rate at which you are purchasing from Girijans and what is rate at which you are selling in the market?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:— సరే మేము మా డిపార్టుమెంటు, గిరిజన కార్పొరేషను ఓవర్ హెడ్ చార్జెస్ అని వేస్తున్నది. నేను ఎచ్చన్నగారిని వెంకయ్య నాయుడుగారిని ప్రత్యేకంగా రిక్వెస్టు చేస్తున్నాను. దానిని బాగా స్టడీ చేసి ఈ విధంగా బాగుంటుందని ఎడ్వయిజు పంపించమనండి నేను తప్పనిసరిగా దానిని స్వీకరిస్తాను. 1-50 a.m.

Mr. Dy. Speaker :—He has authorised both of you.

Sri Gouthu Latchanna :—In what way it will help ?

Mr. Dy. Speaker :—On the floor of the House he has assured.

శ్రీ గౌతు లచ్చన్న :—ఈ ఫ్లోరుమీద ఇచ్చిన హామీ ఫ్లోరుమీదనే ఉండి పోతుందా, పేపరుమీదకు వస్తుందా అని. It will remain on the floor. It won't come on paper.

Mr. Dy. Speaker :—The Minister is very serious and also sincere.

శ్రీ కె.వి.ఆర్ ఎస్. పద్మనాభరాజు :—దానిమీద వారికి ఒక అభిప్రాయం ఉన్నది. కాబట్టి వారి అభిప్రాయం పంపించమనండి. అవసరం అనుకుంటే వారిని కూర్చోబెట్టి మాట్లాడి డిస్కస్ చేస్తాను.

శ్రీ వి. శ్రీరామమూర్తి :—వీరు ఈ పోర్టుఫోలియో తీసుకున్నతరువాత ఈ కార్పొరేషనులో చాల ఫ్రాడు ఉందని దీంట్లో 200 మంది ఉద్యోగులు ఇన్‌వాల్వు అయినారని కొన్ని లక్షల డబ్బు దుర్వినియోగం అయిందని, దీనిని రెక్టిఫై చేయడానికి ఆచూకీకి ఒక కమిటీనివేస్తామని వారు ఎసెంబ్లీలో స్టేటుమెంటు ఇచ్చారు. 1½ సంవత్సరాలు అయిపోయింది. ఇప్పటివరకు కమిటిని వేయ లేదు హావుసు కమిటి అని నేను అనను. ఇదివరకు హావుసు కమిటి వేయడం దానిలో నారాయణరెడ్డిగారు వెళ్లి అన్ని తిరిగి చూసి ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టు ఏమయింది.? అందుచేత వారు ఇచ్చిన హామీ ప్రకారంగా దీనిని రెక్టిఫై చేయడానికి ఒక హైలెవెల్ కమిటిని వేస్తారా?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :—ఈ జి.సి.సి.లో ఇంతవరకు జరిగిన దానిమీద కొన్ని అభిప్రాయాలు హావుసు కమిటి రిపోర్టులో ఇచ్చారు. దానిమీద విచారణ వేసి ఒక రిపోర్టు తీసుకుంటే బాగుంటుందని ఉద్దేశ్యం ప్రభుత్వానికిఉంది. నేను కూడా ఆ కమిటిని వేయాలనే అనుకుంటున్నాను. త్వరలోనే ఆ కమిటిని వేస్తాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం:—లంబాడి స్త్రీలు తమ దుస్తులు మార్చుకోడానికి మొదటిసారిగా బట్టలు ఇవ్వమని కోరారు. మరి ఆ లంబాడి స్త్రీలకు బట్టలు సప్లయిచేసే కార్యక్రమాన్ని చేపడతారా ?

శ్రీ డి చినమల్లయ్య (ఇందుర్తి) :—ఖమ్మం జిల్లా ప్రాంతంలో ఈ గిరిజనుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన చౌకదుకాణాలలో బట్టలు ఇతరవస్తువులు ప్రక్కదుకాణాలకు అమ్మినందువలన ఆదుకాణాలనుండి మళ్లీలంబాడీలుకొనుక్కోవడంలో ఎక్కువ ధరకు కొనవలసి వస్తోంది, దానిని అరికట్టడానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ కె.వి ఆర్.ఎస్.పద్మనాభరాజు:—వారు అటువంటిది స్పెసిఫిక్‌గా నాకు ఇన్‌ఫర్మేషను ఇస్తే తప్పక యాక్షన్ తీసుకుంటాను. లంబాడి స్త్రీలకు బట్టలవిషయంలో వారు అటువంటిది ఏమైనా చెబితే మేము ఆలోచిస్తాము.

శ్రీ బి. బాలయ్య (కామారెడ్డి):—బోగస్ సర్టిఫికేట్స్ విషయంలో చర్య తీసుకుంటారని చాలావరకు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందా? ఎంతో కష్టపడి బీదవారికి సౌకర్యాలు ఇస్తుంటే, కొందరు వాటిని కాజేస్తున్నారు. కొంతమంది, మెడికల్ కాలేజిలలో, ఇంజనీరింగు కాలేజిలలో చదువుకొంటున్నారు. కొంతమంది విదేశాలలో కూడా చదువుకొంటున్నారు. ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇకముందయినా గట్టి చర్య తీసుకుంటారా?

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:—తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్).— మా జిల్లాలో గిరిజనులు లేరు. గిరిజన కార్పొరేషన్ లేదు ఇప్ప పువ్వు, ఇప్ప వరక గిరిజన కార్పొరేషనుకే ఇవ్వాలంటే వీలుకాదు. అందువల్ల ఇక్కడ ప్రభుత్వం సొసైటీలు చేసి వాటికి ఇప్పిస్తారని కోరుతున్నాను.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు:— గౌరవ సభ్యులు నాకు వ్రాసి పంపిస్తే పరిశీలన చేసి చర్య తీసుకుంటాను.

శ్రీ కె. రంగారావు.— అధ్యక్షా, సమాజంలో తరతరాల నుంచీ ఆర్థిక, సాంఘిక దుస్థితిలో బాధపడుతున్న హరిజనుల గురించి ఈ బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడు గౌరవసభ్యులు అనేకమంది సహృదయంతో, ఆందోళన, ఆవేదన వెలిబుచ్చే సలహాలు వారి అభివృద్ధికి ఇవ్వడం జరిగింది. ఆ ఉద్దేశంతోనే ఈనాడు రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం వీరి అభివృద్ధికోసం అనేకమైనటువంటి కార్యక్రమాలు తీసుకొని చురుకుగా కొనసాగిస్తూ, అభివృద్ధి సాధించిన విషయం అందరికి తెలుసు. అందులో సందేహం లేదు. గౌతు లచ్చన్నగారు వారికి ఉన్న అపూర్వమైన అనుభవంతో, వారికి ప్రజలపై ఉన్న అభిమానంతో ఆందోళన వెలిబుచ్చారు. చాలా సూచనలు కూడా ఇచ్చారు. వారి ఆందోళనతో ప్రభుత్వం కూడా ఏకీభవిస్తున్నది. అన్ని విషయాల్లో అభివృద్ధి సాధించలేక పోయినా, ఈ రెండు సంవత్సరాల కాలంలో

వీరి అభివృద్ధి కోసం చాలా బృహత్తరమైన కార్యక్రమాలు తీసుకున్నామనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అచ్చన్నగారు హౌసింగ్ కాలనీస్ విషయంలో గానీ సైట్స్ విషయంలో గానీ ప్రభుత్వం ఏమీ చేయలేదు, చేయాలని ప్రభుత్వానికి ఉన్నట్లు లేదు, ఏదో కన్నీరు తుడిచినట్లు చేస్తున్నది. ప్రకటనలు మాత్రం గొప్పగా చేస్తున్నది, ఇలా పెద్ద పెద్ద నినాదాలు చేయడం మామూలు అయిపోయింది అన్నారు. రాష్ట్రంలో దాదాపు 8 లక్షల మంది హరిజనులకు మాత్రమే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మేము అధికారంలోకి వచ్చేవరకు మంజూరు చేస్తే దానిలో కేవలం 3 లక్షల మంది మాత్రమే ఇండ్ల స్థలాలు ఆక్రమించుకున్నారు దాదాపు 5 లక్షల మందికి ఆక్రమించుకునే సౌమత లేకపోయింది. దానిని పరిశీలించి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం ప్రధానం కాదు, ఎందుకు స్థలాలు మంజూరు చేస్తున్నామో ఆ ఉద్దేశం నెరవేరాలని, జిల్లా అధికారులతో సమావేశాలు జరిపి, వారికి ఒక కార్యక్రమాన్ని రూపొందించి, వారికి ఇళ్ళు నిర్మించే పనిని చురుకుగా అమలుజరపాలని, వారికి స్థలాలు ఎందుకు ఇస్తామో - వారికి తలదాచుకునేందుకు ఏదైనా ఇంత నీడ కల్పించాలనే ఆ ఉద్దేశాన్ని 3, 4 సంవత్సరాలలో నెరవేర్చాలని చెప్పడం జరిగింది. అందుకనే సంవత్సరానికి 2 లక్షల గృహాలు నిర్మించాలని, 3, 4 సంవత్సరాలలో ప్రతి వారికి గృహవసతి కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం, ఇళ్ళ స్థలాలు పొందిన ప్రతి హరిజనునికి 500 రూపాయలతో కనీసం గుడిసె అయినా ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. ఇవి కేవలం నామమాత్రమయిన గుడిసెలు తప్ప వేరు కాదన్నారు. వాస్తవం. ఇవి నామ మాత్రంగా కట్టినవే. ఇవి వారికి శాశ్వతమైన మేడలు మిద్దెలు ఇస్తామనడం లేదు. వాటిలో ప్రవేశించడానికి, ఉండడానికి అవకాశం లేదు అన్నారు. సాంఘిక, ఆర్థిక దుస్థితితో బాధపడుతున్న ఈ పేదవారికి ఏదో కొంత సహాయం అందించి, ఇచ్చిన స్థలాలలో కనీసం గుడిసె అయినా వేసుకుంటారని చిత్తశుద్ధితో కూడిన బాధ్యతాయుతమైన ఈ కార్యక్రమం రూపొందించి, వారిని దానిలో ప్రవేశపెట్టాము. ఆర్థికంగా స్తోమత కలిగిన వారికి ప్రభుత్వం అవకాశం ఉన్న అప్పు ఇస్తాము మీరు ఇళ్లు కట్టుకోండి అని చెపుతున్నాము. వారికి శాశ్వత పద్ధతిలో గృహనిర్మాణం చేయడానికి ఆర్థిక సంస్థల ద్వారా ఈ సహాయం అందించడానికి ఈ ప్రభుత్వం ఆ కార్యక్రమం కూడా ఈ రాష్ట్రంలో అమలుపరుస్తున్న సంగతి వేరే చెప్పక్కర్లేదు. మేడలు, మిద్దెలు ఇస్తామని మేము చెప్పడం లేదు. వారి పరిస్థితి చూసి, వారికి ఇచ్చిన సహాయం అందుకొని, ఉపయోగించుకొని, ఈ దుస్థితి నుంచి తమను తొలగించుకుంటామనే ఆశ వారికి కల్పించాలని ఈ కార్యక్రమాన్ని తయారుచేసి ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఇది శాశ్వతమైనది కాదు కన్నీరు తుడిచేలా, వాగ్దానాలు ఇచ్చేలా చేయాలని ఉద్దేశం కాదు. మేము అధికారంలోకి వచ్చేప్పుడు మేము వాగ్దానాలు చేసి అధికారంలోకి రాలేదు. కన్నీరు తుడుస్తామని చెప్పి అధికారంలోకి రాలేదు ఏవిధమైన వాగ్దానాలు చేయకుండా మా ప్రియతమ నాయకురాలు ఇందిరాగాంధీ తన 11 సంవత్సరాల పరిపాలనా కాలంలో ఆవిడ ఈ పేద ప్రజానీకానికి చేసిన మేలువల్ల, బజారులోకి

వచ్చి తలెత్తుకుని తిరగడానికి కూడా ఆస్కారం లేకుండా ఉన్నవారికి ఆమె ఎంతో మహోపకారం చేసి వారూ అందరిలాగానే బజారులోకి వచ్చి తలెత్తుకొని తిరిగేట్లుగా చేసినందువల్లనే....

(ఇంటరప్షన్సు)

వాగ్దానాల కోసం ఏదో కన్నీరు తుడవడం కోసం చేసింది కాదు. ఆ అవసరం మాకు లేదు. మా పార్టీ గానీ, మా నాయకురాలు ఇందిరా గాంధీ అమలు జరిపిన కార్యక్రమాలవల్ల మా పార్టీ, మా ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుంది, వారి సమస్యలు పరిష్కారం చేస్తుంది అని విశ్వాసం వారికి కలిగింది కనుక వారు నమ్మి మళ్ళీ ఎన్నుకొన్నారు. వారిని ప్రయత్నం చేసి తప్పుదారి పట్టించి అధికారంలోకి రాలేదు. ఆ విధమైన కార్యక్రమాలు అమలుచేయవలసిన అవసరం మాకు లేదు. మాకు ప్రజలు బాధ్యత ఇచ్చినారు. మామీద అభిమానము పెట్టుకున్నారు. మాకు కొన్ని బాధ్యతలు అప్పగించారు. ఆ బాధ్యతలను నిర్వహించి, ఆ నిర్వహణ ద్వారా ఏదో ఒక రూపమైన న్యాయము మా బాధ్యతల ద్వారా చేయాలని చిత్తశుద్ధి కలిగిన దృక్పథముతోనే మా ప్రభుత్వము, మా ప్రభుత్వ నాయకుడు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. దీనికి అనుగుణ్యంగానే రెండు సంవత్సరాల కాలములో మేము అమలు జరిపిన విషయములు ముఖ్యముగా తమకు మనవి చేయదలచుకొన్నాను. 6984 కాలనీలను మేము నిర్మాణం చేయడం జరిగినది. అందులో 1020 కాలనీలలో పూర్తిగా రోడ్లు వేయడం గాని లేక అదే విధముగా మంచినీటి సౌకర్యము కల్పించడం గాని, వారికి పాఠశాలల భవనాలు నిర్మాణం చేయడం గాని, అదే విధముగా వారికి ఎలక్ట్రిసిటీ ఏర్పాటు చేసేటటువంటి కార్యక్రమం కూడా మేము చేసినామని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మీరు బల్బు ఇస్తామన్నారు, లేకపోతే రోడ్డు వేశాము అన్నారు, మీరు ఏదైనా చేశారా అని మమ్ములను విమర్శించారు. ఇవి కేవలం సభలో నాకు వచ్చిన అవకాశం ఉపయోగించుకొని ఉపన్యాసం చెప్పడం కాదు. మా ఉద్యోగులు మేము ఇచ్చిన ఆదేశాల మేరకు, అక్కడ ఉన్న జిల్లా కలక్టర్లు చిత్తశుద్ధితో కార్యక్రమాన్ని అమలుజరిపి ఇస్తున్నటువంటి లెక్కలు చూస్తే వారు కార్యక్రమాన్ని సంపూర్ణముగా పూర్తి చేశారు. సుమారు 1022 కాలనీల కార్యక్రమం పూర్తిగా అమలు జరిపినాము. ఇంకా 2956 కాలనీలలో కొంత రోడ్లు వేయడం, మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయడం జరిగింది. దీని సంబంధించి దాదాపు రూ. 1.6 కోట్లకు పైగా మేము ఖర్చు చేయడం జరిగినదని చెప్పడానికి పెద్దలకు మనవి చేస్తున్నాను. అదే విధముగా గేదెలు ఇస్తామన్నారు ఇచ్చినారా అని అడుగుతున్నారు. నేను మనవి చేస్తున్నాను. దాదాపు 21,518 కుటుంబములకు దాదాపు రూ. 2,76,31,000 ఖర్చు పెట్టి వారు గేదెలు, రిక్షాలు కొనుక్కోడానికి గాని, బడ్డీ కొట్టులు పెట్టుకోడానికి గాని వీరికి సౌకర్యము కల్పించి ఈ కార్యక్రమం అమలుజరిపామని తమకు మనవి చేస్తున్నాను. 50 నుంచి 100 లోపు కట్టిన ప్రతి గ్రామానికి దాదాపు

1222 కోట్లనీలలో ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైటింగు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఉన్నాము.

ఆదే విధంగా సెల్ఫ ఎంప్లాయిమెంటు స్కీమ్ను గురించి పెద్దలు చెప్పారు. మీరు ఈ రాష్ట్రములో సెల్ఫ ఎంపాయిమెంటు స్కీమ్ను ఇంప్లిమెంటు చేశారా అని కొందరు పెద్దలు విమర్శ చేశారు. ఈ సెల్ఫ ఎంప్లాయిమెంటు స్కీమ్ను ఏర్పాటు చేసిన తరువాత దాదాపు 1977–78 సంవత్సరములో 11 824 మందికి 1979-80 సంవత్సరములో 9,221 మంది నిరుద్యోగులైన విద్యావంతులకు మేము ఉద్యోగభృతి కల్పించడం జరిగింది. అది కేవలం బడ్డీ కొట్టు పెట్టుకోవడమో, రిక్షా ఇవ్వడమో, గేదెలు ఇవ్వడమో కాదు, ప్రభుత్వములో పెర్మనెంటు ఉద్యోగాలు కాని లేక అదే విధంగా ప్రయివేటు సంస్థలలో ఉద్యోగాలు కాని ఇవ్వడం జరిగిందన్న విషయాన్ని తమకు మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి జిల్లాలలో కలెక్టర్లు, అదే విధముగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు, అదే విధముగా డి.ఇ.వో లు అదే విధముగా డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్సు - అధికారులకు సంబంధించి ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి ద్వారా వీరందరికి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసి విద్యావంతులైన వారికి ఈ సౌకర్యాన్ని ఈ రెండు సంవత్సరాల కాలంలో మేము కల్పించడం జరిగిందన్న విషయాన్ని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మినిస్టరు గారు చెప్పదలచుకొన్నది 12 00 noon
ఒకటి చెపుతున్నది ఇంకొకటేమోనని నాకు అనుమానముగా ఉంది. మీరు అనెంప్లాయిడు యస్. సి. వారికి రిలీఫ్ గురించి ఏమి చేశారని మేము అడిగాము. వారు ఏమో దాదాపు 0 వేల మందికి 1978–79, 1979-80 లోను పెర్మనెంటు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలవిచ్చారు జిల్లాలలో యస్. సి; బి. సి. కార్పొరేషన్సు జిల్లా కలక్టరు, డి ఇ. వో తో ఉన్నా, they are just giving training on stipends. But no jobs were provided.

శ్రీ కె. రంగారావు :— నేను వారికి ట్రెయినింగు ఇస్తున్నామని చెప్పాను. ట్రెయినింగు ఇచ్చి దాని ద్వారా వారికి ఉద్యోగాలు కూడా కల్పిస్తున్నాము. ట్రెయినింగు చాలా మందికి ఇచ్చాము. మోటారు కారు ట్రెయినింగు కానివ్వండి. క్లార్క్సు ట్రెయినింగు కానివ్వండి కండక్టర్సు ట్రెయినింగు కానివ్వండి ఇలాంటి ట్రెయినింగులలో కాండిడేట్సును సెలక్టు చేసి, ట్రెయినింగు అయిన వారిలో వచ్చినటువంటి వారికి ఎంప్లాయిమెంటు 15 శాతం చొప్పున వారికి ఉద్యోగ భృతిని నేను ఇందాక చెప్పిన లెక్కల ప్రకారంగా ఉద్యోగాలు కల్పించామని మనవి చేస్తున్నాను. ఇది నేను కేవలం హరిజనుల గురించి మాత్రమే చెపుతున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :— గవర్నమెంటు పోలసీ గురించి మంత్రిగారు స్పష్టముగా చెపుతున్నారు. ట్రెయినింగు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు ఈ ట్రెయినింగు వల్ల ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి. ఆ సంఖ్య వివరంగా చెపితే బాగుంటుందని వెంకయ్యనాయుడు గారు ఇప్పుడు అడిగారు. అటువంటి అంకెలు ఉంటే తెలవిస్తారా? ఎంతమంది ట్రెయినింగు అయినారు, ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి (శ్యాంపేట) :— ఆ వివరాలు మంత్రిగారి దగ్గర లేకపోతే సెక్రటరీ గారిని అడిగి తెప్పించి ఇవ్వమనండి.

శ్రీ కె. రంగారావు :— ట్రెయినింగు అయిన వారి సంఖ్య నా దగ్గరలేదు. ట్రెయినింగు అయిన వారిలో 1978-79 లో ఇంతమందికి మేము ఉద్యోగాలు కల్పించాము. ఇంకా ఎంతోమందికి ట్రెయినింగు ఇచ్చి ఉంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—1978, 1979 కలిపి మేము అర్థము చేసుకోవాలా ?

శ్రీ కె. రంగారావు :—1978-79, 1979-80 మేము అధికారములోకి వచ్చినప్పటి నుంచి ఈ విషయాలు అని మనవి చేస్తున్నాను. మేము 11,824 మందికి 1978-79లోను, 9,221 మందికి 1979-80లోను యస్.సి వారికి ఉద్యోగాలు కల్పించడం జరిగింది.

ఈ విధమైన కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు పోతున్నాము. ఇళ్ళ స్థలాల విషయం చూచినట్లయితే ఇళ్ళ స్థలాల విషయములో దాదాపు 51,528 ఎకరాలు భూమి ఎక్వయిర్ చేయబడితే దానిలో 8,154 56 ఎకరాలు ఈ రెండు సంవత్సరాల కాలములోనే ఎక్వయిర్ చేయడం జరిగిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అదే విధముగా 8,97,281 మంది మొత్తము బెనిఫిట్ అయితే ఈ రెండు సంవత్సరాల కాలములో 1,06,632 మంది హరిజన కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందనే విషయాన్ని తమకు మనవి చేస్తున్నాను. ఈ విధమైన కార్యక్రమాన్ని తీసుకొని ఇచ్చిన భూమిలో 4,40,122 మందికి భూమిని ఆక్రమించుకుంటే ఈ రెండు సంవత్సరాల కాలములో 2,49,357 మంది ఆక్రమించుకున్నారు. భూమిలోకి వెళ్ళడానికి కనీస వసతిని వారికి ఈ ప్రభుత్వం కల్పించింది. వారు ఉపయోగించుకుంటున్నారు అంటే 56 శాతం ఈ రెండు సంవత్సరాల కాలములో ఇచ్చినటువంటి భూమిని ఆ కుటుంబాలు ఆక్రమించుకున్నాయన్న విషయాన్ని తమకు నేను మనవి చేయదలచుకొన్నాను.

అధ్యక్షా ! అదే విధంగా హాస్టల్సు విషయం మనవి చేసినారు. దాదాపుగా 551 హాస్టల్సు కట్టడానికి ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో దాదాపు 268 హాస్టలు బిల్డింగ్స్ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. దానిలో 198 బాలురకు, 70 బాలికలకు కూడా ఏర్పాటుచేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఆడ పిల్లల హాస్టల్సులో సరైన రక్షణ లేదని పెద్దలు అభిప్రాయపడ్డారు, వాస్తవమే. మనకు ఉండే హాస్టల్సు అన్నింటికీ కూడా భవనాలు నిర్మించే స్థోమత మన ప్రభుత్వానికి లేదు గనుక ఎప్పటినుంచో వున్న ఈ హాస్టల్సుకు తప్పకుండా త్వరలోనే భవనాలు నిర్మాణంచేసే ఒక బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. దానిమేరకు ఇప్పటికి దాదాపు 268 హాస్టలు భవనాల నిర్మాణం పూర్తయింది. వాటిలో పిల్లలు నివసిస్తున్నారు.

ఇకపోతే ఆడపిల్లల హాస్టల్సు వుంటున్న భవనాలు ప్రభుత్వానివి కాని కనుక మనం నిర్మాణం చేసుకున్న భవనాలు కావు కనుక, అవి అద్దెకు తీసుకున్నవి గనుక వాటిలో అన్ని వసతులు దొరకడం సాధ్యమయ్యే విషయంకాదు, అందుచేత సాధ్యమైనంత త్వరలోనే ఆడపిల్లలకు రక్షణ వుండేవిధంగా ముందుగా ఆడపిల్లల హాస్టలు భవనాలు పూర్తిగా మనమే నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకున్నదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు నిర్మాణంలో వున్న హాస్టలు భవనాలు మొత్తం 293. అందులో 256 మగపిల్లలకు 67 ఆడపిల్లలకు నిర్మాణం చేయడం జరుగుతున్నది. ఇది త్వరలోనే పూర్తి అవుతుందని నేను మనవిచేస్తున్నాను. ఇక హాస్టల్సు మెయింటెనెన్సు విషయంలో పెద్దలు చాలా విషయాలు మనవి చేసారు. వారితో పూర్తిగా నేను ఏకీభవిస్తున్నాను. చాలా అన్యాయాలు జరుగుతున్నాయి, జరగడంలేదనికాదు. ఈ నాడు ఈ ప్రభుత్వము, నేను కూడా తీవ్రంగా ఆందోళన చెందుతున్నాం. అట్లాంటి అవకతవకలు జరగకుండా అరికట్టడానికీ, కనీసం వచ్చే సంవత్సరం నుంచైనా ఒక కార్యక్రమాన్ని రూపొందించి, తగిన సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ఏ అవకతవకలు జరగకుండా వుండడానికి తగిన ఏర్పాట్లు చేయాలనే నిర్ణయంనున్నది, తప్పకుండా అది కూడా జరుగుతుందని నేను తమకు మనవి చేస్తున్నాను ఈ సందర్భంలో గౌరవ సభ్యులందరూ కూడా మాతో సహకరించవలసిన అవసరం వుంది గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలోను వసతి గృహాలు ఏర్పాటు చేసి నప్పుడు వేలాది రూపాయలు ఖర్చుపెడుతున్నాం, సిబ్బందిని వేస్తున్నాం. కేవలం వాటిపై ప్రభుత్వాధికారుల అజమాయిషీ మాత్రమే వుండడంకాదు. అనేక ఫిర్యాదులు వస్తూవుంటే అన్యాయాలు జరుగుతూవుంటే అధికారులుకూడా బాధ్యత వహించే సంఘటనలు ఎన్నోవున్నాయి. కాని అందరూ కూడా ఆ వసతి గృహాల్లో జరుగుతున్న అన్యాయాలను స్వయంగా పరిశీలన చేసి వారిపై ఫిర్యాదులు చేసి ఈ వసతి గృహాలను సక్రమంగా నడిపించడానికి వారి సహాయ సహకారాలుకూడా అవసరంవుంది. వారు సలహాలు ఇవ్వవలసిన అవసరం కూడా వుందని హృదయపూర్వకంగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమస్యలు పరిష్కారం కావడానికీ, ఈ దుర్మార్గాలు పోవడానికి పెద్దలందరూ సహకరించాలని నేను మనవి చేస్తున్నాను. శ్రీమతి మల్లు స్వరాజ్యంగారు భోజనాలు కొలిచి పెడుతున్నారనే విషయం మనవిచేసారు. కొలిచి పెట్టె విధానం హాస్టల్సులో లేదు. ఆ హాస్టలు నిర్వహిస్తున్న బాధ్యులైనటువంటి వారు చేస్తున్న పొరపాట్లు తప్ప అటువంటి పద్ధతి లేదు. పూర్తిగా వారికి కావలసిన విధంగా రేట్లు పెంచినారు. వారికి రెండు పూటలా భోజనం, ఒక పూట ఫలహారం ఇచ్చేవిధంగా కట్టుదిట్టమైన ఏర్పాటు జరిగింది. ఏదైనా పొరపాట్లు జరిగితే వాటిని నిర్వహిస్తున్నవారి వల్ల జరిగే లోపాలే తప్ప పిల్లలకు చాలీ చాలని కూడు పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదు. ప్రభుత్వం ఆ విధమైన గ్రాంట్లు ఇవ్వలేదని శ్రీమతి మల్లు స్వరాజ్యంగారికి మీద్వారా మనవిచేస్తున్నాను.

ఇకపోతే హరిజనులపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. వాస్తవమే. జరుగుతున్నాయి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—(శ్రీమతి మల్లు స్వరాజ్యం గారిని ఉద్దేశించి) నేను అనుమతించడంలేదు. వారు పూర్తి చేసిన తరువాత మీరు చెప్పండి.

శ్రీమతి మల్లు స్వరాజ్యం.—అధ్యక్షా! వాస్తవంగా ఎట్లాంటి పొరపాట్లు జరుగుతున్నాయో రుజువుచేస్తాను.

12-10 p.m. శ్రీ కె. రంగారావు :—అధ్యక్షా, వారు పొరపాటుగా అంటున్నారని నేను అనడంలేదు. కొన్ని చోట్ల వాటిని నిర్వహించేవారి బాధ్యతారహితమైన పొరపాటు అలాంటివి జరుగుతున్నాయేగాని ప్రభుత్వం మాత్రం చాలీచాలని కూడు పెట్టాలనే ఉద్దేశంతో బోర్డింగ్ గ్రాంట్సు ఇవ్వడంలేదు. వారికి సరిపడే భోజనం పెట్టడానికి మాత్రమే గ్రాంట్లు ఇచ్చాము. ఇటీవలనే పెంచిన విషయం కూడా తమరికి మనవిచేస్తున్నాను. కొన్ని పొరపాట్లు జరగడంలేదని అనడంలేదు. పొరపాట్లు జరుగుతున్నాయేగాని కొలిచి పెట్టడం ప్రభుత్వ విధానంకాదు నేను తెలంగాణాలోని ఒక హాస్టలుకు వెళ్ళి చూసినప్పుడు ఒకతను ఒక పాత్రతో కొలిచి పెడుతున్నాడు. వార్డెన్ లేడు అప్పుడు అక్కడ కుక్ వున్నాడు. నేను ఆ పాత్రనుకూడా తీసుకవచ్చి డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేరుకు అప్పగించడంకూడా జరిగింది. అది నేను మొట్టమొదట హరిజన సంక్షేమ శాఖను నిర్వహించే సమయంలో జరిగింది నా దృష్టికికూడా అటువంటి విషయాలు వచ్చాయి. కాని అది ప్రభుత్వ విధానం మాత్రం కాదని మనవిచేస్తున్నాను. ఇకపోతే అత్యాచారాల విషయంలో ఆందోళన వెలిబుచ్చారు. మాకు కూడా ఆందోళన ఉంది ఏదైనా కూడా జరిగిన తరువాతే మనకు తెలుస్తుంది కాని తప్పు జరగకుండా ప్రతివారి దగ్గరా మనం కాపలా పెట్టమనేది సాధ్యంకాదు. జరిగిన తరువాత ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొంటోందా లేదా అనేది తమరు ఆలోచనచేయండి. ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొంటోంది. కొంతమంది పెద్దలు వారి అభిప్రాయాన్ని తెలుపుతూ మానభంగాలు జరిగిన తరువాత 4 వేలు ఇస్తున్నారు, నాలుగు వందలు ఇస్తున్నారు అని చెబుతున్నారు. మరి అన్యాయం జరిగింది గనుక జరిగిన దానికి విచారించి ఎవరో చేసిన దుర్మార్గమైన చర్యవల్ల ఆమెకు ఇబ్బంది కలిగింది కాబట్టి, ఆమె బయటకు వెళ్ళలేని పరిస్థితిలోవుంది కాబట్టి ఏదో వారికి తాత్కాలికంగా కొంత ఆర్థిక సహాయం చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం తప్ప మానభంగం జరిగినందుకు ప్రతిఫలంగా కొంత ఇచ్చి కన్నీటి తుడుపుగా వారిని సంతృప్తి పరచాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. ఆ తరువాత బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుంది. మేముకూడా ప్రజలచేత ఎన్నుకోబడిన వాళ్ళమే, మీకు కూడా ప్రజలతో సంబంధాలు ఉన్నాయి. మేము కూడా ప్రజల వద్దకు వెళ్ళే వాళ్ళమే అనే విషయాన్ని గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. ఇకపోతే అస్పృశ్యతను గురించి పెద్దలు మనవిచేసారు. మాకుకూడా చాలా

భావం ది సమానత్వం రావాలి ఈదేశంలో పేదవారికి మేలు జరగాలిఅని పెద్దలు అన్ని వర్గాలలోనూ వున్నారు. కాని కొన్ని గ్రామాలకు వెళ్ళిచూస్తే వారిదగ్గర వుండే పాలేరుయొక్క గిన్నె, చెంబు ఇవాళ గోడచాట్లో పెట్టె విధానం గ్రామీణప్రాంతాలలో ఇంకా పోలేదు. దానికి బాధ్యులు ఎవరు? ప్రభుత్వం చట్టం చేసింది, శాసనాలు చేసింది. ఆ చట్టాలూ, శాసనాలు అమలు జరిపేది అధికారులు మాత్రమేనా? కాదు దానిని గౌరవించవలసిన బాధ్యతా, అనుసరించవలసిన బాధ్యతకూడా గ్రామాలలోవున్నటువంటి పెద్దలకు ఉందని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని ఎవరూ కాదనలేరు. ఈ అస్పృశ్యత పోవాలంటే కేవలం చట్టాలు శాసనాలు చేసినంత మాత్రాన చాలదు. పెద్ద వాళ్ళు 24 గంటలు చాకిరిచేసే పాలేర్ల యొక్క కంచాలు, చెంబులు గోడ చావిట్లో పెట్టే విధాన రూపుమాపడానికి పెద్దలుకూడా వాలంటరీగా ముందుకు ఏనాడు వస్తారో ఆనాడు ఈ సమాజంలోని అస్పృశ్యత పోతుంది తప్ప మరొక విధంగా కాదనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ వి. మచ్చిందర్ రావు (సికిందరాబాద్ కంటోన్మెంట్) :—అటువంటి వారికి కాంగ్రెసు టికెట్టు ఇవ్వమని చెప్పండి.

శ్రీ కె. రంగారావు :—కాంగ్రెసు టికెట్టు లేదు ఈ వేళఅస్పృశ్యత పోవాలి, సోషలిజం రావాలి, సమానత్వం కావలి. హరిజనులు మంచిగా బ్రతకాలి, హరిజనలకు అన్యాయం జరుగుతోంది అని కేకలు వేసే అనేక మంది పెద్దల ఇండ్లలో పనిచేసే వారియొక్క చెంబులు గోడ సావిళ్లలోవున్న విషయాన్ని ఎవరూ కాదనలేరు అందువలన కేవలం నినాదాలు చేయడమే కాదు, ఉపన్యాసాలు ఇవ్వడమే కాదు, వారివలన ఇన్‌జస్టిస్ జరుగుతోందో వారుకూడా చిత్తశుద్ధితో ముందుకువచ్చి వాలంటరీగా అంగీకరించి దానిని అంత మొందించడానికి ప్రయత్నం చేసినప్పుడే ఏ దుర్మార్గమైన విధానమైనా ఈ సమాజంలో అంతమొందుతుంది తప్ప చట్టాలు, శాసనాల ద్వారా దానిని అంత మొందించలేరనే విషయాన్ని తమకు మనవి చేస్తున్నాను

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :—అధ్యక్షా, మా జిల్లాలో రైతు కూలీలలోకి వ్యవసాయ కార్మికులు వస్తే వాళ్ళు నీళ్ళు నిరభ్యంతరంగా త్రాగుతారు. కాని దురదృష్టం ఏమిటంటే హరిజనులు అనబడే వాళ్ళలోనే ఒకరు తెచ్చిన నీళ్ళు మరొకరు త్రాగడంలేదు. దానికి ఏమైనాచేయాలి.

శ్రీ కె. రంగా రావు :—అధ్యక్షా, శోభనాద్రీశ్వరరావు గారికి తెలియదు కాని నాకు తెలుసు. భారతదేశంలో రెండు సంవత్సరాలలో ఎన్ని దుర్మార్గాలు జరిగాయో ఎవరూ చెప్పడానికి వీలులేదు. ఎవరికి తెలియనివి కావు ప్రజలను కాల్చినారు.

(ప్రతిపక్ష స్థానాలనుంచి గొడవలు)

వారి అభిప్రాయాలను వారు వ్యక్తం చేయడానికి అవకాశం వున్నప్పుడు మా

అభిప్రాయాన్ని చెప్పడానికి కూడా మాకు అవకాశం వుండాలి. వాస్తవాన్ని చెప్పుతున్నప్పుడు వారు ఉలికిపడకూడదు, నిజాన్ని మాట్లాడుతున్నప్పుడు భయపడకూడదు. ఉన్న పరిస్థితులను వివరిస్తున్నప్పుడు వారు జంకకూడదు. వారు ఓర్పుతో వినాలి, అది వారి బాధ్యత. ఎవరి రెండు సంవత్సరాల పాలనలో ప్రజలను కాల్చినారో, ఎవరి రెండు సంవత్సరాల పాలనలో తుపాకులతో కాల్చి మంటలలో వేసినారో, ఎవరి రెండు సంవత్సరాల పాలనలో పడుకోబెట్టి కాల్చి వారి రూపాన్ని బూడిదగా మాత్రమే చూపినారో ఈ దేశంలో ఎవరూ వారికి చెప్పవలసిన అవసరంలేదు. ఈ విషయాన్ని ఈ రాష్ట్ర శాసనసభలో షా కమిషన్ మీద మాట్లాడినప్పుడు ఈ దేశానికి వివరించినాను ఉన్నమాట అంటే ఉలిక్కి పడవలసిన అవసరంలేదు, ఉన్నమాట చెబుతుంటే భయపడవలసిన అవసరంలేదు, వాస్తవాన్ని మాట్లాడతూవుంటే ఇద్దు పడవలసిన అవసరంలేదు. అది ప్రజాస్వామ్యంకాదు. అదే మీ విధానం అయితే మాకు మాత్రం అవకాశం ఇవ్వండి.

వారు మాట్లాడినంత సేపు, వారు చెప్పినంత సేపు విమర్శించినంత సేపు నోరు కదపకుండా పెన్‌తో పేపర్ మీద వ్రాసుకున్నాను. మేము ఏ విధమైన అభ్యంతరము పెట్టలేదు. (యింటర్‌ప్షన్స్)

నా అభిప్రాయం ప్రకటించనివ్వండి ఇది వాస్తవం కాకపోతే ప్రజలు తీర్పుచెబుతారు. ఇది వాస్తవం కాదని రుజువు చేయండి చేసకోకపోతే వారుకూడ వారి అభిప్రాయాన్ని ప్రకటించమనండి. గౌరవసభ్యులు వెంకయ్యనాయుడుగారు మనవి చేసినట్లుగా నేను యిది ప్రభుత్వ అభిప్రాయంగానే చెబుతున్నాను ప్రభుత్వం చట్టాలు చేసినది. శాసనాలు చేసినది, ఈ శాసనాలు అమలు జరపాల్సినది ఎవరు? గౌరవించవలసినది ఎవరు? ఆ శాసనాల మేరకు ప్రజలకు మేలు చేకూర్చవలసిన వారు ఎవరు? కేవలము మేము మాత్రమే కాదు. మాకు సంబంధించిన ప్రజలు, మీకు సంబంధించిన ప్రజలు అని మాత్రం మనవి చేస్తున్నాను వరకట్నం గురించి శ్రీమతి- మల్లు స్వరాజ్యం గారు చెప్పినారు. ఏ శాసనం అయినా ఏ విధానమైన దానితో జనానికి న్యాయం చేకూర్చాలంటే కేవలం చేసిన వారు మాత్రమే అందిస్తారని పెద్దలు అనుకుంటున్నారని నేను అభిప్రాయపడటంలేదు. ప్రజలుకూడా సహకరించాలి. మీకు మాకు అందరికి సంబంధించిన ప్రజలందరు సహకరించినాడే ఆ శాసనాలు సత్ఫలితాలను యిస్తాయి. ఈ సమాజాన్ని ముందుకు తీసుకపోతాయి. ఆర్థిక సాంఘిక దృష్టిలో తరతరాలుగా బాధపడుతున్నటువంటి ప్రజలగురించి శూన్య హస్తాలు శుష్కప్రియాలతో ఉపన్యాసాలు చెప్పవలసిన అవసరం లేకుండ పోతుంది ఈ దేశంలో అని మనవి చేస్తున్నాను చట్టాలు అమలు చేసినాము.

12-20 p.m. శ్రీకాకుళం జిల్లాలో హాస్టల్ విషయం చెప్పారు. నేను ఓపెన్ చేసివచ్చిన హాస్టల్. శ్రీరామమూర్తి గారు మనవి చేస్తు అది యింకా ఓపెన్ చేయలేదు అన్నారు. 20 రోజుల క్రితం దానిలో పిల్లలను పెట్టడం జరిగింది. రాత్రి మా అధికారులతో దాని సమాచారం సేకరించడం జరిగింది. ఆ సమాచారం ప్రకారం 20 రోజుల

క్రితం దానిలో పిల్లలను పెట్టారు ఇంత వరకు ఎందుకు పెట్టలేదు అని అడిగితే లెట్రిన్స్, బాత్‌రూమ్స్, వాటిలో ఏదో లోపము జరిగి అవి పగిలి పోవడంవల్ల అధికారులు పరిశీలన చేసి సరైన పద్ధతి తీసుకొని పోవాలి లేకపోతే ప్రమాదం జరుగుతుందేమోననే భయంతో, ఆందోళనతో దానిని సరిచేసిన తరువాత వారిని తీసుకువెళ్ళడం జరిగిందని మనవి చేస్తున్నాను. పాలకొండలో సుబ్బారావుగారు మెమొరాండం ఇచ్చారు. [illegible] నసబు అనే గ్రామ ఉద్యోగి అక్కడ హాస్టల్‌లో విద్యార్థినిని చెరచినాడు అనే విషయం. అక్కడ రెచ్చ చెడము జరుగలేదు. వెంటనే మా అధికారులు సమాచారం సేకరించడం జరిగింది ఆ సమాచారం ప్రకారం ఆ గ్రామ ఉద్యోగిని ఆర్. డి. ఒ. గారు ఎంక్వయిరీ చేయడం, సస్పెండ్ చేయడం జరిగింది. ఆ విద్యార్థిని మాత్రం హాస్టల్ నుంచి వెళ్ళగొట్టడం జరుగలేదు. కాని నీ ప్రవర్తన మంచిది కాదు కనుక నిన్ను ఎందుకు బైటకు పంపించకూడదు అని షోకాజ్ నోటీసు యివ్వడం జరిగింది. ఆ షోకాజ్ నోటీసు కూడ ఎంక్వయిరి చేసి విత్‌డ్రా చేయమని చెప్పినాము. కాని విద్యార్థి మాత్రం ప్రస్తుతం హాస్టల్లో వున్నదని మనవి చేస్తున్నాను. [illegible] సలహాలు యిచ్చినారు. అన్ని అభిప్రాయాలతో మేము ఏకీభవించకపోయినా కొన్ని అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాము. కొన్ని విషయాలలో ఏకీభవించలేకుండా వున్నాను. ఏది ఏమైనప్పటికి ఈనాడు రాష్ట్రప్రభుత్వం ప్రజలు తమకు అప్పజెప్పినటువంటి అధికారం ద్వారా ఈ ప్రజలకు ఏదో ఒకరూపంలో సరైన న్యాయాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు తీసుకొని అమలు జరుపడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. శ్రీమతి మల్లిస్వరాజ్యంగారు చెప్పినారు. హాస్టలు విద్యార్థులు ఆందోళన చేసిన తరువాత, వాటిని నిర్బంధించిన తరువాత ఎన్నో యిబ్బందులు వచ్చిన తరువాత రేట్స్ పెంచినారని చెప్పారు. వారు ఆందోళన చేసిన మాట వాస్తవమే. అంతకుపూర్వమే ప్రభుత్వం ఈ రేట్స్ పెంచాలి. యిన్నదున్నటువంటి రేట్స్ ఏనాడో యిచ్చిన రేట్స్. కనుక పెంచాలి అనే ఆలోచన వున్నది. అనేక సందర్భాలలో కాబినేట్ మీటింగులో మేము చర్చించడం జరిగింది. ఆర్థిక శాఖా మంత్రిగారు ఉదారంతో పెంచడానికి అంగీకరించిన విషయం కూడ నేను మనవి చేయదలచుకొన్నాను. దానిని తీసుకోవడానికి ప్రాసెస్ జరగాలి కనుక వెంటనే ప్రకటించడానికి వీలులేదు. ఒక కార్యక్రమం రూపొందించుకొని ప్రకటించే నాటికి కొన్ని దురదృష్టకరమైన సంఘటనలు జరిగినాయి. విద్యార్థులు కొంత ఆందోళన చేసినారు, ఆ ఆందోళన కొంత సక్రమంగా వున్నా కొంత అక్రమంగా కూడా చేయడం జరిగింది. ఏమైనప్పటికి ఆందోళన ఫలితంగానే కాదు. ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే విధానంలో ఒకసూత్రంగానే వారికి రేట్స్ పెంచాలనే అభిప్రాయంతో పెంచడం జరిగింది. ఈనాడు మన రాష్ట్రంలో ఈ విద్యార్థులకు యిస్తున్న రేట్స్ పరిశీలనచేసి నట్లయితే కేరళ తప్ప భారతదేశంలో ఎక్కువ రేట్స్ యిలాంటివి విద్యార్థులకు యిచ్చే పరిస్థితి ఏ రాష్ట్రంలో లేదని

మనవిచేస్తున్నాను. పెద్దలు యింకాకొన్ని విషయాలు మనవి చేశారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటాము. భవిష్యత్‌లో ఏ కార్యక్రమం అయినా సరే వారి మేలుకోసం వారిని బాగు చేయడం కోసం వారి ఆర్థిక సాంఘిక దుస్థితి తొలగించడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామనే మనవి చేస్తున్నాను. భవిష్యత్‌లో రెండు లక్షల యిళ్లు కట్టాలి అంటున్నారు. రెండు లక్షల యిళ్లకు కావలసిన ఫైనాన్స్ కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఫైనాన్స్ సఫిషియంట్‌గా వున్నది. ఫుడ్ ఫర్ వర్క్ ప్రొగ్రామ్ ఉన్నా లేకపోయినా ఈ కార్యక్రమం మాత్రం ఆపు చేయబడదు. ఇది కొనసాగుతుంది. మేము పెట్టుకొన్న ధ్యేయం ప్రకారం 4, 5 సంవత్సరాలలో పూర్తి చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నదని మనవి చేస్తున్నాను. కొంతమంది పెద్దలు అంబర్‌పేట హాస్టల్ విషయం చెప్పినారు. ఆ విషయంలో మేము మా అధికారులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నాము: దీని ఏదో విధంగా మార్పు చేయాలని, అవసరం అయితే హాస్టల్ భవనం నుంచి విద్యార్థులను వేరే చోటకి తీసుకపోయి మంచి రెసిడెన్షియల్ లొకాలిటిలో ఏర్పాటు చేయాలనే డెసిషన్ కూడ తీసుకున్నాము. తగిన బిల్డింగ్ దొరకడానికి ప్రయత్నిస్తున్నాము. అవసరంగా వారిని స్కాటర్ చేసి రెండు మూడు ప్రాంతాలలో పెట్టి ఈ నాడు ఆందోళన చెందే విధంగా ఉన్నటువంటి దుస్థితిని తొలగిస్తామని మనవి చేస్తున్నాను.

ఇండ్లస్థలాల విషయంలో ఒక సంగతి సంతోషంగా చెప్పదలచుకొన్నాను. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రులతో సహా ఇళ్ల స్థలాలకు స్టే ఇచ్చారు. దాదాపు 200 మంది చాల ముఖ్యమైనవారు స్టే కోసం వచ్చినప్పుడు నేను నిరాకరించినప్పుడు వారు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లినప్పుడు కూడ ఇండ్ల స్థలాలకు స్టే యిచ్చే సమస్య లేదు. అని నిర్మొహమాటంగా నిరాకరించినారు. అది చాల సంతోషకరమైన విషయం. రికార్డ్స్ చూస్తే లోగడ హరిజన శాఖలు నిర్వహించిన మంత్రులు అనేక మంది స్టే యిచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఒక ముఖ్యమంత్రిగారు దాదాపు 60,70 స్టేలు యిచ్చినారు. మా ప్రభుత్వం మాత్రం ఎవరికీ స్టే యివ్వదలచుకోలేదు. స్వరాజ్యమ్మగారు చెపుతూ గుంటూరు జిల్లాలో రూ. 4 కోట్లు కావాలి. మీరు ఎడ్వాన్స్ పొజిషన్ తీసకోమన్నారు. ఎట్లా ఈ డబ్బు అన్నారు వారికి ఏమైనా వ్రాసినారో ఏమో గాని మాకు మాత్రం ఆ విధంగా వ్రాయలేదు మాకు అటువంటి కాబిదులు కలెక్టరు దగ్గర నుంచి రాలేదు. మేము యిచ్చిన డబ్బు ఒకే జిల్లాకు రూ. 4 కోట్లు అవసరం లేదు. నాలుగు కోట్ల రూపాయల విలువ గలిగినటువంటి భూమి ఒకే జిల్లాలో తీసుకుంటే దీవవంతు మాత్రమే ఈ నాడు ఉన్నటువంటి విధానం ప్రకారం మేము యివ్వవలసిన అవసరం ఉంటుంది. ఒకే జిలాలో 4 1/5 కోట్ల రూపాయలు యివ్వవలసిన అవసరం లేదు. ఎరియర్స్ యివ్వవలసివస్తే యిన్‌స్టాల్‌మెంట్స్‌గా పే చేయవలసిందే ఎరియర్స్ ఏ జిల్లాలో లేవు. ముఖ్యమైన ప్రదేశాలలో ఆలస్యంఅవుతుందని అనుకుంటే అడ్వాన్స్ పొజిషన్ కూడ తీసుకొమ్మని ప్రభుత్వం ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆర్ఫనేజ్ బోర్డింగ్ హోమ్స్‌లో యిదివరకు 10 మాసాలు నెలకు 40 రూపాయల

చొప్పున యిచ్చే విధానం ఉండె. ఈనాడు మా ప్రభుత్వంవారు సంవత్సరం పొడుగునా ఆర్ఫనైజ్ బోర్డింగ్ హోమ్స్‌లో ఉండే అనాథలకు నెలకు 50 రూపాయలు చొప్పున యివ్వడానికి నిర్ణయం చేయబడింది. భవిష్యత్‌లో పెద్దలు యిచ్చిన అమూల్యమైన సలహాలు దృష్టిలో పెట్టుకొని కార్యక్రమం రూపొందించి వీరియొక్క పరిస్థితులు బాగు చేయడానికి తగిన కార్యక్రమాన్ని తీసుకుంటామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఉమెన్ వెల్‌ఫేర్‌కు సంబంధించిన మంత్రిగారు రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు, వారి తరఫున రిప్లయ్ చేసివ్వడానికి తమ పర్మిషన్ తీసుకున్నాను. సాధ్యమైనంత వరకు ఆ డిమాండ్సుకు సంబంధించిన విషయం నేను మనవిచేస్తాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— సోషల్ వెల్‌ఫేర్ డిమాండుపైన సమాధానం పూర్తయిన తరువాత చెబుదురుగాని. 12-30 p. m.

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్:—అధ్యక్షా, హాస్టల్ కార్యక్రమం ప్రభుత్వం పెద్ద యెత్తున తీసుకున్నది, అందుకు అభినందనలు తెలుపుచేస్తున్నాను. క్రిందటి సారి డిమాండుకు రిప్లయ్ యిస్తూ మంత్రిగారు ఒక్కొక్క జిల్లాలో యీ కార్యక్రమం ఏవిధంగా వున్నదో ఎసెస్‌మెంట్ రిపోర్టు తెప్పించి యిస్తామన్నారు. ఇంతవరకు రాలేదు. ఇప్పటికయినా ఇప్పిస్తారా?

శ్రీ డి మునుస్వామి (కోడుమూరు):— అధ్యక్షా, గౌ. మంత్రిగారు బడ్జెట్ డిమాండుపై చర్చకు సమాధానమిస్తూ కొన్ని విషయాలు చెప్పారు. అయితే, హరిజనుల ఆర్థిక విధానాన్ని గురించి ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటో వారు ఎక్కడా చెప్పలేదు. ఇంక, మన ఆర్థిక మంత్రిగారు యిచ్చిన రిప్లయ్‌లో— యీ రాష్ట్రంలో భూ కమతాల చట్టం క్రింద సుమారు 12 లక్షల ఎకరాలు ఉన్నవని, అందులో సుమారు 8 లక్షల ఎకరాలు లిటిగేషన్‌లో వున్నదని, చెప్పారు. పోతే, ఆ మిగిలిన నాలుగెకరాల భూమిలో ఎంత సాగుకు లాయకీగా వుందో తెలియదు, సాగుకు లాయకీ అయిన భూమిని హరిజనులకు ఎంత పంచారో మాత్రం మంత్రిగారు చెప్పలేదు. ఆర్థిక విధానాన్ని మెరుగుపరిచినప్పుడే హరిజనులు ఇతర కులాలవారితో బాటు ముందుకు రావడానికి వీలవుతుంది. కేవలం ఇళ్ల స్థలాలు తప్ప మరే కార్యక్రమమూ కనబడడం లేదు. దీనివలన హరిజనుల ఆర్థిక పరిస్థితేమీ బాగుపడదు. ఇప్పుడు మంత్రిగారివద్ద ఇన్‌ఫర్‌మేషన్ లేకపోతే, రేపు అయినా వారు క్లుప్తంగా నాకు సమాధానం ఇవ్వాలి. తరువాత, అన్‌టచబిలిటీ గురించి చెప్పారు. ఆర్. టి. సి. బస్సులపై—అన్‌టచబిలిటీ ఈస్ ఎ క్రైమ్, అన్‌టచబిలిటీ ఈస్ ఎ సిన్; అన్‌టచబిలిటీ ఈజ్ అన్‌కాన్‌స్టిట్యూషనల్—అని యీ విధంగా రాస్తున్నారు. ఇది ఏవిధంగా అన్‌టచబిలిటీని తీసివెయ్యడానికి ఉపయోగపడుతుంది? తాటికాయంత అక్షరాలతో యీ కమ్యూనిటీ గురించి ఎడ్వర్‌టైజ్‌మెంట్ చేస్తున్నట్లుగా వుంది తప్ప మరేమీకాదు. ప్రతి వారూ దీనిని చదివి నవ్వుతున్నారు. మంత్రిగారు దీనిని గురించి కూడా ఆలోచించి చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. మశ్చీందరరావు:— అధ్యక్షా, వాటర్, ఎలక్ట్రిసిటీ మొదలయిన వసతులు లేని భవనాలు హాస్టల్స్ కొరకు తీసుకున్నారు. వాటిని ఇంతవరకు అక్కడనుంచిమార్చలేదు, వసతులు ఏర్పాటుచెయ్యలేదు, ఆ హరిజన విద్యార్థులు అక్కడనే వున్నారు. వారి గురించి మంత్రిగారు చెప్పలేదు. అలాగే హరిజనులపై అత్యాచారాలు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నవి. హౌస్ కమిటీ రికమెండ్ చేసింది. ఆ రికమెండేషన్ ఇంతవరకు అమలుజరపలేదు. మంత్రిగారు దాని గురించికూడా చెప్పాలి, ఎప్పుడు అమలు జరుపుతారో.

శ్రీ కె. రంగారావు —అధ్యక్షా, అళ్వార్ దాస్‌గారు అడిగిన సమాచారం ప్రస్తుతం నా వద్ద లేదు. తప్పకుండా వారికి తెప్పించి అందజేస్తాను. పెద్దలు మునుస్వామిగారు హరిజనుల ఆర్థిక పరిస్థితి గురించి అడిగారు. మిగులు భూములు ఎంతవరకు పంచారని అడిగారు. ఆ సమాచారం కూడా నేను తెప్పించి వారికి అందజేస్తాను. బస్సులపై అన్‌టచబిలిటీ రిజ్ ఎ సిన్ మొదలయినవి నేను కూడా చూశాను. అయితే అది పబ్లిసిటీ కొరకో, ప్రభుత్వ ప్రయోజనం కొరకో వ్రాసి నటువంటిది కాదు. ఎవరయినా అనుసరిస్తూ వుంటే అట్లా అనుసరించకూడదని హెచ్చరిక అయి ఉంటుంది. దానివలన న్యూనత కలుగుతుందని పెద్దలు, హరిజన నాయకులు అనుకుంటే, దానిపై మనం కూర్చుని ఒక నిర్ణయం తీసుకోవచ్చు. అది పెద్ద సమస్య కాదు. మశ్చీంద్రరావుగారు హరిజనులపై అత్యాచారాలు, హౌస్ కమిటీ రికమెండేషన్స్ గురించి అడిగారు. అత్యాచారాలు జరగడము లేదని నేననడం లేదు. అత్యాచారాలు జరుగుతున్నవి. ఆ రికమెండేషన్స్ ప్రభుత్వం అమలుజరుపుతుంది. ఎక్కడయినా అత్యాచారాలు జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటున్నది. ఈ విషయంలో ప్రభుత్వం చాలా ఎలర్టుగా వున్నదని మనవిజేస్తున్నాను. వసతులు లేని హాస్టల్ భవనాల గురించి, భవనాలు కట్టాలని నిర్ణయం చేశాము అన్ని వసతులతోను కట్టాలని, హాస్టల్ విద్యార్థులకు ఇబ్బంది లేని విధంగా భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో అటువంటి ఇబ్బంది వుండదని మనవిజేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:—అధ్యక్షా, మంత్రిగారు గంభీరంగా ఉపన్యసిస్తూ సిలహాలు ఉపదేశాలు, ధర్మాలు బోధించారు. అందుకు వారికి అభినందనలు కాని, ఇది శుష్కప్రియాలూ, శూన్యహస్తాలూ అన్నట్లుగా ఉంది. వారు చెప్పిన దానిలో— యీనాడు హరిజనులకు సామ్యవాదం కావాలని చెప్పిన పెద్దలే ఇటువంటి అన్యాయాలు చేస్తున్నారని తెలుసు—అన్నట్లుగా వారు చెప్పారు, కాని పేరు చెప్పలేదు. ఆ పేరు చెబితే అది సరియైన సమాధానం అవుతుంది. అంతే గాని, పబ్లిక్ ప్లాట్‌ఫారమ్స్‌పై ఉపన్యాసం లాగా యిక్కడ కూడా ఉపన్యాసం చేస్తే దానివలన వుపయోగమేమిటి? ఇది చాలా సీరియస్ మాటర్. తప్పకుండా అది ఎవరని వారి దృష్టికి వచ్చింది? ఎవరిగురించి ఆ నేరారోపణ వచ్చింది? వారిపై తీసుకున్న చర్య ఏమిటి? అది స్పష్టీకరించవలసిన అవసరం ఉన్నది అలాగే అత్యాచారాలగురించి స్పష్టమైన కేసులుఏమివున్నవో, వారిపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నదో కూడా చెప్పాలి. ఆ విషయం గురించి మంత్రిగారు

సమాధానం చెప్పలేదు అత్యాచారాలు, అరాచకాలు జరగకుండా వుండడానికి ఒక కార్యక్రమమేదయినా రూపొందిస్తున్నారా? అని నేను అడిగాను. జరిగిన తరువాత తీసుకునే చర్య రోగం వచ్చిన తరువాత తీసుకునే చర్య అవుతుంది. కాని, రోగం రాకుండా నివారించడానికి తీసుకునే చర్యలు చాలా ప్రధానమైనవి. ఇవి రోజురోజుకూ మితిమీరిపోతున్నవి. రెండేళ్ళు జనతా పార్టీ చేసిన దానికీ, దీనికీ ఏదో సంబంధం వున్నట్లు వారు చెప్పారు. పైన రెండేళ్ళు జనతాపార్టీ ప్రభుత్వంలో ఉన్నది కాబట్టి, ఇక్కడ మేము అత్యాచారాలు జరిపించాము అనే అర్థం వచ్చేట్లుగా వుంది వారు చెప్పింది. ప్రతిపక్షంలో వున్న వారు ప్రభుత్వ చర్యలలోని లోపాలు ఎత్తి చూపడానికే ఉంటారు. ప్రతిపక్షం ప్రభుత్వాన్ని శ్లాఘించాలనుకోవడం పొరపాటు. ఇదులా ఉండగా, ప్రతిపక్షం ఒక విషయం చెప్పినప్పుడు ఉదాహరణలతోసహా సరియైన సమాధానం ఇవ్వవలసి ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. వికలాంగులకు సంబంధించి రూ. 40 ఉండేది రూ. 50లు చేస్తాం అన్నారు. రూ. 50 లతో వికలాంగుడు సర్వాంగ సుందరుడు అవుతాడేమో తెలియదు. రూ. 50 లతో ఈ రోజు ఒక కుటుంబం గడుస్తుందని అనుకున్నారా? క్రిందటి సంవత్సరం రాజధానిలోని వికలాంగుల సభ్యులను తీసుకువెళ్ళి చూపించారు తమ వసతి గృహాలు, ... ఉన్నాయో. వాటి నేమైనా ఇంప్రూవ్ చేసారా? రూ. 10 లైనా పెంచి ... అది చాలదని మంత్రిగారు కూడా ... ఇతర సమస్యల గురించి ఏమి చర్య తీసుకున్నారో చెబుతారా? భూమి ..., ఇండ్ల విషయమై ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు. ... స్థలాలుగా ఎంక్రోచ్ చేసిన భూములలో పేదలకు ... తగాదాలు పెరిగే పరిస్థితులు అక్కడ ఉన్నాయని తెలియచేసాము. మంత్రిగారికి తెలియనిది కాదు. చిన్న రైతుల నుంచి భూములను ఎంక్రోచ్ చేసుకుని దానిని అధిగమించిన భూములను ఎ... చేయాలని సలహా ఇస్తారా అని అడిగాను. దానిపై సమాధానం రాలేదు ఇండ్ల స్థలాల విషయంలో పేదలవద్ద తగాదాలు, కొట్లాటలు, రయటింగ్స్, కోర్టులకు పోవడం జరుగుతున్న దివాటిపై చెప్పాలని కోరుతున్నాను

శ్రీ కె. రంగారావు :—పెద్దలు లచ్చన్నగారు ఇచ్చిన సలహాలు ఉపయోగకరమైనవి. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలంటే మేము చెప్పినవి 12-40 p.m. శుష్క ప్రియాలు కావు, మావి శూన్య హస్తాలు కావు. ఈ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత 2-3 లక్షల మందికి ఇండ్లు కట్టించినాము, మంచి నీళ్ళు ఏర్పాటు చేసాము, లక్షపైగా జనానికి ఇండ్ల స్థలాలు ఇచ్చాం. వసతులు కల్పించడానికి కార్యక్రమం వేసుకున్నాం. ఉద్యోగ వృత్తి కల్పించడానికి ఏర్పాటు చేసాము. మీరైనా మేమైనా, అస్పృశ్యత గురించి ఏవో చట్టాలు చేసినంత మాత్రాన చేక, వాగ్దానాలు చేసిన తమాత్రం చేత, శుష్కమైన మాటల వల్ల ప్రయోజనం లేదని అన్నాను కేసులు ఎక్కడ ఉన్నాయంటే ప్రతి గ్రామంలో ప్రతి పెద్దవారివద్ద ఈ కార్యక్రమం ఉంది. వారి పాలేళ్ళ చెంబులు,

గిన్నెలు గొడ్ల చావిళ్ళలో ఉంటాయి. హరిజనుడిగా నాకు అనుభవం ఉంది, నాకు సంబంధించిన హరిజనుల అనుభవం ప్రకారం కూడా ప్రతి గ్రామంలోను ప్రతి జిల్లాలోను ఉన్న పరిస్థితి అది వాటిపై చర్య తీసుకోవాలంటే ప్రజలు సహకరించాలి కదా. ప్రభుత్వ దృష్టికి తెస్తే చర్య తీసుకుంటాము. మా చిత్త శుద్ధి విషయమై కాదు.

శ్రీ గౌతు లచ్చన్న :—మంత్రిగారికి స్వయంగా తెలుసును అంటున్నారు. ఇక ప్రజలు వారి దృష్టికి వేరే తేవలసిన అవసరం లేదు. అయా సందర్భాలలో ఏఏ ప్రాంతాలలో ఎవరి గురించి వాడారో వారిపై చర్య ఏమి తీసుకున్నారో చెప్పవచ్చు కదా.

శ్రీ కె. ప్రభావతమ్మ (రాజంపేట) :—మూడు పాయింట్లు అడుగుతాను. ఒకటి—ఇండ్ల స్థలాలకోసం ప్రవేటు భూములను క్రొత్తగా ఎక్వైర్ చేయడం లేదు. తీసుకున్న వాటికే కంప్లీట్‌గా డబ్బు కట్టడం జరుగలేదు. అందువల్ల క్రొత్త సైట్సు తీసుకోడానికి ముందుకు రావడం లేదు. క్రొత్తగా భూములు ఇందుకై ఎక్వైర్ చేయడానికి ప్రయత్నం చేయాలి. రెండు—వృద్ధాప్యం పెన్షన్లు చాలా కాలంగా ఇవ్వకుండా ఉండిపోయినవి ఉన్నాయి. ఎడిషనల్‌గా ఎవరికి ఇవ్వడం లేదు ఈ విషయమై ఏమి చేస్తారు? మూడు ఇండ్ల స్థలాలు ఇచ్చిన వారికి ఇండ్లు కట్టించే పెద్ద కార్యక్రమం చేపట్టాం. ఒక హరిజన చేరిలో 40 మందికి స్థలాలు ఇచ్చాం అనుకోండి. 40 మందికి ఒకే పిరీడ్‌లో ఇండ్ల కన్‌స్ట్రక్షన్ తీసుకోవాలి. 20 మందికి ఇప్పుడు కట్టి మిగతా 20 మంది ఆగాలంటే వారిలో వారికే డిఫరెన్సెస్ వస్తున్నాయి. అందుచేత ఒక హరిజన చేరిలో అందరికి ఒకేసారి తీసుకునే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. శ్రీరామమూర్తి :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—ఈ రోజు శుక్రవారం. నాన్-అఫీషియల్ బిజినెస్ ఇప్పటివరకు ఎందుకు తీసుకో లేదు ? దానిని సస్పెండు చేసారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సస్పెండు చేయలేదు. డిమాండ్సు తొందరగా ముగించి తరువాత దానిని తీసుకుందామని అనుకున్నాం. తొందరగా పూర్తి కానివ్వడం లేదుకదా.

శ్రీ గౌతు లచ్చన్న :—మొదటనే తమ దృష్టికి తెచ్చాను. ఒక గంటలో డిమాండ్సు పూర్తి చేసుకుని తరువాత గంట నాన్-అఫీషియల్ బిజినెస్‌కు ఇస్తాం అన్నారు డిమాండ్సుపై నలుగురు మంత్రులు సమాధానం చెప్పాలి. సమాజానికి సంబంధించిన ప్రధానమైన సమస్య కనుక చాలా క్లారిఫికేషన్లు సభ్యులు అడుగవలసి ఉంటుందని అందువల్ల వాయిదా వేయాలని చెప్పాను. ఇప్పుడు అడుగకుండా మానివేస్తే సహకరించినట్లు అవుతుందంటే ఎట్లా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నేను అడుగవద్దన లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :—తమ సలహా అర్థం అదే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నాన్-అఫిషియల్ బిజినెస్ సాయంత్రానికి పెట్టుకుంటే——

శ్రీ గౌతు లచ్చన్న :—అందరూ వెళ్ళిపోయిన తరువాత పెట్టుకోవచ్చు నాన్-అఫిషియల్ బిజినెస్ అని సెక్రటరీగారి సలహానా ? మంగళ వారం సాయంత్రం——

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మంగళ వారం సాయంత్రం వేరే బిజినెస్ వుంది. So, let us take up the non-official business on Wednesday, if possible. or if necessary we shall sit again in the afternoon to-day and complete. I have no objection and it is left to the Hon'ble Members choice.

శ్రీ కె. బాపిరాజు :—సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటువారు యిళ్ళ స్థలాలు యిస్తాము, యిళ్ళు కడతాము అన్నారు. కనీసం 5 సెంట్ల స్థలము యివ్వాలంరా ? ఎంత కాలములో యిస్తారు ? లెటిగేషన్స్ ప్రాబ్లమ్ వుంది దానికి కేటాయించిన డబ్బు అట్లాగే వుండిపోతున్నది రోడ్స్ కి ప్రక్కన, పంటకాలువ గట్లమీద, చెరువు గట్లమీద వెళ్ళే ప్రక్కన లేకండా చేసినా కూడా వారికి నిజమైన సంక్షేమాన్ని కల్గించినవారు అవుతారు బర్రెలు యిచ్చారు. ఎన్ని బ్రతికి వున్నాయి, ఎన్ని చచ్చినాయి అనే లెక్కలు వున్నాయా ? బర్రె యివ్వకుండానే యిచ్చినట్లు వ్రాసినట్లు విన్నాము బర్రె చచ్చిపోయిందని ఇన్సూరెన్స్ మొత్తం వచ్చేదానికి ఆ బర్రెకు కట్టవలసిన మొత్తము కట్టకుండా వుండేదానికి చేస్తున్నారని విన్నాము. ఎన్ని బర్రెలు యిచ్చారు, ఎంతమంది బెనిఫిట్ అయినారు ? తిరిగి ఎంతమంది కట్టారనేది చెప్పాలి. 12-50 p.m.

శ్రీ జ్ఞాన ప్రకాశం :—పేజి 12లో యస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి నెల్లూరు జిల్లాలోను తీసుకొన్న బెనిఫిషియరీస్ 42560 అన్నారు. ఐటమ్ 18 ప్రకాశం జిల్లాలో 9259. స్టేటువైడ్ గా చూస్తే నెల్లూరులోనే బెనిఫిషియరీస్ ఎక్కువగా వున్నారు. 23 జిల్లాల్లో ఎక్కడాకూడ 10 వేలకు మించి లేరు. నెల్లూరుజిల్లా ఎఫిషియెన్సీయా ? లేక యస్.సి. వారు ప్రకాశం జిల్లాలో తక్కువగా వున్నారా ? 6 పాయింట్ ఫార్ములా క్రింద ప్రతి సంవత్సరం 55 లక్షలు ఖర్చు పెట్టారు. దానిలో బావులు, మెషినరీ అని పెట్టారు. 1974నుంచి 1979 వరకు ప్రతి సంవత్సరం 55 లక్షలు ఖర్చు పెట్టారు 1980 మాట దానిలో అసలు చెప్పలేదు. అంటే 6 పాయింట్ ఫార్ములా డ్రాప్ చేశారా ? చేయక పోతే దాని క్రింద బడ్జెటు ఎంత ? హరిజనులపైన ఎట్రాసిటీస్ జరుగుతున్నాయి. పౌర హక్కుల రక్షణ చట్టమును అమలు చేస్తున్నామన్నారు. సివిల్ లిబర్టీస్ కమిటీకి చైర్మన్ ని యింతవరకు ఎందుకు వేయలేదు. ఆ పోస్ట్ ఖాళీగానే వుంది. కమిటీ చైర్మన్ ని అప్పాయింట్ చేసి అత్యాచారాలు జరగకుండా వుండేటట్లు చర్య తీసుకోవాలి. ఆ కమిటీ ఒక చెక్ లాగ పని చేస్తుంది. వెంటనే చైర్మన్ ని వేస్తారా ?

శ్రీ కె. వి. పతి (పుంగనూరు) — గ్రామీణ ప్రాంతాలలోని గృహ నిర్మాణ పథకం క్రింద రూ. 200 లు ఇస్తున్నారు, రూ. 200 లకు ఆహార ధాన్యాలు యిస్తున్నారు. రూ. 200 లకు ఆహార ధాన్యాలు యిచ్చేదానికి కేంద్ర ప్రభుత్వం సప్లై చేయటం లేదని ఈ ప్రభుత్వం వెనుకాడుతున్నది. ఆ విధంగా ఆదేశాలు పంపించారు. ఒమాంకులో 400 యిస్తామన్నారు. ఇది యివ్వడం జరుగుతున్నదా లేదా

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—(1) ఆంధ్రప్రదేశ్‌లో గత 2 సంవత్సరాలలో 2..3 ఘాతను షెడ్యూల్డు కులాలపైన అత్యాచారాలు జరిగినట్లు యస్.సి. వెల్‌ఫేర్ కమిటీ రిపోర్టు చెప్పుతుంది. అది రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వచ్చినదా? వస్తే ఈ అత్యాచారాలను అరికట్టడానికి ప్రభుత్వం యిప్పటివరకు తీసుకొన్న చర్యలు ఏమిటి? రూల్ ఆఫ్ రిజర్వేషన్ గవర్నమెంటు అండ్ ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌లో సక్రమముగా అమలు జరపటంలేదని చాలమంది ఆందోళన వెలిబుచ్చారు. కె. యస్. వేణుగోపాల్ కమిటీ వారు కూడా సంస్థలలో రిజర్వేషన్ రూలు అమలుచేయటం లేదని స్పష్టముగా చెప్పారు. అది మంత్రిగారి దృష్టికి వచ్చినదా ? లేకపోతే యిప్పుడు ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను కాబట్టి చర్య తీసుకుంటారా ? యోగేంద్రనాద్ అనే యస్.సి. టీచర్ ట్రెయినీ ఒక ఫంక్షన్ సందర్భంలో స్టేజిమీద ఉంచి మంత్రిగారు, డైరెక్టరుముందు త్రోసివేశారని పత్రికలలో కూడ వార్త ప్రచురించింది. అది మంత్రిగారి దృష్టికివచ్చినదా ? ఏమి చర్య తీసకొన్నారు.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :—1971-72-73 లో ప్రైవేటు మేనేజిమెంటు హాస్టళ్ళకు యివ్వవలసిన బకాయీల యిస్తామని మంత్రి పద్మనాభరాజు గారు గత బడ్జెటు సమావేశములో చెప్పారు. గవర్నమెంటు శాంక్షన్ చేసిన అడిషనల్ బోర్డర్స్ గ్రాంటు 97 వేలు యివ్వవలసివుంది. అది యిస్తామని మంత్రిగారు హామీ యిచ్చారు. యిప్పుడైనా ఆ మొత్తాన్ని యివ్వబోతున్నారా లేదా ? వృద్ధాప్యపు పించనుకు సిరుడు ఎంత మొత్తమో ఈ సంవత్సరం అంత మొత్తమే ప్రొవైడ్ చేశారు మధ్యలో కొంతమంది చనిపోతూవుంటారు. వారి స్థానములో కొత్తవారిని కలెక్టరు ఇన్‌క్లూడ్ చేసేదానికి అవకాశంవుండేది. దానిమీద యిప్పుడు బ్యాన్ పెట్టారు ఆ బ్యాన్‌ని తొలగిస్తారా లేదా ?

శ్రీమతి జి. ధనలక్ష్మాంబావతి : రూరల్ హౌసింగు స్కీముక్రింద ఇంటికి రు. 400 లు ఖర్చుపెడుతున్నారు. నర్సరావుపేటలో ఈ రకముగా కట్టిన 10 యిళ్లు కాలిపోయినాయి. దానికి రు.150 లకు ఒక పాసంకూడ రావడంలేదు. ఇలా కట్టించిన చాలా యిల్లు కాలిపోయినపుడు వారికి రు. 400 లు యిచ్చేదానికి అవకాశము కలుగజేశారా ? హైస్కూల్ వున్న ప్రతిచోట హాస్టల్ సౌకర్యము వృద్ధాప్యపు పించను కొత్తవారికి యివ్వడానికి అవకాశం వుందా ?

శ్రీ సి.హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—హౌస్‌సైట్స్‌కి సంబంధించి మంత్రిగారు ఎవ్వరికి స్టే యివ్వడం జరగలేదని అన్నారు, యితర గౌరవసభ్యులు

హౌస్ సైట్స్ యిచ్చేటపుడు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ బలి అయి పోతున్నారని చెప్పారు. అలాంటి కేసులలో ప్రత్యామ్నాయ మార్గము వుండాలి. స్టే అయినా యివ్వాలి చిన్నవారి భూములు పోయినపుడు వారు అప్పీలు చేసుకొనడానికి, న్యాయము జరగడానికి ప్రత్యామ్నాయ మార్గము గురించి ఆలోచిస్తారా ?

1-00 p.m.

శ్రీ సి హెచ్. శ్యామసుందరరావు :—రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో, హౌస్ సైట్స్, లోన్స్ విషయంలో జరిగిన మాల్‌ప్రాక్టీసెస్ గురించి దర్యాప్తు జరిపించటానికి ఒక కమిటీ వేస్తారా ?

Sri P. Ashok Gajapathiraju:—Will the Hon'ble Minister kindly inform us whether the Government is following a minimum requirement for children in our Social Welfare hostels. Kindly let us know these requirements.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి :—ఇండ్లు కట్టుకోటానికి 400 రూపాయలు ఇస్తున్నారు. నామమాత్రంగా ఇచ్చే డబ్బులో కట్టే ఆ ఇండ్లు ఎంతకాలం వుంటాయి ? వారికి పర్మెనెంట్‌గా వుండే ఇండ్లు ఎంతకాలంలోపు కట్టిస్తారు ! మంత్రిగారి ఇంటిలో పని చేసే నౌకర్లు, వంటమనుషుల సామానులు ఎక్కడ వుంటున్నాయో మంత్రులు తెలుసుకోంటారా ? వారి వళ్లాలు ఎక్కడ వుంటున్నాయో పరిశీలిస్తారా ?

శ్రీ పి. సుబ్బయ్య :- గ్రామాలలో భూస్వాముల దౌర్జన్యాలు ఎక్కువ అవుతున్నాయి, హరిజనులపైన, బలహీనవర్గాలపైన దౌర్జన్యాలు, మానభంగాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిని అరికట్టి, విచారించటానికి జడ్జీలతో, ఎం.ఎల్.ఏ.లతో ఒక మొబైల్ యూనిట్ లాంటిది ఏర్పాటు చేస్తారా ? నర్సాపూర్ తాలూకాలోని సికిందర్‌పూర్‌లో ఎస్.టి. కార్పొరేషన్‌నుండి బర్రెలు కొంటే స్థానిక భూస్వాములు కౌలు బాకి వున్నారని వాటిని అమ్మించి డబ్బులు తీసుకున్నారని చెపితే పట్టించుకున్న నాధుడు లేడు. అటువంటివాటిని విచారించి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) :—5, 10 ఎకరాలలోపు భూమి వున్న వారినుండికూడా ఎక్వైర్ చేశారు, తండ్రిపేర పట్టా వుంటుంది. నలుగురు మేజర్ కొడుకులు వుంటారు, పోయిన బడ్జెటు సమావేశంలో 5 ఎకరాల లోపు వున్నవారి భూములు తీసుకుంటే ఒకేసారి పేమెంట్ చేస్తామని చెప్పారు. అలా పే చేస్తారా ? అన్‌ఎంప్లాయ్‌మెంట్ స్కీము క్రింద ట్రయినింగ్ ఇచ్చామన్నారు. ఎంతమంది ట్రయినింగ్ అయినవారు వున్నారు, వారికి ఎప్పట్లో ఉద్యోగాలు ప్రొవైడ్ చేస్తారు ?

శ్రీ బి. నారాయణస్వామి (చెక్కలి) :—గ్రామీణ ప్రాంతాలలో పక్కా ఇండ్లు, పూరి గుడిసెలు వేసుకునే హరిజనులకు సబ్సిడి ఇస్తున్నారు. మునిసిపాలిటీలలో వున్న హరిజనులకు ఇవ్వడం లేదు. వారికి కూడా ఇప్పిస్తారా ?

శ్రీ కె. రంగారావు :— అధ్యక్షా, బాపిరాజుగారు అనుమానపడుతున్నారని చెప్పారు వారు పడుతున్నారేమో కాని అటువంటి సమాచారం మా దగ్గర లేదు. ఇవ్వనివి ఇస్తామని, ఎచ్చిపోయారని ఇన్‌స్ట్రక్షన్స్ చేస్తున్న సంఘటనలు మా దృష్టికి రాలేదు. వస్తే, ఎక్కడైనా అన్యాయం జరిగితే తప్పక చర్య తీసుకుంటాము. వెంకయ్యనాయుడుగారు రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి అడిగారు, వారి కున్నంత ఆవేదన ఆందోళనా మాకూ వుంది. ఉన్న పరిస్థితులు తెలుసుకుని భవిష్యత్తులో తప్పక చర్యలు తీసుకుంటాము. కొన్ని ప్రైవేటు సంస్థలలో అమలు జరగని మాట వాస్తవమే. ఆ సంస్థలలో కూడా ఖచ్చితంగా అమలు జరపటానికి చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. మార్జినల్ ఫార్మర్స్, పేద వారి భూములు తీసుకుంటున్నారని చెప్పారు రెండున్నర, మూడు ఎకరాలలోపు వున్నవారి భూములు తీసుకోకూడదని చట్టం వుంది. ఎక్కడైతే హరిజనుల ఇండ్ల స్థలాలకు సేకరించబోతున్నామో అది గ్రామానికి దూరంగా కాకుండా హరిజనులకు దగ్గరగా, గ్రామానికి దగ్గరగా వుండాలని అనుకుంటున్నప్పుడు తప్పనిసరిగా తీసుకోవలసివుంటే మార్జినల్ ఫార్మర్స్ నుండి, స్మాల్ ఫార్మర్స్ నుండి తీసుకోవలసివస్తుంది. అలాగే రెండున్నర ఎకరాల మాగాణి, అయిదు ఎకరాల మెట్టలోపు భూమిని ఇండ్ల స్థలాలకు తీసుకున్నప్పుడు ఆర్థికపరిస్థితి బట్టి ఒకేసారి డబ్బు పే చేయాలని వుంది. ఆ విధంగా జి.వో. వుంది. దానిని భవిష్యత్తులో తప్పకుండా అమలు జరపటానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను లేవటరీస్ గురించి జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి గ్రామంలో అవసరమున్న చోట కుంట భూమిని ఆడవారికోసం మరుగుదొడ్ల కోసం ఎక్వైర్ చేయాలని రీసెంట్‌గా ఆర్డర్స్ వేయడం జరిగింది. దానిని వెంటనే అమలు చేయిస్తామని మనవి చేస్తున్నాను. అశోకగజపతిరాజు గారు మినిమం రిక్వైర్‌మెంట్స్ ఏర్పాటు చేస్తారా అని అడిగారు. కనీస వసతి ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం కొత్తగా నిర్మాణం చేసిన భవనాలలో ఏర్పాట్లు చేస్తున్నాను. అద్దెకు తీసుకున్న భవనాలలో ఏర్పాట్లు చేయటానికి వీలు లేని చోట్ల చేయలేకపోతున్నాము. తప్పకుండా ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ విషయంలో ప్రభావతమ్మగారు మనవి చేశారు. లోగడ సమాధానం చెప్పాను. ఆ పెన్షన్స్‌కు సంబంధించి ఇప్పటివరకు యివ్వవలసిన ఎరియర్స్ యివ్వడం జరిగింది. కొత్తగా ఇచ్చేవారికి మేము శేకన్ చేయలేదు ఎక్కువగా నిధులు సమకూరినపుడు ఆలోచన చేయాలనుకుంటున్నాము. కొంతకాలం యిచ్చి ఆగిపోయిన వారి ఎరియర్స్ పే చేయడం జరిగింది. పెండింగులో వున్నవారి ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ నిధులు సమకూరినప్పుడు ఆలోచన చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— ప్లాన్ ఉందా?

శ్రీ కె. రంగారావు:— దాని మీద ప్లాన్ అనేది ఏమీలేదు. కాని నిధుల కొరత వల్ల యీ కార్యక్రమం చేపట్టడం లేదు. నిధులు సమకూరినప్పుడు

యీ కార్యక్రమాన్ని ప్రోసెస్ చేస్తామని మనవిచేస్తున్నాను. అదేవిధంగా పెద్దలు చెప్పినటువంటి విషయాలు దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో హరిజనుల సంక్షేమం కొరకు ప్రభుత్వం మంచి కార్యక్రమాలు తీసికొని చురుకుగా కొనసాగించాలని దృఢ దీక్ష ఉంది ఆ దీక్షతోనే కొనసాగించి కార్యక్రమాలు అమలు పరుస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— ప్రైవేటు హాస్టల్సు గురించి చెప్పలేదు. 1-10 p.m.

శ్రీ కె. రంగారావు:— శోభనాద్రీశ్వరరావుగారు అప్పుడు ఎం.ఎల్.ఏ. ఉంటే బహుశా ఆ హాస్టల్సును రద్దు చెయ్యాలని కేకలు వేసేవారు. దానిమీద హౌస్ కమిటీని వేశారు. నేషనలైజ్ చేయాలని అవివారి చేతుల్లో ఉండడానికి వీలులేదని చెప్పాము. దానిని పురస్కరించుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సక్రమంగా ఉన్నవాటి ఎరియర్స్ రావడానికి వున్న అవకాశాన్ని పరిశీలన చేయడం జరుగుతోంది. కాని ఆర్థికపరిస్థితులు సమకూరినప్పుడు వారికి యివ్వడానికి ఆలోచన ఉంది. అర్హత ఉన్నవారికి తప్పకుండా ఆ అవకాశం కల్పిస్తాము. శోభనాద్రీశ్వరరావుగారు వ్యక్తిగతంగా కూడా ఈ విషయాన్ని నాదృష్టికి తీసుకు వచ్చారు. ఎగ్జామిన్ చేశాము. ప్రాసెస్‌లో ఉంది. ఏ మాత్రం అవకాశం ఉన్నా సక్రమంగా ఉంటే ఇస్తాము. జ్ఞానప్రకాశంగారు మూడు ప్రశ్నలు అడిగారు, ఒకదానికయినా సమాధానం చెప్పాలి. ఒంగోలు జిల్లా కంటే నెల్లూరు జిల్లాలో ఎక్కువ మంది హరిజనులు వున్నారన్నారు. అది వాస్తవం. అయితే అక్కడ వున్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు, బి. డి. ఓ లు బెనిఫీషియర్స్‌ను ఐడెంటిఫై చేయాలి. అప్లికేషన్సు ప్రోసెస్ చేసి అప్పుల సంస్థలతో సంబంధాలు పెట్టుకోవాలి. ఎక్కడయితే కలెక్టర్సు మిగతా ఆఫీసర్సు చురుగ్గా ఆలోచించి యీ కార్యక్రమాన్ని కొనసాగించారో అక్కడ ఎక్కువ డబ్బు దొరికింది, దానిలో డిస్క్రిమినేషన్ ఏమీ లేదు, పక్షపాతం లేదు. ఎక్కడయితే అధికారులు బాధ్యత తీసుకొని ఎక్కువగా పని చేశారో అక్కడ ఎక్కువ కార్యక్రమం జరిగింది. ఆ జిల్లాకు ఎక్కువ డబ్బు యీ జిల్లాకు తక్కువ డబ్బు యివ్వాలనేది ఏమీ లేదు. అట్రాసిటీస్ విషయములో ఆందోళనను వెలిబుచ్చారు. అట్రాసిటీస్ జరగడం లేదని చెప్పడం లేదు, జరుగుతున్నాయి. దానికి సంబంధించిన సివిల్ రైట్సు కమిటీ వుంది. ఆ చైర్మన్ వేరే కార్పొరేషను చైర్మన్ అవడముతో ఖాళీగా వుంది. దానికి ఉపాధ్యాక్షులు జ్ఞానప్రకాశం గారే. ఎక్కడయినా అట్రాసిటీస్ జరిగితే he may take immediate action. He may go and inspect the spot, take necessary action and make recommendations to the Government. అందుచేత హరిజనులకు అన్యాయం జరిగితే ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకొని న్యాయం చేయడానికి చూస్తుంది.

ఇక అధ్యక్షా, తమరి అనుమతితో ఉమెను వెల్ఫేరు గురించి చెబుతాను....

శ్రీ గౌతు లచ్చన్న:— అధ్యక్షా, పూర్తిగా న్యాయం చేయలేరు ఈ పద్ధతిలో చర్చ సాగిస్తే. ఉమెన్ వెల్ఫేరు, చైల్డు వెల్ఫేరు, టూరిజం, విషయన్ని

45 నిముషాల్లో పూర్తి చేయిస్తామనే దృష్టితో ఉంటే న్యాయం జరుగదు. తమరు సెలవిస్తే మేము సెంవ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము న్యాయం జరుగదు. బేకువర్డు క్లాసెస్ సబ్జక్ట్ చిన్న సబ్జక్ట్ కాదు. ఉమెన్ వెల్ఫేరు, చైల్డు వెల్ఫేరు టూరిజం, చిన్నవిశాఖలు. కావాలంటే బుధవారం సాయంత్రం కూర్చుందాము. దీనికి న్యాయం చేయవలసిన అవసరం లేదు. చర్చ సాగిస్తామంటు మీరయు.

శ్రీ కె. రంగారావు — నాకు తెలిసినంత వరకు ఉమెను వెల్ఫేరు, చైల్డు వెల్ఫేరు అండ్ టూరిజం మినిష్టరుగారికి బదులు చెప్తాను. మీరు సప్లిమెంటరి కొశ్చన్స్ వేయవచ్చు.

శ్రీ గౌతు లచ్చన్న: —వారు తెలిసి తెలియక చెబుతామంటున్నారు.

శ్రీ కె. రంగారావు:—తెలిసినంతవరకు తెలిసింది చెబుతాను. తెలియనిది చెప్పను. తెలిసితెలియక కాదు. ఉమెన్ వెల్ఫేరు మినిస్టరుగారికి బాగాలేదు. ఉదయము సాయంత్రము ముఖం పైన దద్దులు వచ్చాయి, అ మాత్రం కన్సిడరు చేయాలిగదా

శ్రీ ఎ. లక్ష్మినారాయణ:—అధ్యక్షా, హుజూరాబాదు తాలూకా మటం పల్లిలో పేద హరిజనుల ఇళ్ళకు సంబంధించి గత సమావేశంలో ఇక్కడ చర్చకు వచ్చింది. మెరక ప్రదేశం వదలిపెట్టి పల్లపు ప్లాట్లు తీసుకుంటున్నారు, అది తప్పు అని చెప్పడం జరిగింది. అయినా దాని గురించి ఏ అధికారి పట్టించుకోవడం లేదు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు:—ఆ వివరాలు అన్ని మినిస్టరు గారికి వ్రాసి పంపించండి

శ్రీ కె రంగారావు, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు మా అధికారులు నోటు చేసుకుంటారు. వాటికి సంబంధించి సమాచారం సేకరించి తగిన చర్య తీసుకుంటాము

శ్రీ సి హెచ్. శ్యామలరావు:— పాయింటు అఫ్ క్లారిఫికేషను సర్. రంగారావుగారు చాలా గంభీరంగా మాట్లాడారు. ఇప్పుడు వారిది మరో పాత్ర. స్త్రీ సంక్షేమ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. వేషం కూడా మార్పించి తీసుకువచ్చి ఇక్కడ పెడితే బాగుంటుంది. వేషం మారిస్తే మాకనుభూతి కలుగుతుంది.

శ్రీ కె రంగారావు:—అధ్యక్షా, శ్యామలరావుగారు ఏ పాత్ర అయినా వేయగలరు, వారు డ్రమటిస్టు. నేనెప్పుడో చిన్నప్పుడు యాక్టు చేశాను

శ్రీమతి మల్లు స్వరాజ్యం:—అధ్యక్షా, ఉమెన్ వెల్ఫేరు డిపార్టు మెంటుకు సంబంధించిన చర్చ నిర్లక్షము చేయబడినది సమాధానం నిర్లక్ష్యం చేయబడింది టైము చాలదు, అందుకని దీని మీద అసమ్మతి తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీమతి మల్లు స్వరాజ్యం గారు వాకౌట్ చేసిరి)

శ్రీ పి. సుబ్బయ్య:— ఆడవారికి అన్యాయం జరుగుతున్నది.

Mr. Dy. Speaker :—Kindly reply on behalf of the Minister for Women and Child Welfare also. She is not well.

శ్రీ కె. రంగారావు :—అధ్యక్షా, పెద్దలు లచ్చన్నగారు మాట్లాడుతూ జనాభాలో మూడవ వంతుకు సంబంధించినటువంటి యీ శాఖకు యిచ్చినటువంటి బడ్జెటు చాలా తక్కువ. అందుచేత యీ బడ్జెటువల్ల యీ శాఖకు, డిపార్టుమెంటుకు న్యాయం జరుగదని మనవి చేశారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మూడవ వంతు కాదు. స్త్రీలు జనాభాలో 51 పర్సెంటు వున్నారు.

శ్రీ కె. రంగారావు :— చైల్డ్ వెల్ఫేరు గురించి చెబుతున్నాను. ఈ బడ్జెటు చాలా తక్కువ అని పెద్దలు మనవిచేశారు, అయితే 1975-76, 1976-77, 1977-78 కంటె 1978-79, 1979-80 సంవత్సరాలలో ఈ బడ్జెటు ఎక్కువగా ఉందని మనవి చేస్తున్నాను. ఆ మూడు సంవత్సరాలలో 4 కోట్ల 82 లక్షల 38 వేల రూపాయలు ఖర్చు పెడితే ఈ రెండు సంవత్సరాలలో 6 కోట్ల 10 లక్షల 36 వేల రూపాయిలు ఈ ఉమెన్ అండ్ చైల్డు వెల్ఫేరు కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం జరిగింది. చైల్డు వెల్ఫేరు గురించి కాని ఉమెన్ వెల్ఫేరు గురించి కాని మహిళా మండలి ఏర్పాటు చేసేవిషయంలో కాని ఉమెన్ వెల్ఫేరు కార్పొరేషను ద్వారా మహిళలకు ఉపాధి కల్పించే విషయంలో కాని ప్రభుత్వం చాలా చర్యలు తీసుకొనడం జరిగింది. వారు నిరుద్యోగులైన వారికి వృత్తిని కల్పించడం అలాగే శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. వారికి కుట్టు మిషన్లు ఇవ్వడం కూడ జరిగింది. కొందరు సభ్యులు మాట్లాడుతూ గ్రామాలలో ఆడవారికి లావెట్రిన్సు లేవని ఆ కార్యక్రమము ఉమెన్ వెల్ఫేరు డిపార్టుమెంటు తీసుకోవాలని మనవిచేశారు. పట్టణ ప్రాంతాలలో అయితే మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను వారు, హెల్తు డిపార్టుమెంటువారు ఈ బాధ్యతను తీసుకొంటున్నారు. ఇది ఆరోగ్యానికి సంబంధించినది కనుక, వారు ఆ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందుచేత ఉమెన్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు ఈ బాధ్యతలను నిర్వహించవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను. గ్రామాలలో అయితే పంచాయతీలు కాని వేరే విధంగా కాని ఈ కార్యక్రమాన్ని అమలు పరచడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ ఇంటర్ నేషనల్ చైల్డు ఇయర్ సందర్భంలో చిన్న పిల్లల ఆరోగ్యం గురించి, వారి రక్షణ గురించి ప్రభుత్వం చాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నేను గౌరవసభ్యులకు వేరే చెప్పవలసిన అవసరం లేదు.

అదేవిధంగా టూరిజం శాఖకు సంబంధించి ఎప్పుడూ లేనివిధంగా ఈ సంవత్సరం చాలమంచి కార్యక్రమాలను చేబట్టడం జరిగింది. ప్రజలకు వినోదాన్ని కలిగించె ఈ శాఖ అనేది ఈ రాష్ట్రంలో ఉన్నది, దీనివల్ల ప్రజలకు ఉపయోగం ఉంది

అనే కార్యక్రమం తీసికొని, అటువంటి వాతావరణాన్ని ఆ మంత్రిగారు సృష్టించడం
1-20 p.m. జరిగింది. అందుకు గాను విశాఖపట్టణంలో, విజయవాడలో ఇంకా అనేక పట్టణాలలో ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. శ్రీ ఒవైసిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఈ జంట నగరాలలో బ్యూటిఫికేషనుకు సంబంధించి అనేక కార్యక్రమాలు కుంటుపడినాయని అన్నారు. చార్మినారుకు కాని మిగిలిన వాటికి కాని రక్షణ కల్పించడం లేదని అన్నారు. పూర్వం వాటికున్న ఔన్నత్యం చెడిపోతున్నదని ఈ శాఖద్వారా ఈ కార్యక్రమాన్ని చేబట్టి వాటికి రక్షణ కల్పించాలని వారు మనవిచేసారు. ఈ విషయంలో ఇప్పటికే ఈ డిపార్టుమెంటు ద్వారా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ శాఖకు సంబంధించిన మంత్రిగారు చేస్తున్న కార్యక్రమాలు అందరికి తెలిసినవే. వారి ద్వారా నిర్వహించే బాలవాడి కేంద్రాలు కాని ఇంకా ఇతర శిక్షణా కేంద్రాలు కాని సక్రమంగా నిర్వహించబడుతున్నాయని మనవి చేస్తున్నాను. శ్రీమతి ఎల్లుస్వరాజ్యంగారు వరకట్నం విషయం మనవి చేసారు. వరకట్నానికి సంబంధించి చట్టం ఉంది. కాని చట్టం అసలు జరుగుతోంటే జరుగుతున్నటువంటి అన్యాయాలు పట్టించగలిగినటువంటివారు ఎత్తి చూపించగలిగినటువంటివారు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాగలిగినటువంటివారు కావాలి. ఎవరైనా వరకట్నం తీసుకొంటున్నప్పుడు ఫలానవాడు కట్నం తీసుకున్నాడు, ఫలానవారు ఇచ్చారు అని చెప్పగలిగినటువంటి కేసులు ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు చర్య తీసుకుంటాము. ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేసినప్పుడు తప్పకుండా మేము అంగీకరించవలసిందే. కాని ఇంతవరకు అటువంటివి ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఏ చట్టం అయినా, శాసనం అయినా ప్రజల సహకారంతో మాత్రమే అమలు జరిగి సత్ఫలితాలు ఇవ్వగలుగుతుంది. లేకపోతే కేవలం చట్టాలు చేయడం వల్ల చట్టాలుగా వుంటాయి. కాని అధికారులు లేక దానిని రూపొందించినటువంటి మనలాంటి శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల ద్వారా మాత్రమే సత్ఫలితాలు వస్తాయని గౌరవసభ్యుల అభిప్రాయం కూడ కాదని మనవి చేస్తున్నాను. పెద్దలు ఇచ్చినటువంటి సలహాలను దృష్టిలో పెట్టుకొని ఉన్నటువంటి లోపాలను భవిష్యత్తులో సరిదిద్దుకొనుటకు ప్రయత్నము చేస్తాము. దానికి తగినటువంటి కార్యక్రమాన్ని భవిష్యత్తులో రూపొందించుకొని ఇంకా ఎక్కువ నిధులు సమకూర్చుకోవడానికి ప్రయత్నిస్తాము. ఆ విధంగా ఈ శాఖ ద్వారా సమాజానికి అందవలసినటువంటి కార్యక్రమాలను అందించడానికి ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:—దీనిమీద క్లారిఫికేషన్సు అడిగే అవకాశం లేనట్లైనా?

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— వారు ఈ శాఖకు సంబంధించిన వారు కాదు కనుక వాటికి రిప్లయిస్ ఇవ్వగలుగుతారో లేదో?

శ్రీ . రంగారావు:— వారు అడిగితే నేను క్లారిఫై చేయగలిగినవాటికి క్లారిఫై చేస్తాను ... డా మాధానాలు పంపిస్తాము. ఇక్కడ అధికారులు ... వాటికి తగినటువంటి జవాబులు పంపిస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న:— ... చేయడం న్యాయం కాదు అప్పుడే 1-30 నిముషములు అయింది.

Sri S. Jaipal Reddy :— We can sit in the evening on Wednesday ... all these demands ... taken up on that day. The senior Members feel very strongly ... it.

Mr. Dy. Speaker :— I do appreciate but I have no other option.

Sri S. Jaipal Reddy :—We can meet on Wednesday in the evening.

మిస్టరు స్పీకరు :— ... రోజు కూడా డిమాండ్సు ఉన్నాయి కదా.

శ్రీ గౌతు లచ్చన్న :— మంగళవారం ఉదయం, సాయంత్రం సిటింగు ఉంది బుధవారం ... లేదు. అందుచేత బుధవారం సాయంత్రం కూర్చుందాము.

మిస్టరు డిప్యూటి స్పీకరు :— మంగళవారం ఉదయం, సాయంత్రం కూడా సిటింగు ఉంది. ఆనాడు ఉన్న డిమాండ్సు కూడా ముఖ్యమైనవే అందుచేత ఇంకొక అర గంట కూర్చుని ఆనాడే పూర్తి చేస్తే బాగుంటుంది.

శ్రీ గౌతు లచ్చన్న :— బుధవారం నాడు ఉన్న ... మధ్యాహ్నం ... చేయడానికి ... మాకు అభ్యంతరం లేదు. ఇప్పుడు ... పూర్తి ... .

Mr. Deputy Speaker : If you want to finish within three hours, I have no objection.

Sri S. Jaipal Reddy :—We could not any how take up non-official business.

Mr. Deputy Speaker : -They have consented to have it on some other day.

Sri S. Jaipal Reddy :—On Wednesday. in the evening, the demands will be taken up first and non-official business will follow. We must meet one evening additionally.

Mr. Depuy tSpeaker : —On Wednesday, 19th, we have got administration of Justice etc.

Sri S. Jaipal Reddy :—We are initiating discussion on Home on 18th evening. In the morning on 19th we will finish Home. We can take up non-official business on 19th evening.

Mr. Deputy Speaker :—Unless the present demands are over, we cannot take up new demands.

Sri S. Jaipal Reddy :—No problem. We have to finish the discussion on demands.

Mr. Deputy Speaker :—You will have to sit till 9 p.m. on Wednesday.

Sri G. Rajaram:–May I request the Members of the Opposition through you that one dislocation will lead to lot of dislocations. Ultimately at the fag end we will have to apply guillotine. Therefore, if we sit half-an hour more, this backlog will be completed.

Sri. S Jaipal Reddy :—The Finance Minister is not following our thinking. We are adding to the programe. We are not disturbing the programme We are asking for additional session on 19th evening so that the residual programe could be taken up on that day.

Mr. Deputy Speaker : —We will take up on 19th evening at

1-32 p. m. 7 p.m. The House now stands adjourned till 8.30 a. m. on Tuesday the 14th March, 1980.

(The House then adjourned till 8–30 a.m. on Tuesday the 18th March, 1980).